శ్రీ

చంద్రకాంత నాటకము.

ఇది

చక్రావధానుల మాణిక్యశర్మచే

రచియింపఁబడినది.

రాజమహేంద్రివరము

యస్. గున్నేశ్వరరావు బ్రదర్సువారి వుత్తరువు ప్రకారం

రాజమండ్రి బుక్కు సెల్లర్సు

కర్రా అచ్చయ్య అండు సన్సువారిచే ప్రకటింపఁబడెను.

ఆఱవకూర్పు 2000 కాపీలు.

శ్రీ చింతామణిముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడెను.

1924

ఈనాటకమునందు వచ్చు పాత్రలు.

:(o):

పురుషులు.	అంకము.
సూత్రధారుడు.	1
నటి.	1
చంద్రచూడుడు.	1, 2, 5, 7 8.
బుద్ధిసాగరుడు.	1, 3.
దూర్వాసులు.	1
సేవకుడు.	1
శివుడు.	2
పార్వతి.	2
భృంగి.	2
సింహకేతుడు.	3, 8.
మంత్రి.	3
బ్రాహ్మణుడు.	4
కపటచంద్రకాంతుడు.	4
రాక్షసుడు.	5
అశ్వినులు—దేవవైద్యులు.	5
చంద్రకాంతుడు.	6, 7, 8.
వనపాలకులు.	6
పంతులు.	6
బడిపిల్లలు.	3, 6.
కాంచీపురరాజకుమారుడు.	6, 7.
కాంచీపురమంత్రికుమారుడు.	6, 7.
సింహకేతుని సేవకుడు.	7
పురోహితుడు	8
స్త్రీలు.	
రత్నమాల—కథానాయిక.	4 5, 6, 7, 8.
మురళిక—చెలికత్తె.	4
దేవి—చంద్రచూడునిభార్య.	1

శ్రీ

చంద్రకాంత నాటకము.

చ. ధరఁగల జీవకోటులను దండన సేయఁగఁ జాలియుఁ, దశాం
తరమునఁ గగ్గివట్టి యువతారముఁ బ్రతిపెంప, ఖ్యాతిచే
దురమున దుష్టసంతతుల దోర్మదముఁ హరియించి మించుచుం
బరవిభుఁడై తనర్చు భగవంతుఁడు, పోషించుత మిమ్ము నెప్పుడున్.

[నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించి పూవులను
సభ్యులపైఁ జల్లి]

సూత్ర—(తెరవంక నాలకించి) సంతోషము సంతోషము నే నీగాయక గానామృత వారిరాశితరంగంబుల నుయ్యాల లూగుచున్నవాఁడను. మఱియు నీగానము—

గీ. మృదుల మార్దంగికరవము గదిసి యంత్ర
గాత్రరవములు కవగూడఁ గలుగుకతన
నొంకుమోత్రిడులు చిగురించుచున్న నాదు
చిత్తమును బల్లవించుట చిత్రమొక్కొ?

(కలయఁజూచి) ఆహా! శ్రవణములకే కాక నయనములకును నుత్సవంబు చేయుచున్నదే యీరంగస్థలము!

గీ. తెఱలపైఁ జిత్రితము లైన తీవగముల
నలకు రూపులఁ గని యీన నళులు మృదుల
గానములు సేయుచును మోద కలన మూఁగెఁ
జిత్రకారుని మహిమంబుఁ జెప్పఁదరమె?

(ఆకసమువంకఁ జెవియొగ్గి) ఏమనుచున్నారు? రంగప్రసాధనమోహావశుఁడవై యాార్యకృశనిరాదరణుండవైతివనియ? బాగు! బాగు! చక్కఁగా జ్ఞాపకముఁ జేసినారు. (సభను చూచి) ఆహా! ఏమి? ప్రేక్షకులదృష్టాలంబులంగని ప్రసవానవభ్రాంతిచే నతనికాభ్యర్ణమున సంచరించునాందోళంబు లని భ్రాంతిఁ జెందితిని. సకలశాస్త్రనిష్ణాత్రాత్రీకగ్రంథరాయమాన పండితాఖండలశోభితంబును. నవరసవికీర్యమాణగ్రంథకల్పనాసమానసాహితిపరిశోభిత కవిచంద్రసముదయవిరాజితంబును సమస్త సర్వంసహాభారవహనధౌరేయరాజకులమకుటస్థగితేంద్ర నీలకాంతిపూరప్రంభావిలసితంబును, అగ్రికులసేవాతత్పరచతుర్థకుల పరిశోభితంబు నగునీసభ మనీయనేత్రోత్సవముఁ గావించుచు, నావైఁగారుణారసముఁ జిలికించుచున్నయది. అది సజ్జనులగునీసదస్యులకుచితమే, నేనిపుడుగదా! వీరలకుఁ గృతజ్ఞత నెఱపవలసినది? (ఆలించి) అల్లదె మంజీరరవము వినవచ్చుచున్నది. అవచ్చునది నాప్రేయసియే (చూచి) అనేకరూపకాభినయశారదయగు నాకాంతకు వేఱ చెప్పవలయునా?

[అంతట నటి ప్రవేశించును.]

నటి—భగవత్పుత్రా! నమస్కారము.

సూత్ర—ప్రియసీ! ఏమి! అటులు వాడు తేరిన తమ్మితూఁడు వలెఁ జొక్కియున్నదానవు

నటి—మ రేమియు లేదు రత్నమాలికావేషమువహించి యడవుల నిడుమలఁ బడునటు లభినయింపవలయుఁగదా! అని తదర్పిత చిత్తనాటచే నటు లగపడుచున్నదాన.

సూత్ర—కళ్యాణీ! మన మాడఁదలఁచినది చంద్రకాంతనాటకమని నీ కెటులు తెలిసినది?

నటి—ఆర్యా! మీచే నారంభింపఁబడిన నాందివలన.

సూత్ర—ఓసీ! నీవు పండితురాలవునుమీ!

నటి—అదియొంతయు మీ ప్రభావమే.

సూత్రి—సరి దానికేమిగాని మనప్రస్తావన నింతటితో విరమింతము. నీవును ఋతువర్ణన మొదలుపెట్టుము.

నటి - ఆర్యా! గ్రంథకర్త కొకయాశీస్సు నొసంగకుండనే!

సూత్రి - ఔను. మఱచితి. నాయనకింతకుమున్నొకకవితల్లజుం డొసంగిన యాశీర్వచనమే యున్నది. వేఱొండు వెతకనేల? వినుము,

మ. సకల శ్రేయము లిచ్చుగావుత ననుశ్రీచక్రావధాన్లాన్వయా
బ్ధికి సోముం డగు నారసింహసుతుఁడై దీపించు మాణిక్యశ
ర్మకు శ్రీవెంకటసుబ్బరాయగురుశుంభత్పాదభక్తైకశీ
లికి మేలైన కవిత్వశైలికి నాళీకాత్ముఁ డత్యాప్తుఁడై.

నటి—బాగుబాగు! అటులే శుభము సంధిల్లెడుం గాత! నేఁ జేయవలసిన ఋతువర్ణనఁ గూడఁ జేసెదను.

గీ. చంద్రికాంతులు సోకినఁ జంద్రకాంత
రత్నమాల కఱంగుకఱణినిఁ జైత్రుఁ
గనిన వనకామినికి మేను కందళముల
వ్యాజమునఁ బులకిత మయ్యె వన్నెఁదనరి.

సూత్రి—బాగుబాగు! నీగానకళావైభవమున నట్లేయగుచున్నది. అల్లదె నేపథ్యమ్మునంగల సభాభవనమ్ము నధిష్ఠించుటకుఁ జంద్రచూడమహారాజవేషమున మనగాయకచంద్రుఁడు వెడలుచున్నాఁడు. మనమును మనభావికార్యములకై త్వరపడవలయునుగదా! కావున బోదము రమ్ము. (నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

శ్రీ

చంద్రకాంత నాటకము.

ప్రథమాంకము.

రంగము — సభామందిరము.

[చంద్రచూడమహారాజును మంత్రి బుద్ధిసాగరుఁడును ప్రవేశింతురు.]

చంద్ర — ఓమంత్రిశేఖరా!

మ. మనరాష్ట్రంబున నెల్లవారు నిజధర్మంబుల్ విసర్జింపకుం
డను వర్తిల్లుచు నున్నవారలె నిరాటంకంబుగా సుంకముల్
చనువారొప్పరఁగ నిచ్చుచుందురొకో! యీర్ష్యల్లేక సత్సంగతిన్
మనుచున్నారలె భాగ్యభోగ్యముల సేమంబొప్పఁగా నుందురే

బుద్ధి —

గీ. రాజచంద్రమ! మీ దయారస సమృద్ధ
చంద్రకాంతులు ప్రసరింప సౌఖ్య మరుదె?
ఓషధీశుని కిరణ విశేషమునను
గాక ధరణివనస్పతుల్ కలిమి గనునె.

ఓ రాజన్యచూడామణీ!

గీ. లేదనెడులోభి యొకఁడైన లేఁడు భువిని
ధనికు లయ్యును మత్తత గొనరు నరులు
ప్రధనశూరులు నిజరాజభక్తిపరులు
దేశజనులు గదయ్యా పృథ్వీశచంద్ర

చంద్రి—ఓ సచివాగ్రిణీ!

క. తన దేశకష్టసుఖములు
తన వనుకొని యెవఁడు లోనఁ దలఁచి మెలఁగునా
మనుజుఁడె మనుజుఁడు నరపతి
యనఘుఁడు దేశస్వరూపుఁ డవుఁ బరముఁ డగున్.

బుద్ధి—దేవా! మనుజులును రాజులును సేవింపఁదగిన ధర్మములవి యేకదా!

గీ. అన్ని ధర్మముల నెఱిఁగి యఖిలకార్య
ముల నొనర్పఁగ దక్షులై మెఱఁగు మీరు
మీ సమస్త రాజ్యమునకు వాసి గలుగు
టరుదె శ్రీచంద్రచూడ మహామహీశ.

చంద్రి—ఎంతయుండిన నేమి?

చ. కలవు సమస్తసంపద లఖండపురందర వైభవంబునుం
గలదు ప్రతాపసైన్యక నికాయమునుం గల దెన్ని యుండినన్
గులము సముద్ధరించు పనికొనను నొక్కని పుత్రుఁ గాంచి
కన్నులకును గర్వదీప్తిఁ గన నోచనిచింత మదిన్ దహించెడున్.

బుద్ధి—దేవా! అది యట్టిదే. అందువలననేకదా! బ్రహ్మ కేవల మూఢుఁ డని నిందితుఁడైన వాఁడు.

గీ. బీదవారికి మితిలేనిబిడ్డ లుండ
లోకపతులకు సంతతిలేక యుండ
దంపతులు నొక రొకరికిఁ దగక యుండ
బ్రహ్మమూఢుఁ డనుచు నిందఁ బడఁడె జగతి.

చంద్రి—మంత్రిశేఖరా; నిక్కము వచించితివి. అయినను నందనులు లేని యీ రాజ్యమేల! యీ శరీరమేల?

బుద్ధి—మహారాజా! అది నిశ్చయమే. అయినను,

చ. కడువఁగ లేదు పుత్రికులఁ గాంచెడి కాలము, ధర్మరాట్యమం
దొడయుని రాకుమారకుని నొక్కనినైన ననుగ్రహింపఁడే
జనమతి బ్రహ్మ మానసిక సత్తపము౯ బొనరించుమిాకు
నివ్వడువునఁ జింతఁబొంగఁ దగవా మునివర్య లొసంగకుందురే

సేవకుఁడు—మహారాజా! ద్వారమునొద్ద నెవ్వరోమునీసర
య్యగారు మిాయానతికై కాచియున్నవారు.

చంద్రి—ఓరీ! తత్క్షణము ప్రవేశ పెట్టుము.

సేవ—చిత్తము (తెరలోనికిచూచి) ప్రభువువారి యనుజ్ఞయయి
నది యయ్యా! దయ సేయుఁడు.

(అంతట దూర్వాసమహర్షి ప్రవేశించును.)

దూర్వా—జయశంకరీ! జయగౌరీనాథ!

చంద్రి—మహాత్మా! అభివాదన మొనర్చుచున్న వాఁడను.

బుద్ధి—స్వామీ! నమస్కారము.

దూర్వా—ఓరాజచంద్రమా! కళ్యాణపరంపరావాప్తిరస్తు.
మంత్రీ! నీకు శుభమగుఁగాత.

చంద్ర—

చ. అలఘుతపోనిధాన మహిమాతిశయోన్నత సత్ప్రభావ! రా
జులమగుగుమమ్ముఁ బ్రోచుటకుఁజూడగవచ్చితె! లేకయున్నవ్యా
కులమగు రాజ్యకూపమునఁ గుళ్లుచు లేవఁగ లేకయున్న యం
ధుల కిఁక నెట్టు కల్గును గతుల్ వచియింపవె భూసురాగ్రణీ!

దూర్వా—ఓ చంద్రచూడమహారాజా!

శా. సేతూద్బంధనపుణ్యభూమి గని యాశ్రీరామలింగేశ్వరున్
బ్రీతిన్ బూజలు నేసి యంతట మహోగ్రస్థలంబౌ పునా
పాలింతంబుం గని భూప్రదక్షిణముగా రానేనిటన్ నీదుప్ర
ఖ్యాతిన్ వీనులఁ గాంచివచ్చితిని నిన్గాంచంగ నోభూవరా!

చంద్ర—మహాత్మా! అదినాపురాకృతపుణ్యఫలంబని యెంచుచున్నాఁడ. ఓరీసేవకా! మహర్షి నర్చించుటకు దేవినర్ఘ్యమునుగొని రమ్మనిచెప్పుము.

సేవ—(తెరలోనికిచూచి) అర్చనోపకరణములతో నీ యామె వచ్చుచున్నవారు ఇఁక నేఁజెప్పనేల ?

దూర్వా—(తనలో) ఈదేవి అధికవివేకసంపన్న యనితలచెదను.

(అంతట దేవి ప్రవేశించును)

దేవి—(అర్ఘ్యమటనుంచి మునికి) మహాత్మా! నమస్కారము (రాజునకు) ప్రాణేశ్వరా! నమస్కారము.

దూర్వా—అమ్మా! నీకు శుభము కలుగుఁగాత.

చంద్ర—దేవీ! అర్ఘ్య మిటుపోయుము (దేవి యటుచేయు మునిపదములఁ జల్లి శిరములఁ జల్లుకొని)

చ. కులము పవిత్రమయ్యె మునికుంజర మామక దేహజన్మలున్
గలుమతి వాసి ప్రాతములుగా రహించెను మాగృహమ్ము నన్
దులసిదళోదకంబు దయతోఁ గొని గేహముఁ బావనమ్ముగా
పలుకఁగదయ్య ధర్మగుణసాంద్ర! దయాకర! పాపభంజనా!

దూర్వా—ఓరాజా!

గీ. భక్తిపరుఁడవు సద్ధర్మపరుఁడవీవు
సంతసించితి నీదు సర్చనల కెల్ల
నఖిలధర్మాధికారి వీవగుటఁజేసి
భోజనము సేయ సమ్మతిఁ బూనినాఁడ.

చంద్ర—మహాత్మా! కృతార్థుఁడను. దేవీ! సర్వముసిద్ధపరపుము.

దేవి—మహాప్రసాదము స్వామీ (లోనికిఁ బోయి అన్నిటిని తెచ్చును)

దూర్వా—(పలుకలఁకులగని యోచన నభినయించి) ఏమీ! రాజా! నీవనపత్యునివలెఁ గన్పట్టుచున్నాఁడవే (కోపముతోఁ జూచును)

భద్ర—మహాత్మా! అదియే కాదా! నామనశ్శల్యము! దయాదృష్టితో నగరశివావతారులు దీని నిర్మూలించి మమ్మేలవలయును.

దూర్వా—(కోపముతో) ఓరి రాజకులకళంకా. మాయకాఁడా! చంద్రచూడా! నిన్నిప్పుడేమి చేసెదనో చూడుము (శపింపబోవును)

చంద్ర—మహాత్మా! రక్షింపుఁడు

అందరు—(భయము నభినయింతురు.)

దూర్వా—ఏమీ! నిన్ను రక్షింపవలెనుగా!

ఉ. బిడ్డలు లేనియిట్టి నెటు విందులు సేయఁగ నర్హ మహాసురా!
చెడ్డ యటంచు నెంచక విశేష మదీయతపఃఫలంబుఁ బెం
గడ్డపాలు సేయుటకుఁగా నమకట్టితె దుర్మదాంధ! నీ
ముష్టితనంపు వృత్తమును మాననిదే శపింతుఁ జూడుమా.

అందరు—(భయకంపముతో నువ్వొఱఁగంది చూతురు)

బుద్ధి—మహాత్మా! మృగరాజము విజృంభించినమృగములకు రక్షక మెందుఁగల్గు? దయారసముఁజిలికి ధర్మాధికారిని రక్షింపుఁడు.

చంద్ర—(తనలో) రెండవవీరభద్రావతారమువలె నీమూర్తి చూడ దుస్సహమైయున్నది (ప్రకాశముగ) దేవా! దీనదయాపరా! ఎఱుఁగక చేసిన నాతప్పు సైరింపుము.

చ. అలుక వహింప లోకము సమస్తము భగ్గున మండిపోవు మీ
రలుకగ ప్రేమతోఁ గనిన హాయిగ నీభువనంబు చల్లఁగా
వెలయును సౌఖ్యసంపదల వేడుచునుంటిఁ గదయ్య మీరె యీ
కలన శపింప నెవ్వరికిఁ గాతురు నమ్ముల మీదుభృత్యులన్.

దూర్వా—ఛీ! రాజా! నీవా! ఎఱుఁగవు!

ఆ. గొడ్డురాలిచేతికూడు నింద్య మటంచు
విధవచేతియన్న మధమ మంచుఁ
బెద్దలు వచియించు వేదవాక్యము లెల్ల
నెఱుఁగకుండఁ జేసితే! దురాత్మ!

ఇంక నిన్ను నే విడువను.

సేవకు—(తనలో) ఇంతమాత్రముననే యీయన యిన్నిగంతులు వైచుచున్నవాఁడు తనయాలి విధవయైనపుడుకాని తన కీధర్మములు తెలియవు. తింటాఁడో లేక వండుకుంటాఁడో!

దేవి—(తనలో) దూర్వాసుఁడు కోపిష్ఠియని చెప్పినందులకును నేఁడు ప్రత్యక్షముగఁజూచి యనుభవించుచున్నందులకును సరిపోయినది. (ప్రకాశముగ) ఓఋషిచంద్రమా!

ఉ. సంతు జనింపలే దనువిచారమె మాయెదఁ గాల్చుచుండఁ బెం
వంతఁ జరించుచుందుము జనంబులలోఁ దలయెత్తలేక, యీ
చింత యటుండ మౌనికులశేఖర! యజ్ఞత మాయొనర్చు నా
వంత ప్రమాదపాతమున కంతచలంబు వహింపఁ జెల్లునే?

దూర్వా—ఓరాజపత్నీ! ఇదియావంతదోషమా? ఎఱింగియు నీనింద్యాన్నము పెట్టి నాతపము భగ్నము సేయఁదలంచిన మీరందఱు మదీయదుర్వారకోపదావానలంబునకు శలభంబు లగుచున్నారు.

ఉ. భాసురసంతతాఖిలతపఃఫలయుక్తుఁడు సంతతాగమా
భ్యాసుఁడు నిర్జితేంద్రియవిభాసుఁడు బ్రహ్మసమానసత్త్వవి
న్యాసుఁడు లోకకర్తయును హంతయు రక్షణశాలియైన దూ
ర్వాసునికోపకీలల లవంబు నెఱుంగరొ దుష్టభూపతుల్.

చంద్ర—మహాత్మా! రక్షింపుము. మిమ్మెఱుంగని వారుందురా? (పాదములఁబడును)

దేవి — తండ్రీ! దూర్వాసమహర్షీ! మమ్ము రక్షింతుమని వరం బొసంగువఱకు మీపాదములను విడువము.

(పాదములపైఁ బడును.)

గీ. అగ్నిఁబడి చచ్చుటకు సిద్ధ మగుదుఁగాని
గొడ్డురాలను నిందలకును సహింప
పుత్రభిక్ష మొసంగి సర్వప్రియమయ్య
కాఁతు గొడ్రాలయిన జనకుఁడు నయిచునె?

బుద్ధి — ఓమహారాజా! రక్షణాఫలము దేశరక్షణాఫలసాదృశ్య మై మిమ్ముల వరించుఁగాక.

దూర్వా — (ఆలోచించి) తొలుత విందు సేయుట కంగీకరించి మానుటచే నసత్యదోషము సంప్రాప్తమగును. చేసిన నపత్యాన్నభక్షణదోషము సంప్రాప్తమగును. ఏమిసేయుటకును దోఁచకున్నది. వీరి ననుగ్రహించుటయు దేశోపకారము.

చంద్రి — మహాత్మా!

ఆ. తను రనుగ్రహింబు దలఁచిన సంతతి
గలుగు టరుదె నాకు గడియలోన ?
వర మొసంగి పుత్రవంతుని జేయవె
వందనములు మునివర్య మీకు.

బుద్ధి — దేవా! భూతదయాకరా! అనుగ్రహించి రాజవంశ ముద్ధరింపుము.

దూర్వా — మహారాజా! ఓపుత్రకామకీ! మీ రనుగ్రహింపఁ బడినారు లెండు లెండు.

చంద్రికాదేవి — ఆర్యమిశ్ర! ధన్యుల మైతిమి.

దూర్వా — ఓరాజన్యచూడామణీ! నీయుత్తరజీవయాత్రను మేము దివ్యదృష్టితోఁ దిలకించినారము. నీకొకపుత్త్రుఁడు పుట్టఁగల

దు. అందుకై భక్తపరాధీనుండైన శంకరుంగూర్చి తపంబు చేయుము. నీయభీష్టము నెరవేరును. అమ్మా! పుత్రవతి వగుదువుగాక.

చంద్ర—మహాప్రసాదము.

దేవి—మహాత్మా! ధన్యురాల నైతిని.

దూర్వా—నాకిఁక ననృతదోషము రాకుండఁ గేవల తులసి దళోదకముమాత్రము స్వీకరించెద నిమ్ము.

చంద్ర—చిత్తము (అటులు కొంచె ముదకము చేతియందు పోయును.)

దూర్వా—(స్వీకరించి) నే నిఁకఁ బోయివచ్చెద నీవును దపంబున కేగుము. (నిష్క్రమించును)

చంద్ర—మంత్రిశేఖరా! ఈమహర్షి కోపమే మనకు మేలైనది. నే తపం బాచరించుటకుఁ బోయెదను. నీవు రాజ్యభారము వహించి ధర్మము నెరవుచుండుము.

బుద్ధి—చిత్తము.

(అందరు నిష్క్రమింతురు)

శ్రీ

చంద్రకాంత నాటకము.

ద్వితీయాంకము.

రంగము—కైలాసప్రాంతము.

చంద్రచూడ—(తపము చేయుట నభినయించి)

గీ. ఎవఁడు తను విప్ప జగముల కెనఁగు సుఖము
లెవఁడు తనుమూయ భువనమ్ము లెల్లఁ బొలియు
నట్టి ప్రకృతీతరుఁడు పరమాత్మ శివుఁడు
నగుపరబ్రహ్మ నాకుఁ బ్రత్యక్ష మగుత.

[కైలాసము ప్రమథగణభూతకోటిమునిజనములతోఁ బార్వతియు శివుఁడు భృంగియు ప్రత్యక్ష మగుదురు.]

చంద్ర—దేవా! ఉమారమణా! మాంపాలయ మాంపాలయ

శివుఁడు—వత్సా! చంద్రచూడా! నీయభీష్ట మెఱింగింపుము. నీభక్తికి మెచ్చితిని.

చంద్ర—దీనశరణ్యా! నాగవరదేవజగద్భరణాభిగణ్యా!

ఉ. దీనులఁ బ్రోచువాఁడ విభుదేశ జగద్భరణాభిమాన యో
మానిత వేదమాన్య యసమాన మహామహిమాభిరామ నా
న్యూనతమాన్పి యొక్కసుగుణుం గొమరుం దయసేయుమయ్య భూ
జాని నటంచు నన్ను కిరసంబుగఁ జూడక పార్వతీశ్వరా!

శంక—వత్సా! నీయభీష్టము నెఱవేరునటుల యొకపుత్రుఁ డుదయించును గాని యాబాలునకుఁ బన్రెండుదినంబులకంటె నాయు వధికముగా నుండదు.

చంద్ర—దేవా! ఆయువు లేని సుతుఁడేల? మహాత్మా! అనుగ్రహించి పూర్ణాయుష్కునిగాఁ జేయ వేఁడెదను.

పార్వ—ప్రాణేశ్వరా! ఇట్టి యసంపూర్తి వరం బొసంగుటకుఁ గారణ ముండు కలదని నేఁ దలంచెదను.

శివు—కారణ మున్నది. కళ్యాణీ! ఈచంద్రచూడుని పూర్వ జన్మసుకృతమ్మున జేసి నేనీతనికిఁ బుత్రిండనై పుట్టవలసి యున్నది. ఆకారణంబున నేనీసమయమునఁ బుత్రిఁడనై పుట్టి వేఱగుభూభార హరణ కార్యము లేని కతనను నిన్ను విడచియుండలేక జన్మించి వెంట నే నిర్యాణము నొందఁదలఁచి యిటుపల్కితిని.

పార్వ—ప్రాణేశ్వరా! వరప్రదానంబునం జేసి మదీయభర్తా రేసరుండైన సింహకేతుని పుత్రికనై నే నిదివరకె పన్నెండువత్సరం బుల క్రిందటజన్మించి రత్నమాలికా నామధేయంబున భూలోకంబున నున్నదానఁ గదా! కావున మీరును నవతరింపుఁడు మన మిరువుర ముఁగొంతకాల మీభూతలంబున విహరింతము.

శివు—(ఆలోచన నభినయించును)

పార్వ—ఈవిషయమున మీరాలోచించవలదు.

శివు—అటులే చేసెదను. ఓచంద్రచూడమహారాజా! అజ న్మించిన బాలునికి పన్నెండు రోజులలోగా పన్నెండు వత్సరముల ప్రాయముగల బాలికను బెండ్లి చేసినచో నతఁడు పూర్ణాయుష్కుఁడే యగును కావున నటుసేయుము.

చంద్ర—మహేశా! అదినావంటియసమర్థునకు దుర్ఘటకా ర్యముగదా! దేవా! అనుగ్రహించి యటుల జరుగునట్లు తామేయను గ్రహింపవలెను. మహాత్మా! రక్షింపుఁడు.

భృంగి—వామదేవా! కొండనాలుకకు మందు పుచ్చుకొనఁగా వున్ననాలుక యూడిపోయినదఁట సంతానము లేదని మున్నొకచింత యే కాని యట్టి దుర్ఘటకార్య మెటుసేతునో యని యిపుడు రెండవ విచారము కూడఁ దగులుచున్నది. ఇందువలన నీరాజునకే ప్రాణము మీఁదికి వచ్చును. క్రియకు నాతొల్లింటియవస్థయితనికిపుడు కలిగినది.

శివు— ఓయీ నీవధికప్రసంగము సేయకుము.

భృంగి— లేదు స్వామీ! ఆబాధ నాకు తెలియునుగనుక చెప్పితిని. మున్నొకనాఁ డొక మామిడిపండును దినుచుండఁ బ్రమాదవశమున నాటెంక కుత్తుకలోఁ జిక్కుకొని పైకిరాక లోనికి పోకయుండె. అపుడు శ్వాసయాడక ప్రాణముపోవుటకు సిద్ధమైనది. పాపము పుణ్యాత్ముడు మన ఛండీశ్వరుఁడు గ్రహించి సత్తువకొలఁది మెడమీఁద నొక గ్రుద్దుసాగఁదీసి కొట్టె నంత పిరంగిగుండువలె నాటెంకయూడి భూలోకములోనికి వచ్చిపడినది. అదియేకదా! భూలోకరసాలములు గల్గుటకుఁ గారణమయ్యె.

పార్వ— ఓయిబ్రహ్మచారీ! నీవాగ్ధోరణికిఁ దెరిపులేక యున్నది. ఇఁకఁ జాలింపుము.

భృంగి— అమ్మా! బ్రహ్మచారినగుటంజేసి యేనుసుఖముగ బ్రతుకుచున్నాఁడను. పెండ్లియే చేసికొనినచో, పిల్లాపిమాటలాలకించుచు నామెయాజ్ఞల కడుగుదాఁటక యామె నియోగించు కార్యములు చేయలేక నేనీవరకె చిక్కి సగమైయుందును.

శివు— ఓరీ! వాచాట! నీప్రగల్భము లిఁక మానుము. ఓరాజా! నీవెట్టులైన నాబాలునికిఁ బన్నెండువత్సరముల బాలికను సమకూర్పుము. దైవప్రేరణమున నీకది తప్పక లభించును. పొమ్ము.

చంద్రి— మహాదేవా! లోకమాతా! నిరంతరము మీభక్తుని బోషించుభారము మీయదియ మీకండలకు నమస్కారశతంబులర్పించుచున్నవాఁడ.

దేవతలు— (నిష్క్రమింతురు.)

చంద్రి— ఇప్పటికిఁ గృతార్థుఁడ నైతిని. అనంతరకరణీయమునకై నామనం బాందోళనం బొందుచున్నది. అన్నిటికి మహాదేవుఁడే నాకుం దోడ్పడఁగల డని యొకధైర్యమును గల్గెడి. నిఁక నీశుభవార్త మామంత్రియగు బుద్ధిసాగరున కెఱింగించి పురమునకుఁ బోయెదను.

(నిష్క్రమించును.)

శ్రీ

చంద్రకాంత నాటకము.

తృతీయాంకము

రంగము — శోణపురిసామీపభూమి.

[బుద్ధిసాగరుఁడు ప్రవేశించును.]

బుద్ధి — గీ. మదినిసంకల్ప దార్ఢ్య మొదవకుండ
డెందమునఁ బరితాపముఁ జెందకుండ
కార్యమొనరించు నెడ శ్రద్ధ కలిగెనేని
మనుజున కసాధ్యకార్యము మహినిగలదే.

కావున నీశ్వరవరప్రదానమునం జేసి మాచంద్రచూడమహారాజునకు జన్మించిన బాలకునకు నీపదిరెండు పుట్టిన దినములలోనే పన్నెండేండ్ల వయసుగల కన్యను పెండ్లిచేయవలయు నను దుర్భరకార్యభారము వహించినాఁడను ఇంతవరకట్టి బాలిక చేకూరలేదు. నాకుమారుఁడైన చంద్రసేనని చిత్రపటమును జూపి చంద్రచూడపుత్రుఁడైన చంద్రకాంతుఁడీతఁడని బొంకవలయును. ఈయంశ మెవరైన నెఱింగిన నాతలఁదీయుదురు. ఇంతకు నీకార్యము తప్పక సఫలమగునని శంకరుండు వరం బొసంగఁగదా! మంచియో చెడ్డయో! నూఱు కల్లలాడి యొకయిల్లు నిలుపుమని పెద్దలుచెప్పుదురు. నేనెన్ని తిప్పలు పడియైన నవశ్యము రాజరక్షణ మాచరించి తీరెదను. అల్లదె శోణపురము సమీపించితి నీపురనాథుఁడైన సింహకేతుఁడు రాక్షసుఁడైనను దైవభక్తియు శాంతస్వభావమును గలవాఁడు. ఇచటఁగూడ నన్వేషించెదను. (నిష్క్రమించును.)

రెండవరంగము -- సభామందిరము.

[సింహకేతుఁడు, మంత్రియుఁ బ్రవేశింతురు.]

సింహ—అమాత్యశేఖరా!

ఉ. సంతతి గల్గునంతకు విచారము మెండుగ బాధసేయు, నా
సంతతి కల్గ వారలకు సౌఖ్యముఁ గూర్పుటకై మనంబునన్
జింతిలఁ గల్గు నిక్కముగఁ జిత్తమునన్ దలపోసిచూచినన్
వంతయె కాని సౌఖ్యము రవంతయు లేదు గృహస్థపాళికిన్.

అందుఁ బుత్రిక లొదవినచోఁ జెప్పనేల? అన్నియువిచారకారణములె యగు.

మంత్రి—దేవా! మీ రానతిచ్చినది సత్యమే యయినను.

ఉ. సంతతి లేనిగేహము, రసంబు స్రవింపని పుష్పగుచ్ఛముల్,
శాంతవిహీనమాత్మ, మనత్యము కల్గిన పూరుషుండు, సా
మంతము లేనిభూపతియు, మంజులసంపద లేనికై తయున్
గొంతుక లేనిపాటయును గుంభినికిన్ భర మాట కేనుఁడీ.

కావున సద్గతుల కాధారభూతమైన సంతతివిషయమై నిగర్హణముగాఁ బలుకఁ దగదు.

సింహ—ఔనది నిశ్చయమే కాని నాకుమారీమణి సద్గుణసౌందర్యాదివిశేషములంబట్టి భువనేశ్వరియైన రాజరాజేశ్వరియే నాగర్భమునఁ బుట్టెనని తలంచుచుంటిని అటు లూహించుటకును గొన్ని కారణములు కలవు గావున నట్టి మద్వంశాంకురమునకుఁ దగిన యవలంబనము దొరకునో లేదో యని యూహించుచుంటిని.

మంత్రి—రాజేంద్రా! తమరు సెలవిచ్చినట్లు యీపుత్రిక కేవలము పరమేశ్వరీ యవతారమని యూహించుటకు సందియము లేదు. అయినను సృష్టించిన స్రష్ట వజ్రపుఁబతకమును హైమసూత్రమునఁ గ్రుచ్చక యయోమయసూత్రమునఁ గ్రుచ్చునా!

[తెరలో జయము జయము మహారాజా]

అల్లదె జయశబ్దము మనచారులరాకఁ దెలుపుచున్నది.

చారుఁడు—(ప్రవేశించి) దేవా! జయము జయము. ఈ రాకుమారుల పటములఁ జిత్తగింపుఁడు (మంత్రిచేతికిఁ బటముల నిచ్చును.)

మంత్రి—దేవా! ఈకుంతలదేశ రాజకుమారునిఁ జూడుఁడు.

సింహ—మంత్రీ! ఈతనిరూపము రమణీయముగా నున్నను నామకర్ణవైకల్యము గలదు.

మంత్రి—రాజా! ఈకళింగదేశాధిపుని చిత్తరువును జూడుఁడు.

సింహ—(సంతోషముతోఁ జూచి)

గీ. ఆకృతిని బంచశరుని ధిక్కరించు
నంగసౌందర్య మెంచఁగ నలవి కాదు
కాని, బాహులు దీర్ఘమ్ముల్ గామిఁజూడ
నంద మిసుకంత కొరతను జెందెసుమ్ము.

మంత్రి—దేవర చక్కఁగాఁ గనిపెట్టితిరి. ఈవంగదేశపు భూపకుమారుఁ జూడుఁడు.

సింహ—మంత్రివర్యా! చూడుము.

ఉ. ఆయన రాజురూపము లతాంతశరుః భ్రమ మొదఁ జేయ భ
దాకృతియుః సుమూర్తి నేత్రములు తమ్ములఁ బోలి విశాలసంపదల్
వేయునచింపనేల పృథివీపతి పుత్రులలోన నీతఁడౌ
రాముఁడు గాఁగఁదోచె మకరధ్వజచైత్రజయంతు లెన్నగన్.

ఈతనినామ మేదియో!

మంత్రి—ఇతనినామము శ్యామసుందరదత్తు. మీపుత్రికకీతఁ డనురూపవరుండని తోఁచుచున్నది.

సింహ—నీయూహ సరియైనదే కాని ఈతని శరీరదార్ఢ్యము వంగదేశీయుల జనసత్వసంపదలకుఁ గళంకము దెచ్చుచున్నది.

మంత్రి—అది సత్యమే. బలహీనునివలె గన్పట్టుచున్నవాఁడు కాని ఇతనిమించిన అందకాఁడు కానరాఁడు.

సింహ—ఓయీ అట్లనెదవేల ?

క. కులహీనుఁడైన నిర్ధని
కులనైన నను పటిమఁ గాంచి కోరుదు రువిదల్
బలహీనుమాట యబలకుఁ
గలలోనైతము వినంగఁ గష్టము తలఁపన్.

సేవకు—దేవా! ద్వారమునొద్ద బుద్ధిసాగరుఁ డను చంద్రచూడమహారాజు మంత్రి మీదరిశనమునకై వేచి యున్నవాఁడు.

సింహ—మంచిది ప్రవేశపెట్టుము.

సేవ—చిత్తము (లోనికిఁ జూచి) అయ్యా! మహారాజు నాజ్ఞ ఐనది. విచ్చేయుఁడు.

బుద్ధి—(ప్రవేశించి) సింహకేతుమహారాజా! విజయీభవ సంతతకళ్యాణసిద్ధిరస్తు.

సింహ—అయ్యా! ఆపీఠముపైఁ దయసేయుఁడు. మీరాజునకు మీకుఁ గుశలముకదా!

బుద్ధి—మీకటాక్షమునఁ గుశలమె.

సింహ—అమాత్యశేఖరా! కారణము లేక యూరకరారుకదా! మీరాకకుఁ గారణ మేదియో యుండునని తోచును.

బుద్ధి—సింహకేతుమహారాజా! మారాజు తనకుమారుని చిత్రపటమును జూపి తగిన పన్నెండేండ్ల ప్రాయము గలకన్నియను జూచి వివాహము సేయుట కేర్పరచి రమ్మని నన్నుఁబంప ననురూపవతియగు బాలికకై వెదకుచు మీపురంబున కరుదెంచితిని.

సింహ—సంతోషము! సంతోషము! మేమును మీవలెనే మాకుమారికకై తగినవరు నన్వేషించుచుంటిమి మీరాకుమారుని చిత్రపటమును జూపుఁడు.

బుద్ధి—చిత్తము (పటము నిచ్చి) అయ్యా! మీపుత్రికకు వయసెంతో సెల వీయవలయును.

సింహ—కడచిన సంవత్సరము పదునొకండవది. ఇదేయామె చిత్తరువును జూడుఁడు (ఇచ్చును.)

బుద్ధి—చిత్తము. అట్లైన వధూవరు లనుకూలదంపతులుం గాఁగలరని నిశ్చయముగఁ దలంచు చున్నవాఁడను. ఈమె భువన మోహిని.

సింహ—మంత్రీ! ఈ చంద్రిచూడాత్మజాతుని సౌందర్యమును జూచితివా! మారుని మరపించుచున్నది. (పటమును జూపును)

మంత్రి—దేవా! మఱపించుటయే కాదు కేవల మాపంచ శరుని యవతారము ఇఁక నిస్సంశయము. వేవేగ నీరాకుమారునకు మీమాయుష్మతి రత్నమాల నొసంగి పరిణయము సేయుఁడు.

బుద్ధి—అయ్యా! నేను సర్వముకుబట్టి చూచితిని. ఈశుభ మును జరుపుటకు దేవతలు సయితము త్వరపడుచున్నవారు. ఇఁక రెండవయోచన సేయక యానవమోహనాకారుఁడైన చంద్రికాంతు నితో నీనవమోహనాంగిని సమకూర్పుఁడు

సింహ—అట్లైన నే నానందసాగరమున నీదులాడుచున్నా ను. నాకుమారీమణిని మీరాకుమారున కొసంగుట నిశ్చయంబు. మీ రాజుగారితోఁ జెప్పి శుభముహూర్తము స్థిరపరిచి మాకుఁ దెలిపి పెం డ్లికి వేవేగఁ దరలిరండు.

బుద్ధి—మహాప్రసాదము. నే సెలవు గైకొనెదను.

సింహ—మంచిది. త్వరలో నాలోచింపుఁడు.

బుద్ధి—చిత్తము(తనలో) ఇఁక నాకోరిక నెఱవేఱినది. రేపటి ల్లుటే సుముహూర్తము స్థిరపఱిచి నాకుమారుని రాకుమారుఁ డని చెప్పి యీవివాహము పండ్రెండురోజుల ప్రాయముగల చంద్రకాంతున కుఁ జేయించెదను. (నిష్క్రమించును.)

సింహ—మంత్రీ! మనకిఁక మనసు స్థిరపడినదికదా! వెళ్లుదము. (నిష్క్రమింతురు.)

శ్రీ

చంద్రకాంత నాటకము.

చతుర్థాంకము.

రంగము—శోణపురవీధి.

[బ్రాహ్మణుడు ప్రవేశించును.]

బ్రాహ్మణుడు—ఇదివరకు నేననేక వివాహములను జూచితిని. చేయించితినికాని యిట్టిపరిణయము నెచటను జూచియుండలేదు. సంపూర్ణవైభవములతో వివాహము నిండువేడుకతో జరిగినది. దేవదుందుభులు మ్రోగునటు లందఱు సంతోషించినారు గాని అదియేమి ప్రారబ్ధమో పెండ్లికొడుకగు చంద్రకాంతుని మొగముమాత్రము కేవలవైరాగ్యమును మాత్రమును సూచించుచు నిరుత్సాహమై యున్నట్టు లగపడినది. అందుల కనుగుణ్యముగా రత్నమాల వేయవలసిన పుష్పహారము చంద్రకాంతుని కంఠమునందు వేయింపక ఏదో యొకపెట్టెపైని వేయించినారు. అదేమనిన నందు మాయిష్టదైవము కలఁడనియు నది మాకులాచారక్రమ మనియు నంద ఱొక్కమొగి వాకృచ్చిరి. పోనిండు పెట్టెదెరచి యుందలిదైవమున కర్పింపు మనుట ధర్మముకాని పెట్టెపైఁ వేయుట అనుమానాస్పదముగా నున్నది. దైవానుగ్రహమునఁ బునస్సంధాన శుభముహూర్తముగూడ సమీపించినది. ఇప్పుడేమి చేసెదరో చూతము. తప్పక వరున కంగీకారములేనివివాహమో కపటవివాహమో యై యుండవలెను. ఒకవేళ కపటమె నిజమైన సింహకేతునికిఁ జెప్పెదనని చంద్రచూడుని బెదరించి మధ్య పదినంచులరూకలైన సేకరించుకొనెదను. ఊఱకొనినచో నన్నెవఁడు చూచును? రంధ్రాన్వేషణపరుఁడ నని నాకు కితాబు రానే

వచ్చినది. వచ్చినవాడు చచ్చినను బోదు దీనియుదంత మారసి తీరెదను. (నిష్క్రమించును)

శుద్ధవిష్కంభము

రంగము—కేళికాగృహము.

(రత్నమాలికా మురళికలు ప్రవేశించెదరు.)

ముర—అమ్మా! రత్నహారము తొల్లింటికంటె నధికశోభవహించినది సుండీ.

రత్న—మురళికా! ఏదువలన?

ముర—చంద్రకాంత మాణిక్య సంస్పర్శనమున.

రత్న—ఓసీ! నీవు ద్వ్యర్థివాక్యములకుఁ బుట్టినిల్లువుసుమీ!

ముర—అమ్మా సర్వకళావిశారదల చెట్టఁబట్టినవారికిఁ ద్వ్యర్థివాక్యములకుఁ గొఱఁతయుండునా!

రత్న—ఓసీ! నీపలుకు లోకపరి విన్నవారి కెన్నఁడును నీవు మఱపురావుసుమీ!

ముర—ఇతరుల కేమికాని మీకుమాత్రము మఱపురాకమానదు.

రత్న—ఏమి నేనేనా మఱచుదానను?

ముర—అదియే ఆకాశకుసుమము.

రత్న—నన్నేల వృథానింద చేసెదవు? నేనట్టిదాననా?

ముర—అమ్మా! చంద్రకాంతులకు నేలరాళ్ళు కఱఁగి స్వస్వభావమును దొలంగుట సుప్రసిద్ధమేకద? అందుచే నేనట్లంటిని.

రత్న—నెచ్చెలీ! నీవట్లు తలంపవలదు. నిన్ను నేమఱచుటనన్ను నేమఱచుటయే?

మురళి—అమ్మా! నాకదియు సంతోషమే! ఏలయన సకల సద్గుణగరిష్ఠుండగు చంద్రకాంతునితో సంతతసౌఖ్యావహమై ప్రపంచము మఱచియుండుటచేత.

(అంతటఁ గపటచంద్రకాంతుఁడు ప్రవేశించును.)

చంద్రకా—(తనలో) ఆహా! నేఁటిదినంబున బహుకష్టతరమైన యొకకార్యమును నిర్వహించుటకు మాతండ్రి యగు బుద్ధిసాగరునిచే నియమింపఁబడితినిగదా! వివాహసమయంబున నెట్టటులో బొంకి పుష్పమాలికను రాకుమారుఁడున్నకరండమునకు వేయించితిని ఇపుడీ రత్నమాలిక నారాకకై వేచియున్నది. నేనీనవమోహనాంగిని సమీపించి చిత్తము చలింపకుండ వచ్చుట మృత్యుదేవతనోటఁ బడి మరలి వచ్చుటయే. అదిగాక నేనేతనభర్తనని నమ్మియున్నది. నేనీమె సౌందర్యమునకును వచనరచనలకును లోనై రాజద్రోహము సేయకుండ నీమెకు వైరాగ్య ముపదేశించి నేను బయలుపడవలెను.

కం. జనశూన్య మైనతలమున
తను వలచియుఁ నెదురుచూచుతరుణి పయిఁ బడక
ఘనుఁ డెవఁడో తొలగుఁ దక్కటి
మనుజులు హృదయములు కఱఁగ మాయలఁ బడరే?

కావున భర్తృసంగమాభిలాషియైన యీమదవతీమణిముఖంబునం బడి నేనెట్లు రాజగౌరవము కాపాడఁ గలనో? ముందు నాహృదయము చంచలతఁ బొందకుండఁ బ్రార్థించెదను.

గీ. చంచలత్వముచేతను మించుచుండు
చిత్తమా! ధైర్యమించుక చెందవలయు
రత్నమాలికాదృగ్బాణరాశి కీవు
పాలుకాకుండ సకలసంపదలఁ గనుచు.

ఎట్టులైన నానేర్పుచేత రాజభక్తిఁ జూపి కృతజ్ఞుఁడ నగుట కిదియే మంచి సమయము; సమీపించెదను. (అటుల సమీపించును.)

ఇద్దరు — (చూచి లేచుచున్నారు.)

రత్న (జనాంతికముగా) ఓసీ! మురళికా! ఊరకున్న దాన వేల! నాకు మాఁగ నాప్రాణేశు నర్పింపవే!

ముర — అమ్మా! ప్రస్తుత మాపని నీయదే!

రత్న — ఓసీ! అది యేమో కాని నాతనులత వడకుచున్నదే.

ముర — ఔనమ్మా మరుగాలి సోకినతనులతలు పున్నాగాశ్రయము లగువఱకుఁ జలించుటన్నైజమే! ఇందుఁ గ్రొత్త యేమికలదు?

రత్న — ఓసీ! నీగడుసుపోకడ లిక్కడనా? ఇఁక జాలించి కొంచెమీవిషయమునఁ దోడుపడఁ దగదటే.

(తెరలో)

ఓసీ! మురళికా! నామాట మఱచియేపోతివి కదా!

మురళి — (తెరవైపుఁ జూచి) అవ్వాల విద్యుల్లత యేదియో పలుకుచున్నది దానికి సమాధానము చెప్పివచ్చెదను. (పోఁబోవును)

రత్న — ఓసీ! నేనుకూడ వచ్చెదను (మురళికపైటకొంగు పట్టుకొని ఆపును.)

ముర — ఏమీ! నీవును వచ్చెద వేమి? అట్టులైన నావెంటఁ బడి రాక నన్నుఁగూడ నాపెదవేల? సిగ్గు ముందునకు నాశ వెనుకకును లాగుచుండుట నాకుఁ దెలియకపోలేదు. చాలుచాలు. నీపతినర్పించుకొనుము నిలువుము. ఇక్కడ నేనేల? [చంద్రకాంతునిఁ) ఓరాకుమారా! చంద్రకాంత! శ్రీప్రాణేశ్వరి కుచాదిభారములచే నిదివరకే నిలువలేకయున్నది. నీ విపుడామె కధికానందభారమును పైఁబెట్టినావు. ఆ భారముల నామె యూరుయుగళము సహింపలేకున్నది. కావున నీవా భారములఁ గొంత సేపు మోసికొని మాచెలియ లలసటఁ దీర్పుము. (నిష్క్రమించును)

రత్న—(కొంచె మాలోచించి తనలో) ఆహా! నే నెంతధన్యురాలను! మదీయవాంఛాలికుంజంబు నేఁడె మొగ్గఁదొడిగినది. నేఁ డుపు ముగ్ధత్వమ్మున నూరకున్నచో నిరాకరించితి నని యెంచుకొను నేమో! (ప్రకాశముగా) ఓరత్నపీఠమా! అనర్ఘరత్నస్థాపిత వయ్యును అధిష్ఠాతావలంబనము లేని సౌందర్యమును వ్యర్థ మని యెంచి జన్మసార్థకమునకై తప మొనరించు నీకోరిక సఫలీకృత మాన్యులు నీ కలంకారమును గొల్పు మహనీయులు విచ్చేసియున్నారు ఇఁక నీచింత తొలఁగినదిలే.

చంద్రి—(తనలో) ఆహా! ఈ వాక్చాతుర్యమునకు మితిలేక యున్నది. నాకు నోరాడకున్నది నేనీమాటకు నిరుత్తరుఁడను కావలసినదే! (తలయూఁచి యూరకొనును)

రత్న—(తనలో) అయ్యో! ఈయన మాటలాడుటలేదు. నేన పదేశముగాఁ జెప్పితినని ప్రాణేశ్వరునకుఁ గోపము వచ్చినది కాబోలును. (ప్రకాశముగా) నాథా! మీయనుపమానసుందరవిగ్రహసమావేశమునకై ఈరత్నపీఠియే కాదు! నేనును దప మొనరించుచున్నదాన. ముం దీపీఠిక నలంకరింపుఁడు.

చంద్రి—సాధ్వీమణీ! ఈరత్నపీఠిక నలంకరింపఁ దగినదాని చేత నే యలంకరించెదను (పెట్టెను పీటపైఁ బెట్టి తాను వేఱొకచోట గూరుచుండును.)

రత్న—ప్రాణేశ్వరా! ఈసురటిచే మీయలసటను మాన్పెదను. (విసరును.)

చంద్రి—ఓప్రమదామణీ! నీయుపచర్య నాకరండమునఁ గల యిష్టదైవమునకుఁ జేయుము.

రత్న—(తనలో) ఏమిది! ఇంతభక్తి యిట్టియాచార మెందును గానలేదే? అయిన నటులే చేసెదను! (పెట్టెకు నమస్కారోపచారములను జేసి పిదప భర్తకుఁ జేయనారంభించును.)

చంద్రి—ఓపురంధ్రీరత్నమా! తాళుము. నీ వన్నివిధముల ధన్యవే సుమీ!

రత్న—దేవరకుఁ బత్నినౌటచే నేనన్నివిధములా ధన్యనే. వేఱె చెప్పనేల?

చంద్రి—అందువలనఁ గాదు. దేవపతి నర్చించుటచేత.

రత్న—దేవతారాధనము మానవులకుఁ గర్తవ్యమే. అందుఁగ్రొత్తయేమికలదు?

చంద్రి—క్రొత్తలు కావేమి. అనుపమానపరిమళోపేతమై నానావర్ణవిభాసురమైయున్నట్టి విరుగొల్పు నాపుష్పరాజమును జూచితివా! మోదమహదానందసౌఖ్యకరంబుగ నున్నదో! భగవన్నిర్మితపదార్థములతో సమానముగనట్టు లేచిత్రకారుఁడైన జేయగలఁడా?

రత్న—ప్రాణేశ్వరా! ఔనది సత్యమే. భగవత్సృష్టివలనఁగలిగిన యానందము నందినది కందని యెవరు చెప్పఁగలరు?

చంద్ర—సఖియా! అట్టియానందమే బ్రహ్మానందము. అదియేమహానందసౌఖ్యము. అదియే మోక్షము. అదియే పరమార్థము. అదియే జీవన్ముక్తి. కావున మనమిరువురము పరమేశ్వరధ్యానానందమనుభవింతము.

రత్న—(తనలో) మొదటినుండియు వీరితీరు వేఱుగాఁగనుపట్టుచున్నది. నేను కొంచెము గడుసుఁదనముగా బుచ్చుటించి వీరియుదంత మారసెదను (పరిహాసముగా) దేవా! మీరు వేదాంతములు మెండుగాఁ బఠించినట్లున్నారు ఆయుపనిషత్తులలోను క్లేశాపశినాఁడు కాంతలకుఁ గళ్యాణ మెచ్చుటగలదని వ్రాయబడినదో వచింపఁ వేఁడుచున్నదాన.

చంద్ర—అవ్విశంస యుపనిషత్తులలోఁ బనికిరాదు,

రత్న—అట్లైనఁ గామకళాధ్యయనస్థానమైన కేళికాగృహమునఁబరబ్రహ్మవిచారము మాత్రము పనికివచ్చునా? ఇవేటిమాటలు?

చంద్రి—ఓసుశీలా! అదినిజమే. కాని, వివేకులైనవారు శాశ్వత సౌఖ్యమునకై యాశింతురుకాని తాత్కాలిక సౌఖ్యములకాశింతురా?

చ. ఇల జనియించుటే నరకహేతువు జీవుల కంతకంటెఁ గాం
తలఁ గనయున్ సుఖాదులను దాఁచ్చుటవీడెము సేయు టాదిగా
గలిగిన యట్టియైహిక సుఖంబులఁ దేలుట జన్మజన్మలన్
దొలఁగని దుఃఖసంతతులతోఁ దులఁ దూఁగుటకే తలోదరీ!

రత్న—ప్రాణేశ్వరా! మీవైరాగ్యముఁజూడ మిక్కిలియాశ్చర్యమగుచున్నది.

ఉ. వేసవుఁ దీరుచూడ నరవిందశరుఁ డలపించు మీయుప
న్యాసము కాముకాగ్రణులనైన విరాగులఁ జేయఁజాలు మీ
కోసరసాగ్రగణ్య! ఇది యుక్తమె నీప్రియురాలి కిట్టి యా
యాసముఁ గొల్పుచుండుట దయారస మొప్పఁగఁ గౌఁగిలింపవే

చంద్రి—వేషముఁ జూచి నీవు శంకింప వలనుపడదు

మ. లలనా! ఏటికిభ్రాంతిఁ జెందెదవు వాలాయంబుగా మానసం
బల సర్వేశ్వరునందుఁ జొన్పుటయె ముఖ్యంబైనధర్మంబు కే
వల వేషంబున నేమినార్థకము భాస్వంతంబు కాశాల్మలీ
ఫలముల్ భోజ్యముకా వెచిత్తమునఁ జేపట్టందగున్ మోక్షమున్

రత్న—ఓప్రాణేశ్వరా! ఇదిమీనిశ్చితాభిప్రాయముకాదు. నాయుద్దేశమరయుటకై నన్నీరీతిఁ బరిహాసముఁ జేయుచున్నవారని తలంచెదను.

చంద్ర—ఓసాధ్వీరత్నమా! కలనైననీతఁ డనృతమాడువాఁడు కాఁడే!

రత్న—ఓసుందరాంగా ! అట్లయిన నిది నాదురదృష్టమా!

చ. పరిణయ మైనదాని మిము భావమునందునఁ జేర్చికొంచు మీ
సురుచిరమూర్తి నెన్నడియుఁ జూడఁగ గల్గునొ హాయిగా సుఖో
త్కరములఁ దేలనౌనొ యని కాలముఁ బుచ్చెడునాదుకోర్కె నీ
వీకరణిని వీటిఁబుచ్చి ననుఁ గౌఁగిట జేర్పవు నాయభాగ్యమా!

చంద్రి—ఓకాంతా ! నీవు నిజముగ నజ్ఞానాంధకారంబునఁ దగుల్కొనఁ జూచుచున్నావు.

మ. అతివా! నీకిది యేమివెఱ్ఱి స్థిరసౌఖ్యమ్ముల్ సదిన్ గోరి స
ద్గతిఁజెందన్వలెఁ గాని తుచ్ఛసుఖముల్ కాంక్షించి దుర్లోకసం
గతికిన్ బోఁవఁగఁజూచుచుంటి వయయో కామంబుదోషంబు పె
న్వెతలన్ ముంచును జన్మజన్మలకు దానిన్ జాతు రేసజ్జనుల్.

అదిగాక

గీ. కామమోహాదిషడ్గుణస్తోమబంధ
ములను బడి యిహసుఖముల ముఱెసెదేల?
భవగహనసంతతికి దావపావకుండు
విష్ణుఁడతనిపదంబుల వినుతి మఱచి.

రత్న—ప్రాణేశ్వరా! ఇదివినుండు.

గీ. ఐహికసుఖంబు లందని యట్టిమనుజుఁ
డెట్టు లాముష్మికసుఖంపుఁ జెట్టఁ బట్టుఁ
గామికాకుండఁ దా మోక్షగామి కాఁడ
నెడు బుధోక్తుల మది నేల నిల్పవొక్కొ.

అదిగాక కామసుఖము గర్హ్యమనిక దా! చెప్పుచుంటిరి.

మ. పురుషార్థంబులలోనఁ గామ మొకటై పొల్పారుచుండంగ దా!
పరమామోక్షముకంటె ముందుగ వచింపన్ లేదె? కామంబు

నా చరణంబుల్ బొనరింపకే యెటులు మోక్షప్రక్రియన్ జూతు
మీ విరహాగ్నిన్ వడి నార్పవే డెదను రావేఁ కౌఁగిలీవే సఖా!
(సమీపింపఁ బోవును.)

చంద్ర—సుందరీ! త్వరఁబడకుము.

ఉ. కాయము రోగపీడితముగా నొనరించును దుఃఖవారిధిన్
ద్రోయును పాపలోకముల దుర్గతులన్ బడఁద్రోయు సత్యముల్
బాయఁగఁ జేయు యౌవనము; పండితురాలవు నీవు తుచ్ఛముల్
హేయము తోడ సౌఖ్యములి నీ! మఱికోరెదె? మూఢచిత్తవై.

రత్న—దేవా! నారికేళ వానరన్యాయముగా నేదో యొక సంగతి ననుసరించి యిట్లు వాదించున్నారు కాని నిజమూరయుట లేదు

చ. సంతతిలేనివారలకు సద్గతులెట్టులు సంభవిల్లు నా
సంతతి నెట్లు పొందనగు జాయలఁ గూడకయున్న వేదవే
దాంతములన్ బఠించియు మహామునులై తలక్రిందుగాఁ దపం
బెంత యొనర్చినన్ సతుల నేలకయుండిన రావు సద్గతుల్!

చంద్ర—ఓ సఖీలలామా! నీయుపన్యాసము కామశాస్త్రోపపత్తిని స్థిరీకరించుచున్నది. నేను మాత్రము మామార్గము నవలంబింపను

రత్న—ఓ కపటనాటకాధ్యక్షా! ఇట్టివాఁడవు తొలుత నన్నేల పెండ్లి చేసికొంటివి? నీ వేదాంత మా వివాహసమయమునందే గంగలోఁ గలసినది. లేక యింతలోనే యింత వేదాంతము ముదిరెనా! నా కుత్తుకఁ గోయుటకుఁ గాక నన్నేల పెండ్లి చేసికొంటివి?

చంద్ర—ఓ రమణీ! నాకీ వైరాగ్యమాదినుండియుఁ గలిగినదే. నీ వివాహసమయమున నీచేతి పూలసరమును ధర్మాదిస్వరూపుండును పరమాత్మకుండైన దైవప్రభువునకే సమర్పింపఁ జేసితిని. నిన్ను భగవంతునకే పెండ్లి చేసితిమి కావున నన్నేల కామించెదవు? సంతత భగవదారాధనాతత్పరవై సచ్చిదానందపరబ్రహ్మావలోకనంబున జీవయాత్ర గడుపుము

రత్న—(తనలో) అయ్యో! దైవమా! ఈయనకీ వేదాంతము నుపదేశించి నా యాశాలతికను ద్రెంచినవా రెవ్వరోకదా! ఇంక నీవిరహవేదనను నే నెటులోర్తును? హా! పంచశరా! నీకు సమయము దొరికె పతికాంక్షలు నిదే నీకు శరణ మనుచున్నదాన, నంతవఱకు నీపంచమ బాణమును నాపై గురిచేసి చంపకుము. (ప్రకాశముగా) నాథా!

గీ. కామదూరుండవై నన్నుఁ గామబాణ
కీలలకుఁ బాలుగావింపనేల సఖుఁడ?
అతనుసౌఖ్యాబ్ధిఁ దేలించి ప్రాణదాన
మీఁగదే కాంత విలపింప హితకరంబె?

చంద్రి—కం. సకియా! ప్రాణము లీయఁగ
సకలసమర్థుఁడగు విష్ణు శరణు గన నగుఁ
సకళం కైహికసుఖముల
నిఁక నాదరిఁ జెప్పఁ బోకుమీ! విరహమునన్.

రత్న—ప్రాణేశ్వరా! తల్లిదండ్రులును భార్యయు లేక ప్రాపంచికసౌఖ్య మెఱుంగక భగవంతుఁడు స్త్రీపురుషులను సృజించిన హేతువు నెఱుంగని మానవమాత్రునివోలెఁ మీరు సంచరించుట పాడి కాదు. నరజన్మ మెత్తినందులకు నిహసుఖముల ననుభవించి పిమ్మటఁ బరసుఖముల ననుభవింపవలెను. ఇహము లేక పరముండ నేరదు. కొంచె మాలోచించిన మీకే తెల్లమగును. వేయియేల? ప్రథమసోపాన మెక్కకుండ నంత్యసోపాన మెట్లెక్కెదరు? కావున నావిన్నపమాలోచించి నీప్రేయసిపై విజృంభించిన యాపంచశరుని గాడడఁగింపుఁడు.

చంద్రి—ఓసాధ్వీమణీ! నీమాటలు నాచెవికి సోకవు. నీకిచ్ఛ యున్నయెడల నావలె ముక్తసంగవై యోగిజనాదరణీయమైన మార్గమవలంబించి పరమును గనుమా.

రత్న—అక్కటా! దేవా! మీకిది యేమివెఱ్ఱి?

సీ. శృంగారరసము వర్షించు మీనెమ్మోము
వెలిబూదిమించు రేఖలకుఁదగునె ?
తేటినారుల సౌరుఁ దెగడు మీపెన్నెరుల్
తగునె కెంజడలబాంధవ్యములకును ?
సకియహారపుఁ జిక్కు సవరింపఁగల వ్రేళ్లు
కటుల రుద్రాక్షల పటిమకోర్చు
వెలఁదికి సమ్మృతంబు విందుఁ జేసెడు మోవి
చులుకాఁబువిల గ్రోలఁగలుగు నెట్లు ?
గీ.నవనవప్రోన్మేష మీ యౌవనం బదేల
యీశ్వరారాధనము లేల ? యెమ్మెకాఁడ
పంచశరసౌఖ్యసామ్రాజ్యపట్టమునకు
రాజవై యేలుకొనుము శ్రీరాజవదన్య.

చంద్రి — ఓచామీకరగాత్రీ ! కాముకీజనులభోల్కి నీవును నిస్సారము నిస్తేజమునైన మోహాంధకారమునఁ జిక్కువడినావే ! నీ చదువులెల్ల యీదృశముగాఁ పరిణమించినందులకు యోచించుచున్న వాఁడను.

సీ. మొగము చంద్రుఁడటంచు మోదించెదరుకాని
దుర్గంధయుత మని దోఁచ దకట !
కనులఁగల్వలపోలికను నుతింతురుకాని
పలలగోళకలంచుఁ బలుక రెందు
కుచములు బంగారుకుండ లందురుకాని
దుర్మాంస శకలవర్తులము లనరు
పెన్నంటియాకుల చెన్నటందురుకాని
ఘోలుపొందఁగా నస్థిపుంజ మనరు

గీ. అకట మలమూత్రభూయిష్టమైనతోలు
బొమ్మఁ గాంచి మనోరథంబులు చిగుర్ప
నైహికసుఖంబునను గూడి యుండరాని
మోక్ష మందక చెడిపోవు మూర్ఖుఁడనొకో.

రత్న—అయ్యో దైవమా! నేనెంతబ్రతిమాలుకొనినను దాఁబట్టిన కుందేటికి మూఁడే కాళ్ళనుచు స్నంబులు తినపట్టువదలకున్నవాఁడు. నేనిపుడు స్మరానలమున దగ్ధమగుట నిశ్చయముగాఁ దోఁచుచున్నది. ఇఁక నాకేది దిక్కు? ఓ మనోనాయకా! అగ్నిసాక్షిగ నన్ను బరిణయమై నన్నొల్లననుట ధర్మము కాదు, మీరు నిరాకరించినచో మన్మథునిచేతనో లేక బలవంతముగానో ప్రాణములు దొఱంగుట నిశ్చయము.

చంద్రి—ఓ కాంతామణి! ఆత్మహత్య మహాపాతకంబు నే జెప్పినట్లు దైవారాధనఁ జేసికొనుము, నేను మాత్ర మాతుచ్ఛసుఖమునకు సిద్ధపడను.

రత్న—(తనలో) హా దైవమా! నన్నిట్టిదుఃఖసముద్రమునముంచివేయుటకు నేనేమిపాపముఁ జేసితిని. ఏజన్మంబున నెవ్వరి కెడఁబాటు చేసితినో కదా! అయ్యో! నేనిట్లు విలపించినఁ గార్యమేమి? ఇంకను ప్రాణేశుని ప్రార్థించెదను ఓ ప్రాణేశ్వరా! నాకు మహాపాతకంబు వచ్చునని శంకించుచున్నారు కదా! అటులేల కావలెను? ఏలుకొనిన దయయుంచి యేలుకొనుఁడు. లేకున్న మీచేతులతోఁ జంపివేయుఁడు కాని నేను మాత్రము మిమ్ములను విడిచి యీ స్మరాగ్ని కాహుతి కాఁజాలను. (కౌఁగిలింపఁబోవ ద్రోసివేయును.) హా! పరమేశ్వరా! (మూర్ఛిల్లును.)

చంద్రి—(తనలో) బాగు! బాగు! రాజద్రోహము సేయకుండ నేనిప్పటికిఁ గదా యీకాంతనుండి తప్పించుకొని కృతకార్యుండనైతిని. ఈసమయంబున నే నీమెకుఁ గన్పడకుండఁ బోయినచో నన్నుఁ గానక

కొంతసేపు విలపించి పిమ్మట నీపెట్టెను దెఱచి యందున్న బాలకుని వాని మెడనున్న వృత్తాంతపత్రికను వీక్షించి నిజముం దెలిసికొనును. కావునం బరు లెఱుంగకుండ మాపురమునకు నేఁ బోయెదను.

(నిష్క్రమించును.)

రత్న.—(లేచి నలుదిక్కులు చూచి) ప్రాణేశ్వరా! ప్రాణేశ్వరా! ఏమి! ఎందును గానరాకున్నాఁడు! హా! అట్టివాఁ డెచటనున్న నేమి! అయ్యో! నేనటులనుకొనుట భావ్యమా? వెదకెదను. ప్రాణేశ్వరా! యెందు డాఁగితివి? అయ్యో! నీజాడ దెలియకున్నదిగదా!

గీ. నాథుఁడైన నన్నిట్టు లనాథఁ జేసి
వడియె నీకుఁ బోవంగఁ బ్రాణనాథ!
కరుణమాలిన చిత్తంబు కలజనంబు
లవ్యయానందవార్ధి నోలలాడుటెట్లు?

అక్కటకటా! నాథా! నీయిల్లాలి నొకతుంటవిలుకాఁడంటి వేధించుచుండ నీవుపేక్ష సేయుట న్యాయమా?

చ. పరభృతమంజులస్వరము పర్వ మిళిందపుమ్రోఁతఁ గూర్చి యా
మరుఁ డరవిందకుంద సుమమార్గణజాలము లేయసాఁగెనో
సరసుఁడ! నాదుమేన విరసం బగుచూడ్కులఁ జొన్పఁబోక స
త్వరమున వచ్చి కావుము కృపారస ముల్కఁగ నీసతీమణిన్.

అదె వారియిష్టదైవముగలకరండము! ఆయన నిజముగా వెళ్ళియుండినచో దీనిని విడిచిపోవు టెట్లు సంభవించును! కాన నిశ్చయముగ మఱి యెందులకే నేగనోపు. ఇంతలో నీయన యిష్టదైవమున నెట్టిదో చూచెదను (పెట్టెను దెఱచి కని) అహా! ఏమిది! ఇందుల కీశిశు వెక్కడ నుండి వచ్చినది? ఈబాలుఁ డీయన కిష్టదైవ మెట్లయ్యె! పెట్టె దీయఁగనే వీని తేజఃపుంజంబు దిక్చక్రంబుల నాక్రమించె. (పరిశోధించి)

గీ. బాలుఁడు పురిటిలోపల వానివలెనె
తోఁచు మొగమునఁ జిరునవ్వు తొంగలింప
దేహకాంతులు చంద్రుని దీప్తికంటె
మించి వెలుఁగొంది జనులఁ బ్రేమింపఁజేసె.

(నిదానించి చూచి) ఇతనిమెడ నేదియో పత్రిక గన్పించుచున్నది. చూచెదను (విప్పిచూచి) హా! పరమేశ్వరా! (మూర్ఛిల్లి లేచి) ఈ పండ్రెండురోజులపిల్లవానిని నాకుఁ బతిగాఁ జేసితివా? హా! భర్తృరత్నమా!

అట్టివాఁడవు నాకీయౌవన మేల కల్పించితివి, ప్రాలుత్రాగుట సైతమెఱుఁగని యీబాలునితోనా నేను గాపురము సేయుట! కటకటా నాజవ్వన మంతయు శూన్యగేహమున కెత్తినదీపికవలె వ్యర్థమయ్యెఁగదా.

అయ్యో! ఇఁక నా కేది దిక్కు? (ఆలోచించి) ఇఁక దైవమే దిక్కు. ఓశంకరా! నెఱజవ్వనమునను్న నన్నీబాలుని కంటఁగట్టిపలు వెతలపాలొనర్చి కాని యీశిశువునకు నాయువును బోయలేక పోయితివా! అందులకై నాకుత్తుక గోసితివా! ఇఁక నీకన్నులు చల్లపడెనా! శివశివా! ఇఁక నేనెందుఁ బొత్తును. ఈసంగతి మాతండ్రిగా రెఱిఁగిన చోఁజంద్రచూడమహారాజును పుత్రకళత్రాదులతో నంత మొందింపఁగలఁడు. కావున నీవిషయము మాయన యెఱుంగకుండ నేనీబాలునిఁ దోడ్కొని యరణ్యంబుం జొచ్చి యందు వసించి పోషించుకొనుచుఁ గాలము గడపెద కొంతకాలమునకైన నాకోర్కి తీరకుండునా? ఈచంద్రకాంతుఁడను శంకరవరప్రసాదసంభవుఁడనుచు వ్రాయఁబడియున్నది. కావున నేఁ నరణ్యములకై పోయెదను. ఓకేళిశాగృహాలక్ష్మీ! నీయలంకారము వ్యర్థమైనదిసుమీ! యేలయన నిర్భాగ్యురాలనైన నానివాసము వలన ఇపుడు నిన్నునిడది నేనడవులకుఁ బోవుచుండుటచే నీవన్యకార

క్కే

ణాముననేని సమగ్రసంపత్తినందగలవు. ఓగృహలక్ష్మీ! నాకిఁక ననుజ్ఞ, అయ్యో! నాకనోరు రాకయున్నది. ఎంత యేడ్చిన నేమిలాభము.

సీ. కమనీయమణిదీపికాంకురాంచిత హైమ
భంజరములార హృద్బంధులార!
అనుపమానందంబుగను కేళి నాడెడు
మురిపెంపు టంచపావురములార!
శ్రుతి కింపుఁబచరించు రుతిమించు లీలచే
చెలువొందు పెంపుడు చిలుకలార
పంచమస్వరము పర్వఁగ జిత్రకథ లల్లి
ప్రియము గొల్పెడు పారపికములార!
గీ. పరమసంతోష మిడు చిత్రపటములార!
సరసకవితావిశేష శాస్త్రంబులార!
నను మరువఁబోకుఁడో సఖీజనములార!
సెలవొసంగరె నాకిఁకఁ జెల్లెబ్బుణము.

ఈవృత్తాంతము మాతండ్రిగా రెఱింగి నామామగారికి తెలిపించుండ నేను పోయెదను (నిష్క్రమించును)

శ్రీ

చంద్రకాంత నాటకము.

పంచమాంకము

(ఒక రాక్షసుఁడు ప్రవేశించి)

అరే శోణపుర రాక్షసులారా! సేనానులారా! మన రత్నమాలభర్త యనుపించుకొనుచున్నవాఁడు నిజమైనభర్త కాఁడనియు నాచంద్రకాంతుఁడు పిల్లవాఁడనియు నీతఁడు మంత్రికుమారుఁడనియు చంద్రచూడుఁడు జరిగించిన వివాహము కపటమనియు నెఱింగి రత్నమాల పతియైనబాలకునిఁ దోడ్కొని గహనమునకుఁ బోయెనని తెలిసికొని మనసింహకేతుమహారాజుగారు మితిమించిన కోపానలంబున మండిపడుచు చంద్రచూడునిపైకి యుద్ధమునకుఁ బైలుదేరుచున్నవారు కావున మీ రెల్లరు నప్రమత్తులరై సమరసన్నాహమున నుండుఁడని మహారాజుగారియాజ్ఞయైనది. సిద్ధముగ నుండుఁడు రెండు కుత్తుకబంటిదాక రుధిరము ద్రావి మైమరచి నిద్రించు నీరక్కసు లూరక మేలుకొందురా! ఇనుపకాడలఁ గాల్చి పెట్టినఁగాని మేలుకొనరు, అట్టులే చేసెదను. మఖరాస్యుఁడు రత్నమాల నరణ్యంబుల వెదకి తెచ్చుటకు బోయినవాఁడు కాని నాకంటె వాఁడు బాగుఁగా గాన్పను.

(నిష్క్రమించును.)

ప్రవేశము.

రంగము — అరణ్యము.

[బాలకునితో నరణ్యమున రత్నమాల ప్రవేశించును.]

రత్న — హాపరమేశ్వరా! హాజగద్రక్షకా!

ఉ. పాములు బుస్సుకొట్టఁ బయిఁ బ్రాణము పైనని పోవుఁగా మృగ
స్వాములు బొబ్బరింపఁగని చప్పున గుండెలు వ్రీలఁగా ద్వీప
స్తోమము గాండ్రుగాండ్రుమనుచో మెయినిల్వననీరుగాఁగనే
నేమెయి సంచరించెదనో యీకడు ఘోరపుగాన నక్కటా!

ఓరి హతవిధీ! ఈఘోరారణ్యంబున నన్నుఁద్రోసి నీవు కానట్టులూరకొంటివిగా!

గీ. పద్మరాగస్థగిత హైమనభర్మసౌధ
ములను మెలఁగఁగ నోపుదు శిల లటంచు
నట్టి నాకిట్టిభయదమా పదవియందుఁ
దిరుగఁ బ్రాప్తించె దుష్టవిధికృతినహాహా!

అయ్యో! ఈ నాదయితుం డేడ్చుచున్నవాఁడు ఈయరణ్యంబునఁబాలెటులు సమకూర్తును? దైవమా! హతవిధీ! బాలునిసైతఁ మేడ్పింపవలెనా? హాపరమేశ్వరా! ఈపసికూన నెట్లు మనుపఁగలను?

సీ. జోలపాటలఁ బాడుసొంపు నెఱుఁగ నే
నేల నీబాలుఁ లాలించుదాన?
ఉగ్గు లనఁగ నెవ్వియో మూల మెఱుఁగ నీ
శిశువు నేగతిని రక్షించుదాన?
అంగరక్షలఁ గొంచెమైన నెఱుంగ నీ
కందు నేచందాన కాచుదాన?
జలక మాడించు ప్రశంస యెఱుంగ నే
చెన్నునఁ బత్తిని పోషించుదాన?

గీ. ఘోరవనములఁ బాలెల్లఁ గూర్చుదాన?
పొందుగా నూనె నెక్కియఁ బూయుదాన?
కాయమున కేవిధిని వేడి చేయుదాన?
సిశువు పాలింబు లేరీతి నిలుపుదాన?

ఓవనతరుజాతుసంతానములారా! మీరైనఁ బ్రోవ రాదా!

సీ. పతి దైవ మంచు నామది నమ్మి వచ్చితి
మధు విచ్చి బ్రోవరే మావులార!
ఆకొన్న నాదైతుఁ డడలుచు నున్నవాఁ
డాలించరారె పికాళులార!
మకరందములను డింభకునిఁ బోషింపంగ
రారె యోనద్భ్రమరంబులార!
పాల నించుక యిచ్చి భక్తితో నాపతి
గావరే యోవనగోవులార!

గీ. ఎంత బతిమాలుకొనినఁ గానంతయైనఁ
గరుణ లేకుండెనే వనాగంబులార!
ఆపదలయెడ రక్షించునట్టివారె
యాప్తలగు టది యెఱుఁగరో యగములార!

హా! దైవమా! నేనెంత బతిమాలుకొనినను వీనిలో నొకటియు నాదీనాలాపముల నాలింపదాయె నే నెంతపాపముఁ జేసితినో కదా! ఈ రాజకుమారు నేనెటులు పోషించుదాన? (ముల్లు గుచ్చుకొనుట భిన నయించి) అబ్బా! ఈముల్లు గ్రుచ్చుకొనుటచేఁ దేలు కుట్టినటుల భగ్గున మండుచున్నది.

ఉ. కాళుల ముల్లు గ్రుచ్చుకొనఁగా సహింపనిశని నాకు ఘోరకా
ర్యాలవశావనాగవృక దుష్టభుజంగవిహంగమూకలా

భీల వనంబునం బతినిఁ బెంచుచు నీవిధి నష్టకష్టముల్
చాల భరింపఁ గావలసె సారసగర్భ విధాన మక్కటా.

[తెరలో వ్యాఘ్రరవము.]

(విని భయమునభినయించి) అబ్బా! యీశబ్దమునాకుఁ జైతన్యమునుదప్పించినది. (చూచి) అల్లదె వ్యాఘ్రము. (ఉద్దేశించి) ఓవ్యాఘ్రమా!

చ. కనికర మూని నాపతినిఁ గావఁగ బూనెదవేని నీకు నా
తనువు నొసంగెదన్ రుధిరధారలఁ గ్రోలి పిపాసఁ దీర్చి కొ
మ్మనువుగఁ గాననాంతరములందిట బాముల కోర్వజాల ఘో
రనరకవాసమే హితకరం బని తోఁచెడు వ్యాఘ్రరాజమా!

అక్కటా! ఈపెద్దపులి నన్నుఁజూచి వెనుకకుఁ బారిపోవుచున్నది. దానిప్రాణములకు నేనేమిత్తివలెఁ దోఁచితిని కాఁబోలును. ఈమృగములన్నియు బ్రహ్మాండభాండకర్పరము వగులనార్చుటయేకాని నన్నొక్కటియు మ్రింగదయ్యె. నేనేమి సేయుదును. ఈయరణ్యమున దారిగానక కీచకగుల్మంబుల నొత్తిగించుచు నడువ ముండ్లు గ్రుచ్చుకొని నేయి తేళ్ళొక్కసారి గుట్టినట్లు మండుచుండెడి. హాదైవమా! ఈబాధనుండి మమ్ముఁ దొలఁగించువా రెవ్వరు? అల్లశీతలచ్ఛాయలచేఁ బ్రాణదానంబుఁ జేయఁజాలిన యాసహకారము నాశ్రయించెదను. (సమీపించి) అయ్యో! కళపిలకాగుచుండు తైలముపైని నుదకశీకరములఁ జల్లినటు వీతీయమావికున్న గలపూఁగుత్తులు విరహాభరపీడితురాలనై యున్న నాయెడల దనపంచశరసాయకత్వమును జూపుచు నిమ్మశిగ బాధించుచున్నవి. (తలయూచి) అకటా! నైజగుణమునకుమందు లేదుకద

గీ. ఊరకే వేచ మీకిది యుచిత మగునె?
పగను సాధింపఁ దలఁచినఁ బ్రాణములను
దీయవలెఁగాని, వ్యర్థవృత్తినిఁ జరింపఁ
గార్యసాఫల్యమే సహకారులార!

హాదైవమా! పేరాకలిచే నీరాకుమారుని కడుపు వెన్నున కంటికొని పోయినది. ఇంతవరకు క్షుద్బాధచే నేడ్చియేడ్చి యిప్పు డేడ్చుటకైన శక్తిలేక వాడుతేరిన తామరతూఁడువలె వ్రేలఁబడి కన్నులు మూసి కొన్నవాఁడు (చూచుచు)

క. నీమనదమ్ముల యందము
నాకేలొకో చూప విపుడు నాయక! క్షుధచే
న్వ్యాకులమున మూసితివే
రాకాసితాంశుఁ గనిన రాజీవమునన్.

హా ప్రాణనాయకా! నీ వెపుడో నవవయస్కుండవై నామనోరథం బీడేర్చెదవని పేరాశచేనున్న నన్నిట్లనాదరణఁజేసి చూడకుండుట న్యాయమా?

క. ఎలప్రాయముగలిగిన నీ
కలకల నెమ్మోముఁ జూచి కడువిరహమునన్
గలలోనైతిము నీదే
హాలతనె చిత్తమున నిడె మహా పత గందున్.

హా! ప్రాణేశ్వరా! ఇపుడు నన్ను రక్షించువా రెవ్వరు? దిక్కుమాలినవారికి దేవుఁడే దిక్కనుచు నెన్ని యిక్కట్టులఁ బెట్టుచున్నను పరమేశ్వరుఁడే రక్షకుఁడు. ఓపరమేశ్వరా!

దండకము. శ్రీదివ్యకైలాసవాసా భుజంగేశభూషా కృపాసాంద్రకల్లోలినీశా! మునీంద్రాదితోషా! సురేంద్రాదిపోషా! విపత్పౌఘశోషా! భవత్పాదనీరేజ యుగ్మంబు నే మానసంబందు సేవించు నన్నున్ గృపన్ జూచి యస్మన్మనోనాయకుం డాఁకటన్ గుందుచున్నాఁడు దాక్షాయణీనాథ రక్షింప రక్షింప దక్షుండ వీవేకదా! దేవదేవా! మముంగావలేవా? యఘారణ్యదావానలా! భక్తచిత్తాంబుజాతాధివాసా! లసత్కృత్తివాసా! మహాల్గానజోహారు జోహారుజోహారులో శంకరా!

ఆహా! అద్భుతతేదీప్యమానమై తేజస్సు వొడమి కన్నులకు మిఱుమిట్లుగొల్పుచున్న దిదియేమి చెపుమా (చూచి) ఓహో! ఇద్దఱుదివ్యపురుషులాకాశయానమునుండి యరుదెంచుచున్నారు వారిశరీరకాంతు లిట్లు వ్యాపించుచున్నవి. ఇఁక నేను ధన్యురాల నగుదు నేమొ.

(అంతట నశ్వినులు ప్రవేశింతురు)

అశ్వి — ద్విపద. కాంతరో! పార్వతీకాంతునిప్రపను
కాంతుఁ డాయెను చంద్రకాంతుఁడు నీకు
నంత డల్ప మగునాయు వందియుండుటను
సతిగాఁగ నినుగొన్న సంపూర్ణజీవి
యగుటయు విధికృతం బాటను జేసి
మగనిఁ జేసిరి నీకు మదిఁ బొగలకుమి.
కారణాంతరమునఁ గడగండ్లఁబడఁగ
దారసిల్లెను నీకుఁ దల్లిరో వినుము.
ముందు నీపతితోడ మోదంబులెల్లఁ
జెందెద విఁక నీకుఁ జేటులు లేవు
తపస్విపాపలు మిమ్ముఁ జొరనేర వింక
హృత్పద్మమున భర్త నెంచి సేవింపు
మిదె వానియంగుళి నిడెదము సుధను
ముదమున నోటికిఁ గదియించు మమ్మ.

రత్న — మహాత్ములారా! మహాప్రసాదము. ఈనాదయితుండు సకలశాస్త్రపూర్ణుఁ డగుట కనుగ్రహింపవేఁడెద. నాకీయవ్యాజకరుణాకటాక్షపూర్వకమగు నుపకృతిఁ జేసిన మీనామములఁ దెలిపి నావీనుల సార్థవంతములుగాఁ జేయుఁడు.

అశ్వి — ఓసాధ్వీమణీ! గురుసందర్శనమాత్రమున నీనాథుండు సకలశాస్త్రప్రవీణుఁడును ధీరోదాత్తాదిగుణములుకలవాఁడునగును. మేమశ్వి

నులము. నీ పాతివ్రత్యము కనఁగనుటకై పార్వతీవల్లభుఁడు మమ్ముఁబంపఁ
గా వచ్చినారము.

రత్న— ఆర్యులారా!

క. విప దంభోధి మునుఁగుచు
ను సమిరాఁగ రానిష్ట మొందెను ననుమీ
కృపచేఁ బోషించితిరి యే
తప మొనరించితినో మున్న ధన్యులఁ గనుటన్.

అశ్వి—ఓ పతివ్రతారత్నమా! మేము పోయెదము.

రత్న—ప్రాజ్ఞులారా! రక్షకులారా! మీకుఁ బదివేల వంద
నములు

అశ్వి—సంతతసౌభాగ్యవతీభవ! (నిష్క్రమింతురు)

రత్న—ఆహా యేమి! నాభాగ్యము! భగవంతుఁడు కరుణా
సాంద్రుఁ రక్షించెను ఋషిపానలవల్లను మృగాదులవలనను భయము
లేదుకదా! ఇదే నాదయితుండును

గీ. తల్లివారునవ్వారు తల్లితానుగతిప
పూవు విడుచుముందు పోల్కి సహాహా
అమృతపాన మందినవు డల్లను విభుండు
కన్నుగవను దెలఁచుచున్న వాఁడు.

కావునఁ గొంతకాలము మానూతనపత్రములచే నొప్పు వటవృక్షము
క్రింద వసించి యీనిదాఘదివసంబులఁ గడపెదను.

(నిష్క్రమించును)

శ్రీ

చంద్రకాంత నాటకము.

షష్ఠాంకము.

రంగము — చెరసాల.

[చంద్రచూడుఁడు ప్రవేశించుట.]

చంద్ర — హా భగవానుఁడా! శంకరా! నీకృతులు సర్వదా వక్రితమరులు సుమీ! యేలయన?

ఉ. ఆయువు లేనిపుత్రుని దయారస మొప్పఁగ నిచ్చి వానిదీ
ర్ఘాయువుఁ జేయ ఘోరతమమై తగుశంత్రముఁ జేయఁబూనఁగా
నాయతనంబునందును మహాతతకష్టము లందఁ జేసితే
శ్రేయమె పైనినీరములఁ జిల్కుచుఁ గ్రిందను మంటబెట్టుటల్.

ఓ భూతనాథా! నీవనుగ్రహించనని యన్నచో నిన్నేమయిననిర్బంధముఁ జేయుదు ననుకొంటివా! ఏమి నావెఱ్ఱి! నన్ను నిగ్రహించుటకుఁ దలఁచిన వాని ననుగ్రహించినాఁడని పలుకుచున్నాను. ఇసీ అటు లనరాదు. నాపురాకృతకర్మను నే ననుభవించక యెవఁ డనుభవించును అందువలన భగవంతుఁడు నింద్యుఁడు కాఁడు ఓశంకరా!

చ. ఒకపరిగద్దెమీఁద నధికోచ్చగతిఁ వసియింపఁ జేసి భూ
పకులము గొల్వ నింద్రసుఖవైభవరాజ్యము లెల్లఁజేయు దిం
కొకపరి బందెలోపల మహోగ్రపుఁగష్టము లందజూతు విం
తకును మదీయకర్మఫలతంత్రము నిన్నననేల శంకరా!

అక్కటా! దిక్కుల నిండినకీర్తిగల నేను దిక్కులేక యొకపిశితాశనునికి బద్ధుఁడనై యుండవలసివచ్చెనుగదా! ఆమాత్రులు నాపరివారము, నా పట్టమహిషి యేమయిరో ఎంతవిలపించుచున్నారో తెలియకున్నది.

అక్కటా! నేఁటు చేసితి నని నాపైఁ బలంబున నారత్నమాలనావంశాం
కురముసదనకుభర్త యున్న చంద్రకాంతకుమారు నెందేని బారవైచి
పోలేదుకద! ఆమె మహాపతివ్రత. ఆమె కట్టిమర్భులు దూరములు.
బాలకుఁడని నిరాకరింపక తప్పక పోషించి పెద్దవానిగాఁ జేయునుకా
నాకిట్టిభాగ్యము కలుగునా! నిశ్చయముగ నతులేదైన నేనెందు
చచ్చినను ధన్యుఁడనే. చావ నేల? నామంత్రి మొదలగువారు నన్ను
విడిపించుకొనఁ బ్రయత్నము సేయకుందురా! అతఁడు స్వార్థపరుఁడు
కాఁడు పరోపకారి. (ఓ మంత్రిపుంగవులారా! సేనానులారా!)

చ. అధిపుఁడు వ్రాయెనంచు మదియందువిచారము మానుఁడయ్య మీ
పరిధితబలంబుఁ జూపి యనుకపరిభు దోలి స్వగౌరవంబు మా
నధనముల గ్రహించుకొనినన్ను ముదోడ్కొనిపోవరయ్య యీ
విధిఁ దెలవ్రాయి యుండుటలు వీనులకుం దలవంపు లౌనుడీ.

కటకటా! ఇచట నేనుండి ఎంత పరితపించి మొరపెట్టుకొన్నను ఆలకించు
వారెవరు? క్రిమక్రమముగ గాలము మారుచుండుట హృదయములు
గూడమారగలవు.

చ. తెలివియు నాత్మగౌరవము తేకువయుం స్వమతాభిమానముం
దెలియక మూఢులై శిలలు తెన్నున జ్ఞానములేమి నిద్రలో
పలను మునింగినట్టి నరపాంశులఁ గాల్చిన నేన్గు తొక్కినన్
మెలకువ రాదు నీతులను మెల్లనఁ జెప్పినఁ దెల్వి వచ్చునా?

కావున నేనీచెరనుండి యనార్యమైనను, ఎట్టటులో తప్పించుకొని
పోయెదను. సమయమునకుఁ గావలివారును నిద్రించుచున్నవారు.
అల్లగవాక్షమెంత బలవత్తరముగా నున్నదో చూచెదనుగాక (పట్టు
కొని కదల్చి వేసితీయును) బాగుబాగు ఇదియొక మంచిశకునము.

(ఎక్కి క్రిందికి దుమికిపోవుచు) నేనెవ్వరికిఁ గనఁబడకుండ నడవి మార్గములఁబట్టి పోయెదను. నాభాగ్యవశమున బాలకుని గొంపోయిన రత్నమాల కనుపడఁగూడదా!

(నిష్క్రమించును)

రంగము—అరణ్యము

[చంద్రకాంత వనబాలకుల ప్రవేశము]

పాట

చంద్ర—

చెలువుఁడ సింగపుఁబిల్లలతో చెలగాటంబుల నాఁడుదమా
కులుకుచు వీపుల నెక్కి ముదంబుగ మెలఁగి సవారుల జేయుదమా
అలయక గంతుల వేయుదమా.

వనబా—

సింగంబుల పదివేలబలంబుం గల నీకది యొక బిరుదా
చెంగుచు దాటినఁ బడిపోవుచు కడు భంగంబగు నేరాను సుమీ
బొంగరముల యాటలు లేవా.

చంద్ర—

పిరికిమాట లాడెద వేలా హరితో నాటలె యాటలురా
పరుగువారుసింగముపై నిలచియు నరగున మొగ్గలు వేయుదమా
నయ్యాటంబుల నాడుదమా.

వనబా—

క్రూరమృగంబులతో నాడకూడదు బాలుర మగు మనకు
సారమైన పూదీవవు టుయ్యెలఁ జేరుచు దూగుదు ద్రాక్షాదమూ
కూరమి పూచెండ్లాడుదము.

చంద్ర—ఓరీ! శబరకుమారా! నీవిచటనేయుండి చూచుచుండుము. నేనాసింగము నెక్కి సవారిదీసెదను. (నిష్క్రమింతురు.)

వనబా—అమ్మయ్యో ! చూపుల కుడుతపిల్లవలెనున్నాఁడు కాని సింగముపై నెంతసుళువుగా నెక్కి సవారిచేయుచున్నాఁడో! బలే కుమారా! బలే! నీవు చిన్నవాఁడవైనను కండబలము గలవాఁడవు అంతే! యెంతవింతో! సవారిజేయుచు చెట్లకొమ్మం బట్టుకొని సింగం బును కాళ్ళతో సుళువుగాఁ బైకెత్తివేసినాఁడు ! అబ్బో రబ్బో ! యే తవిచిత్రమో! అదిగో వదలివేసి తిరిగిసవారి—అయ్యోఅయ్యో క్రిందఁబడవేసినది పారిపోవుచున్నది. అయ్యబాబో ! యెంతసాహస మో తిరిగి లేచి దానికై పరుగిడుచున్నాఁడు వద్దువద్దు పోవద్దు. అరే పట్టుకొన్నాఁడు తిరిగి సవారిచేయుచున్నాఁడు. బుర్రబద్దలకొట్టినాఁడు చచ్చినది. చచ్చినది. కళేబరమును చెవులపట్టుకొని లాగుకొనివచ్చుచున్నాఁడు. ఆహాహా!

(అంతటఁజంద్రకాంతుఁడు యథోక్తముగాఁ బ్రవేశించును.)

చంద్రి—ఓరీ! దీని జూచితివా?

వనబా—బాబూ! చూచినాను నీకు దెబ్బతగిలినదా ! క్రూర జంతువని నే జెప్పలేదూ

చంద్ర—అయిన నిపుడునా కేమియు దెబ్బ తగులలేదుగాని యీసంగతి మాఅమ్మతోఁ జెప్పకుమా!

వనబా—నేనబద్ధమాడను ఆమె వచ్చుచున్నది. నన్నడుగ కుండఁ జేసికొనుము.

రత్న—(ప్రవేశించితనలో) అహా ! నాభాగ్య మేమని చెప్పుదును. మన్ననోహారుని కోర్కెలు నానాటికి కొనసాగుచున్నవి. (ప్రకాశముగా) రాజపుత్రా! నన్నువిడచినీవిట్లొంటరిగానేలవచ్చితివి?

చంద్రి—వచ్చిన నేమిభయము? పండ్లకై వచ్చితి.

రత్న—వానిఁ దెచ్చి యిచ్చుటకు నేను సిద్ధముగా నున్నానుగదా.

చంద్రి—అయినను నాయంతట నేనేకోసికొనవలెనని యాస పుట్టి వచ్చితిని.

రత్న—నీకుఁ దేఁయం డాసపుట్టిన దానికై యేగెదవా? అది తప్పుగాదా?

చంద్రి—ఇందేమి తప్పు?

గీ. దేవుఁడే మనుజు లందరు తినుటకొఱకు
వనములను పెంచియును ఫలింపంగఁ జేసె
వానిఁదినుటకు నాజ్ఞ కావలసె నొక్కొ!
ఏవరిసొత్తు వారలు భుజియింపఁ దగదె?

రత్న—(తనలో) ఆహా నేనెంత ధన్యురాలను! నామనోహరునితో శృంగారసల్లాపముల కిదియే ప్రారంభము. ఈసంభాషణ చంద్రికాంతున కజ్ఞాతరసగర్భితమైనను జ్ఞాతయావ్వన నగుటచేనాపాలిటి కిదియమృతోపమానముగ నున్నది. (ప్రకాశముగా) చంద్రకాంతా యెవరిసొత్తెదో నీవెఱుఁగుదువా?

చంద్ర—అమ్మా! తెలిసినంతవర కెఱుఁగుదును.

రత్న—తాళుము తాళుము. నన్నమ్మా! యని పిలువకుము.

చంద్రి—మఱెట్లు పిలువవలెను.

ర్న—రత్నమాలికా! యనిపిలువుము.

చంద్ర—అమ్మయ్యో! నేనంత పేరునఁబిలువలేను. కొంచెముకొంచెముగాఁ జెప్పుము.

రత్న—ర,త్న,మా,లి,క, } (అనియొక్కొక్కక్షరముగా రత్నమాలచెప్పఁగా చంద్రకాంతుఁడుఁ పలుకును.)
చంద్ర—ర,త్న,మా,లి,క,

రత్న—రత్నమాలిక,

చంద్ర—అమ్మయ్యో నేనంత పలుకలేనుఁ ఊఁ ఊఁ.

రత్న—పోనిమ్ము ప్రియా! అని పిలువుము

చంద్ర—ఏమని?

రత్న—ప్రియా

చంద్రి—(వ్రేళ్లుమడచి లెక్కపెట్టుకొనుచు) ప్రియా, ప్రియా, ప్రియా.

రత్న—(తనలో) ఆహా! నేటికి నాభర్తచేఁ బ్రియా అని పిలిపించుకొనుభాగ్యము నాకుఁ గలిగినదిగదా! ఓ యీ! రాకుమారా! ఒకసారి యిటురమ్ము కౌఁగలించుకొనెదను.

చంద్ర—వచ్చెదను కాని నాకిప్పుడు రెండుమామిడిపండ్లు కావలెను (వెనుకవైపు కనఁబడనీక తిరుగును)

రత్న—ముందు నా చెంతకు వచ్చినప్పుడుకదా ఫలముల నిచ్చుట! యిచ్చెదరమ్ము సిద్ధముగానే యున్నవి. (సమీపింపఁబోవును.)

చంద్రి—(తొలఁగి యుండక వెనుకవెనుకకుఁ బోవుచు) నీచేతఁ జూపెదఁగాని పండ్లున్నవని నేను నమ్మను.

రత్న—(సిగ్గు నభినయించి నవ్వి) ఓయీ! అటులే తెచ్చియిచ్చెద చెంతకు రమ్ము (సమీపింపఁబోవును)

చంద్రి—(దూరముగను వెనుక వెనుకకుఁ దొలగుచు) పండ్లిచ్చినగాని నేరాను.

రత్న—(పరిహసించిచూచి) ఓయీ ఏమినీవీపున దుమ్ము విస్తారమంటుకొని యున్నది. యెందైనఁ బడినావా యేమి?

చంద్ర—ఆటలవశమున నంటియున్నది.

రత్న—(ఆతురముతోఁ జేరదీసికొనిచూచి) ఒరీ! కబరకుమారా! ఈకవి కీధూళి యెక్కడనుండి వచ్చినదో నిజము జెప్పుము. లేకున్న నిన్ను శిక్షించెదను.

వనజా—అమ్మా! నన్నేల శిక్షింపవలెను? ఆతఁడు సింగముపై నెక్కి సవారిచేయఁగా నది యాతనిం గ్రిందబడవైచినది.

రత్న—అక్కటా! చంద్రికాంతా! ఏమియీసాహసము! ఏమి యీదుండగము! నీకు బుద్ధిచెప్పవలెనా!

చంద్ర—అతఁడు చెప్పినమాట నిజము. అందువల్ల సంతాపపడ వలసిన పని లేదు. సింగమనఁగా నెంత? పిల్లికినిదానికిని భేద మేమి?

రత్న—ఏమి! సింగమనఁగానే భయములేదుగా! నీవిట్టి సాహసమునకు సిద్ధపడిన నెప్పుడేకీడు మూడునో! నాయాజ్ఞ లేకుండ నీయిచ్చవచ్చినటుల సంచరించుచున్నావు. కావున నాచెంతకు రాకుము పొమ్ము (అని త్రోసివేయును)

చంద్ర—(కౌఁగలించుకొని) ప్రియా! నీకు నాపైఁ గోపమువచ్చినదా? ఇదిమొదలు నీయాజ్ఞ లేనిపని చేయను. నన్నొకసారి ముద్దుగొనుము. నాకు మామిడిపండ్లు కావలెను.

రత్న—ఆ ఫలంబు లీయరణ్యంబున లేవు. యీ జామిపండును పుచ్చుకొనుము (అని యొకపండు నిచ్చును)

చంద్ర—అది నాక్కఱలేదు పో. (దానినవతల వైచి గంతులు వేయును.)

రత్న—రాజకులావతంసా! నీవటులు పట్టుపట్టిన నేనేమి సేయుదును! నీమనోరథంబు లెల్లఁ దీర్ప నేసమర్థురాలనా! కాను గావున నా మాట విని యీఫలమును బుచ్చుకొని యూరకుండుము.

చంద్ర—అది నాకక్కఱలేదు. (చిందులుద్రొక్కును)

రత్న—గీ. రాకుమార! ఇట్టిరంతులు సేయఁగఁ
జనునె చంద్రవంశజన్మ నీకు
నీవు కోరినట్టి నిరుపమ ఫలముల
నేనె యిచ్చుదానఁ గోప మేల?

అటుల కానిచోఁ నీ కొక లేడిపిల్లను దెప్పించి యిచ్చెదను. దానితోఁ జక్కఁగా నాడుకొనవచ్చు నూఱకొనుము

చంద్రి—సీ. లేడిఁగూడి యాడు వాఁడఁ గాను గజముఁ
గూడి యాడుటకును గోర్కె కలదు
కాన పళ్లెరమున గజమును బెట్టి నా
కిఁడి యిమ్ము యాడుకొందు నెలమి.

రత్న—బాగుబాగు గజముతోఁ గూడి యాడుకొందువుగా! దానిఁ బళ్లెరమునఁ బెట్టు టెట్లు? తెచ్చు టెట్లు? బహుసూక్ష్మమైన పని కాదా?

చంద్రి—ఊ ఊ ఊ (అని యేడ్చును.)

రత్న—చాలుఁజాలు నిట్టిమంకుపట్టుఁ బట్టకుము. నీకోర్కెఁ దీర్ప నే సమర్థురాలనుగాను. అందుదాననైన నే నేమిచేయఁగలను! నీ వీపట్టు వదలుము.

గీ. కలువపూరేకుకొనలందు దళుకు నీను
వారికణములట్ల కనురెప్పలకొఁ దుదల
నశ్రుకణముల నిల్పి దైన్యరస మొప్పఁ
జేయ నే నెట్లు సైతు లక్ష్మినివాస.

చంద్రి—అమ్మా! కాదు కాదు! ప్రియా! అటులైన

క. ఈవన బాలక మిత్రము
లావిధమున నమ్ములాట లాడ గనుచు నే
నేవిధి సహియించెద నా
కావిలు నమ్ముల నొసంగు మాడుకొనుటకై.

రత్న—అబ్బా! గొప్పకోరికలే పుట్టుచున్నవే! వాసిప్రయోగ కౌశలమెఱుఁగని నీ వేమి చేసెదవు?

చంద్రి—ఏమిచేసెదనా!

చ. ధనువును శాతబాణములఁ దక్షుణ మిచ్చిన నంతలోన నీ
వనిఁ గలక్రూరజంతువులఁ బ్రాణములం దగఁగొంచు మత్తవా
రణములఁ జెండ్లరీతిగఁ గరంబుఁ బట్టియు నాటలాడెదవ్
ఘను లగుమాత్రివర్యులు సుఖస్థితి నుండఁగఁ జేసెదవ్ ప్రియా.

రత్న—సింహపుఁబిల్ల చిన్నదైనను నైజవృత్తిని జూపకపోదు గదా! ఈతఁడును వీరి పితృపితామహ సంబంధమైనకీర్తినె వహించును రాకుమారా! నీ వెప్పుడును సాహసపుఁ బనులకుఁ బోకుము.

చంద్రి—(తనలో) ఈమె యేమనునో యని వానిని దెచ్చి యిమ్మంటిని కాని యీమె కట్టిసామర్థ్యము కలదా? (ప్రకాశముగ) ప్రియా! నీ వంతమాత్రముననే భయపడుచుంటివి.

ఉ. మొన్నటిరేయి నిస్వ్వడవి మోహ మెలర్చినచిత్తవృత్తితోఁ
బున్నమచంద్రికాంతులను బోల్చెడునీవని కేఁగి ప్రాంతమం
దున్నమృగేంద్రయుగ్మముమహోన్నతిఁబట్టియునాటలాడియుఁ
గ్రన్నన వచ్చి నీవు నను గానక యుండఁగ నిద్రవోయితిన్.

రత్న—(తనలో) ఈతఁడిట్టి సాహసపుఁబనులొనరించిన నెప్పుడేమికీడుసంభవించునో? కొంచెము బెదరించెదను (ప్రకాశముగా) ఓరాకుమారా! నాతోఁ జెప్పక నీయిచ్చవచ్చినటుల సంచరించుచుంటివి కాన నిది మొదలు నాతో మాటలాడకుము పొమ్ము. (తోసివేయును.)

చంద్రి—ప్రియా! కోపమువచ్చినదా క్షమింపుము.

చ. కలకలలాడు నీనగుమొగంబు ప్రకోపముచేతఁ గావిరం
గులఁ గను నీనుదుర్ ముడుచుకొన్నఁ గనుంగొనియెట్లు సైతు నీ
వరిగిన నన్నుఁ బ్రేమ చెలువారఁగ నెవ్వరు చూతురో సతీ
తిలకమ! నీవు చెప్పెడుగతిన్ గుఱి తప్పక సంచరించెదన్.

రత్న—(తనలో) ఆహా యేమి సౌభాగ్యము! నామనోహరుని పల్కులు శృంగారరసమును జిల్కుచున్నవి (ప్రకాశముగా) రాజపుత్రా! ఇంతటినుండి నాతోఁ జెప్పనిపనిఁ జేయనని బాసఁ జేయుము.

చంద్ర—(తనలో) ఈమె నాప్రభావ మెఱుఁగక యిటులఁ బలుకుచున్నది. ఎటులైన స్త్రీస్వభావమువృథాగాపోదు (ప్రకాశముగా) ప్రియా! అటులే చేసెదను. (చేతిలోఁ జేయినిడును)

రత్న—అట్లు నిశ్చయముగ నడువవలెను సుమీ.

చంద్ర—నిశ్చయము కాక అనిశ్చయ మనునది యొకటికూడ కలదా! కాని మన కీయరణ్యవాస మేల కలిగినది?

రత్న—రాజపుత్రా! కొండొక కారణంబుననిన్నుఁ దోడ్కొనివచ్చితిని. ఇప్పుడు కదా! యీవిపదార్ణవము నుత్తరించుటకు నీవునావ వైతివి. నిన్నుఁదోడ్కొని యేదేనిపట్టణమునకుఁ బోయి యక్కడనొక గురువుచెంత విద్యాభ్యాసముఁ జేయింపవలెను. పోవుదము నడువుము.

చంద్ర—ఔను లెస్సఁగా నాలోచించినావు నాకును చదువుకొనుటకు నభిలాష కలుగుచున్నది. వేగనడువు మిపుడే పోవుదము ఓకీ శబరకుమారా! నేను తిరిగి కొద్దిరోజులలో నిన్నుఁ గలసెదను

రత్న—అటులైన నేధన్యాత్మనే. మంచిది నడువుము. ఓవన బాలకా! నీకుటీరమునకుఁ బొమ్ము.

వనబా—అమ్మా! చిత్తము. (అందరు నిష్క్రమింతురు)

రంగము—కోణాపురవీధి చదువులబడి.

[బడిపంతులు ప్రవేశించును.]

పంతు—ఉస్, అబ్బా. శ్రీరామ రామ. ముసలితనము చేతనడుము వంగిపోయినను, ఈచదువులబడి చెప్పుటకు ప్రతినమును పోవకతప్పదు. పోకున్నచో నాభార్యకు చేయియాడడమే కాకుండా నాకుపవాసఫలములుకూడా సంభవించును ఇంతకు నీదారిద్ర్యమును మేనుత్రోవ్వి వ్యయముగా, దెచ్చికొన్నాను.

సీ. పూర్వార్జితము లైనభూములఁ బోగాల
వెల్లువలో ముంచివేసినాఁడ

పెద్ద లార్జించినవిత్తంబు జూదరి
కవగూడి గంగలోఁ గలిపినాఁడ
యిల్లాలివస్తువు లెల్లఁ దాఁగుట్టనై
తెచ్చించి పెనుమంటఁ బెట్టినాఁడ
మేడల దెగనమ్మి కోడెకాండ్రకును ని
చ్చియు శుద్ధమోతమ్ముఁ జేసినాఁడ
గీ. ఇది సహింపక భార్య నూత దిగిచావ
బంధ మెడలె ననుచు సంభ్రమపడినవాఁడ
నంత దా త్రికులరుదెంచి యబల నొకతెఁ
గూర్చి నాగొంతు బరబరఁ గోసినారు.

రెండవభార్య నెత్తిమీఁదఁ గూపటివలె దాపరించుటచేతఁ బడరానికష్టములపాలగుచున్నాఁడను. పిల్ల నిచ్చినవెధవకు సంధానముఁ జేసినపెండ్లిపెద్దవెధవలకు చేసుకున్న నాకును సిగ్గులేదు అరువదియేండ్ల వెధవకు నాకు పెండ్లియేమిటి మధ్య తాంత్రికులకేమి పోగామిగిలిన మూలా మహార్జితపు కొంపయుండఁగా దెగనమ్మించి లంచములక్రిందవేయిరూప్యములు మ్రింగినారు. పిల్లదానితండ్రి వేయిరూపాయిలుతిన్నాఁడు. మధ్య నీకష్టములు పడలేక నేను చచ్చిపోవుచున్నాను. నాబాల్యమున నాలుగుసంస్కృతముక్కలు చెప్పించుటచే నేనెటులు మహోన్నతచేఁ దిఁగినను నాచదువే చివరకునాకు జీవనమునిచ్చుచున్నది. అందువలననే నాయందందరికి గౌరవాభిప్రాయము కలదు. విద్యాధనమునకు సాటిలేదుకదా. చిన్ననాఁటియీ చదువులేకపోయిననాబ్రతుకు కుక్కలకేగాని మనుష్యులకునుగాదు అయినను ముసలివాఁడనని యీపిల్లలు నన్నాడించుచుందురు. ఆబాధ నాకువిస్తారము కలుగుచున్నది. ఇంతకు దైవవిధి కేమిచేయనగును? ఈయుల్లరికుంకలతో వేగలేక చచ్చిపోవుచున్నాను.

సీ. కూరుచుండెడు చాపలను క్రింద దళముగాఁ
            బల్లేరుకాయలఁ బరచువారు
నడుము లాగఁగఁ దేరఁబడనట్లు సన్నచో
            గోడకు సూదులు గుచ్చువారు
తుడిచినమత్తుచేఁ గునికినచోఁ బిల్ల
            జుట్టుఁ దారిటను దూలకుఁ గట్టువారు
అల్లరిమూఁకల నదలింప లేవఁగా
            వెనుక గోచిని లాగివేయువారు
గీ. యమపురిని బాధలను బడ నగును గాని
చదువుబరుల గురుత్వంబు సలుప లేము
వేయిమేకలఁ గాయఁగా వీలుపడును
గాని పదిమందిపిల్లలఁ గాయ లేము.

అదుగో! అదుగో! కొండముచ్చులవలెఁ గోచితోఁకలఁ ద్రేలవైచికొని ప్రభాతకాలపుఁ దూర్పురేఖలవలె మొగమున విభూతిరేఖలఁ బెట్టుకొని యొకనిజుట్టొకఁడు లాగికొనుచుఁ దన్నుకొనుచుఁ బిల్లలదే వచ్చుచున్నారు.

(అంతట యథోక్తముగాఁ బిల్లలు ప్రవేశించుచున్నారు.)

పంతులు—ఓరోరి భ్రష్టులారా! అల్లరిఁ జేయకుఁడి. చెడిపోతారు! రండి కూర్చుండుఁడు.

1 పిల్లవాఁడు—పంతులుగారండి చూడుండి చూడుండి (మరి యొకనిని చూపి) చెప్పనా!

2 చెప్పవద్దు నీకు పలకపుల్లయిస్తాను.

1 పిల్ల—అబ్బా! అది నాకెందుకు? వాళ్ళకొట్లో నీవెత్తుకొనివచ్చిన నారింజకాయలలో రెండుకాయలిస్తే—

2 పిల్ల—ఒక టిస్తాను చెప్పకుము (ఇచ్చును)

పంతు—ఓరీ! ముకుందిగా పెద్దబ్బాయివచ్చినాఁడటరా!

3 పిల్ల—రా లేదండి గోణీబిల్లాడుచున్నాఁడండి.

పంతు—వేగముపోయి వాని నీడ్చుకొనిరండు.

1 పిల్ల—పంతులుగారండి నేనుకూడా వెళ్ళనా అండి.

పంతు—పొమ్మె కామిగాడేడిరా!

1, 3 పిల్లలు—(నిష్క్రమించుచున్నారు)

2 పిల్ల—కామిగాడు కామిగాడైనాడండి పెండ్లి అయినదండి మనుగుడుపున్నాఁడండి. అరుగోనండి మొద్దబ్బాయిని లాగుకొని వస్తున్నారు. (తెరలో రోదనము)

(అంతట మొద్దబ్బాయిని నిద్దరుపిల్లలు లాగి తెత్తురు.)

పంతు—ఏమిరా! అల్లరి యూరకుండుము. (కొట్టును)

మొద్ద—(ఏడుస్తూ బెల్లమును తినుచునే యుండును)

పంతు—(కొట్టుచునే యుండును)

మొద్ద—పంతులు, పంతులు పంతులారండి మూరుండి మూరుండి మూఅమ్మండి యీాధిలోనుండిఒడ్లొండిఆరబోసిందుండి నాకుండి బెల్లం పెట్టిండి కాపుండుమందుండి ఆ, ఆ, పాళెంగానుండి యీా వెదవలండి ననాలాగుకొచ్చారండి నాకుజ్వరం వచ్చిందండి నావొళ్ళువేడిగా వుందుండి చూడండి డోకున్నానండి (నోటిలో వ్రేళ్ళుపెట్టుకొని తిరిగి డోకుట నభినయించి) అమ్మయ్యో! చచ్చిపోతానండి యొళ్ళిపోతానండి వడ్లు దూడలు తింటూయుండి మాఅమ్మవని యీాపాటికయిబైటకొచ్చి నూత్తుందండి నన్ను చంపుతుందండిఅయ్యబాబో బాబో నాకు కడుపునొప్పి యొత్తుకుందుండి యిక చచ్చిపోతానండి యిడిసిపెట్టండిమూరాజా మీాకు దండా లెడతానండి, మీాకండియింతపొడుగుమొక్కజొన్న పొత్తి యెత్తుకొచ్చి యిస్తాను నన్ను చంపకండి. (యేడ్చును)

పంతు—ఓరిటక్కరివెధవా! నిన్ను నేవదల నూఱుకొనుము.

1 పిల్ల—అదుగోనుండి రాచకొమరుఁడును మంత్రిసూనుఁడును వచ్చుచున్నారు.

పంతు—రానిమ్ము అల్లరి చేయకుఁడు.

(అంతట రాజకుమార మంత్రికుమారులు ప్రవేశింతురు)

పంతు—ఏమండీ యువరాజుగారు! దయచేయుఁడు మీకిరువురకుఁ బాఠములు వచ్చినవిగదా!

రాకుమా—రాలేదండి.

మంత్రికుమా—ఇపుడు చదివెదమండీ (పుస్తకముల దెఱచుచున్నారు)

పంతు—అటులేకానిండు ఓరీ! మీమీపాఠములను వల్లింపుఁడు.

1 పిల్ల—తస్మిన్నద్రౌ కతిచి దబలా విప్రయుక్తస్సకామీ

(అంతటఁ జంద్రికాంతునితో రత్నమాల ప్రవేశించి)

రత్న—మహాత్మా! నమస్కారము.

పంతు—అమ్మా! సౌభాగ్యవతీభవ. నీవెవ్వతెవు?

రాకుమార మంత్రికుమా—(ఇరువురును మోహితులై చూచుచున్నారు)

రత్న—స్వామీ! మేము క్షత్రియాన్వయసంజాతులము. విధివశమున బంధువుల నెడఁబాసి వనములఁ గ్రుమ్మరుచు నేటి కిచటికరుదెంచితిమి. కటాక్షించియీరాకుమారునకు విద్యలగఱపుటకు వేఁడుచున్నదానను.

పంతు—అమ్మా! అటులే చెప్పెద నంతవరకును నీవు మాయింటనే యుండవచ్చును.

రత్న—తండ్రీ! అటులే కావించెదను. రాకుమారా! వీరియొద్దఁజదువుకొని వీరితోనె గృహమునకు రమ్ము. (నిష్క్రమించును.)

చంద్ర—మంచిది!

రాజకుమా — (జనాంతికముగా మంత్రికుమారునితో) ఓయి చెలికాఁడా! ఈనవమోహనాంగి లావణ్యమును జూచితివా! మూఁడులోకములను ముంచివేయుచున్నది.

మంత్రి — ఎట్టిసౌందర్యవతియైననేమి? నీకౌఁగిటఁజిక్కకుండునా? నీకింత యబ్బుర మేల?

రాకు — నీవు కుశాగ్రబుద్ధి కలవాఁడవు నీనేర్పువలనఁగదా! నేనట్టివాఁడ నగుట; ఏదేని యుపాయ మాలోచించితివా?

మంత్రి — (జనాంతికముగా) ఆలోచన కేమియున్నది! వనవిహార వ్యాజమున నీబాలిని వనమునకుఁదోడ్కొనిసంహరించినచో నీననలంత నీపాలఁబడక యెందుఁ బోఁగలదు?

రాకు — చక్కనియోచనఁ జేసితివి ఇపుడే సెల వడుగుదము (ప్రకాశముగా) అయ్యా! గురువుగారూ! మేమీరోజు మొదలుకొని మధ్యాహ్నకాలముల వనవిహారములకుఁ బోవుదుము. క్షత్రియుల కర్తవ్యకృత్యములు కదా! గనుక మాతో నీచంద్రకాంతుఁడుకూడా క్షత్రియవ్యాపారమునకు రాఁగలఁడు.

పంతు — అయ్యా! తమచిత్తమువచ్చినట్టుల పొండు చంద్రకాంతుఁడు వచ్చుట కాదాయము చాలదు.

మంత్రి — (చంద్రకాంతునిఁగూర్చి జనాంతికముగా) నీవుకూడ సెల వడుగుము.

చంద్ర — గురువర్యా! నేను చిరుతవాఁడనైనను నాకు జంతుభయము లేదు కావున నాకుఁగూడ వనవిహారమునకు సెలవిండు.

పంతు — రేపటిమాటల నాలోచింతము. ఈరోజునకు వేళయతిక్రమించినది. రండు పోవుదము. భయము లేదనఁగా నేసరియా! క్రూరజంతుబాధల కెంతటివారైన జడియవలసినదే. పోవుదమురండు.

(అందరునిష్క్రమింతురు.)

శ్రీ

చంద్రకాంత నాటకము.

సప్తమాంకము.

రంగము — అరణ్యము.

[చంద్రకాంతునితో రాజకుమార మంత్రికుమారులు ప్రవేశింతురు]

రాజ — (జనాంతికముగా మంత్రిసుతునితో) ఓయిమంత్రీ! మనసంతోషకార్యము నిచట నిర్వర్తించుకొందమా ఇంకా ఘోరారణ్యమునకుఁ బోవుదమా?

మంత్రి — మన మెక్కడ నేమితలచుకొనినను సానుకూలమె పడును.

రాజ — అటులైనఁ గానిమ్ము.

మంత్రి — ఓచంద్రకాంతా! ఈయరణ్యమునఁగల చిత్రములను చూచితివా?

చంద్ర — నేనెప్పుడు చూచినాను? చూపుఁడు.

రాజకు — ఓరీ! ముందు దీనిని చూడుము.

చ. ఇది యొక పెద్దమఱ్ఱి గనుమిచ్చట భూతపిశాచరాక్షసుల్
ముదమును జెందుచుండెడియునమోఘముగానివసించుచుండ్రు పీ
తదయాదలారులు క్రమముగఁ దస్కరులన్ వధియించుచోటిదే
పదపడి చూడు రక్తమయుంధ్వశిలల్ నృప పాలయుక్తముల్.

చంద్ర — శివశివా! యిట్టి పాపప్రదేశమును నాకెందులకుఁ జూపించితిరి.

మంత్రి—నీకుఁ జూపవలసిన దిదియే కదా!

చంద్రి—ఏమి కారణమున దీనిఁ జూపవలెను?

రాజ—నిన్ను నీశిలాసింహాసనమున నధిష్ఠింపఁజేసి స్వారాజ్యమునకుఁ బట్టాభిషిక్తునిఁ జేసెదము.

చంద్ర—(తనలో) పట్టాభిషేక మనుటచే మంగళప్రశంసయే కాని వధ్యశిలనధిష్ఠింపఁజేయుట ఘోరకృత్యముగాఁ దోఁచుచున్నది. (ప్రకాశముగా) మిత్రులారా! పరిహాసమునందైన నమంగళప్రశంస మనుచితమని మనము చదువుకొనిన పాఠమున లేదా? మీరేల యిట్టి కఠినోక్తులాడెదరు?

మంత్రి—కఠినోక్తులె కావు. ఖడ్గమును కంఠమునకు భూషణముగాఁ జేసెదను.

చంద్ర—అన్నలారా! నిష్కారణము నాపై నింత చలముఁబూనెద రేల?

రాజ—కారణముతో నిమిత్తము లేదు. వేవేగ శిల నెక్కుము. నిన్నిదె చంపెదను.

చంద్ర—ఓ సోదరులారా! నన్నుఁ జంపిన మీ కేమిలాభము?

రాజ—మీ రత్నమాలను మేమనుభవించుటకొఱకు.

చంద్ర—హరిహరీ! (చెవులు మూసికొని) ఓమిత్రులారా తుచ్ఛములైన నాప్రాణముల కేమిగాని పరవనితారతంబు బహుపాపమని యెఱిఁగియు నిట్టినీచకృత్యములకు సిద్ధపడెద రేల?

మంత్రి—ఓరీ నీవు మాకు నీతులు చెప్పఁబనిలేదు! వధ్యశిలపై నిలువుము.

(కత్తి నెత్తుచున్నారు.)

చంద్రి—అన్నలారా! మీకు వందనము లొనరించుచున్న వాఁడను.

గీ. బాలకుండ నాదుప్రాణముల్ రక్షించి
పుణ్యమార్గంబునకుఁ బోవరయ్య
రాజనందనులకు రాజధర్మమె యిది?
నన్నుఁ జంపఁబోకు డన్నలార!

రాజ—ఓరీ! నీ బ్రతిమాలుట లేక మానుము. నిన్ను నిశ్చయముగ యమున కర్పించెదము.

చంద్రి—అన్నలారా!

గీ. నన్నుఁ గానక మాయమ్మ యెన్నరాని
దుఃఖవారిధిలోఁ బడి దొరలుచుండు
నామె ఖేదము వాపఁగ నలుగువాఁడఁ
గనుదయాహృదయంబున విడువరయ్య.

మంత్రి—ఓరీ! మీయమ్మకు సంతోషము మేము చేయువలె గాని నీ వేమి చేయఁగలవురా? ఛీ నిలువుము (కత్తి నెత్తును.)

చంద్రి—అయ్యో దైవమా!

గీ. వడఁకసాగెను నాదేహవల్లి యిపుడు
గాలిచే దూలులతకూనకరణి నకట!
నోట దడిలేక యొక్కయైన మాటరాక
యున్ననన్ జంపఁ జెల్లునో యన్నలార.

రాజ—ఓరీ! నీ వెంత యేడ్చినను నీయెడ మాకుఁ గనికరము పుట్టదు.

చంద్రి—అన్నలారా!

గీ. కటికవాఁడైన జీవముగల మృగముల
బలుకఁ జేయఁడ కిరాతులు చంపి తెచ్చి

కట్టివానిని గొని విక్రయమున బెట్టు
కటకటా! మీకు నాయెడఁ గరుణ లేదె.

మంత్రి—ఓరి తులువా! నీధర్మములతో మాకుఁ బనిలేదు.

చంద్ర—అటులైన మాయమ్మ నొకసారి చూచి రానిండు.

రాజు—ఛీ నిలువుము. నిన్ను విడుచువారము కాము

చంద్ర—(తనలో) అయ్యో! దైవమా! ఈయమకింకరులచేతిలోఁ జిక్కినాఁడ. వీరి నెంతబ్రతిమాలుకొనినను వ్యర్థమయ్యె నింక నన్ను రక్షించువా రెవ్వరు (ఆలోచించి)

చ. ఎవఁడు సృజించె నీజగతి నెవ్వఁడు పాలన సేయుచుండె నిం
కెవఁడు లయంబుఁ జేయు మఱియెవ్వఁడు కాలము దెల్పుచుండు నిం
కెవఁడు భవాబ్ధి ముంచి వెలయించును జీవుల నట్టి బ్రహ్మ నా
శవముఁడు కాక వేఱెకలఁడా? (ఆలోచించి) మఱి యేనును లేరు
[నాకిటన్.

కావున నావరాత్పరునే ప్రార్థించెదను (ప్రకాశముగా) అన్నలారా! అటులైన మృత్యువునోట బడుచున్న నిన్నొకసారి యనుగ్రహించి భగవంతునిఁ బ్రార్థనమును జేసికొననిండు.

రాజ—అటులే చేసికొనుము.

చంద్ర—

చ. సరసిజనాభ యాశ్రితవశంకర మానినిహృదాబ్జవాన భా
నురతకీర్తిసంకలితశోభితకౌస్తుభభూష దైత్యసం
హరణ ఖగేంద్రవాహనమయం బరుదెంచెను బ్రోవుమయ్య నీ
గురుకరుణారవిందములె కొల్చుచునుంటిఁ గదేర మాధవా.

[అంతట దెరలో నశరీరవాణి]

ఓచంద్రకాంతా! నీభక్తికి మెచ్చితి. నింతటినుండి నావరప్రభావంబున మహాబలసంపన్నుండవై దుష్టశిక్షణశిష్టరక్షణములు చేయుచుఁ గీర్తికా

ముఁడవై ప్రబలుఁడవుగాత. దివ్యాయుధశాస్త్రములును వానియంతట నవియే నీకుఁ బ్రసన్నములగును. శంఖఖడ్గబాణబాణాసనముల గొని యీ దుష్టులఁ గీటడంగించుము. (పైనుండి ఆయుధములు పడును.)

చంద్రి—అహా! నదీ మహాభాగ్య మేమందును (ఆయుధములకు నమస్కరించి గైకొని) పరమేశ్వరుఁడు కరుణాళుండై వరం బొసంగినాఁడు. వీనిని స్పృశింపఁగనే నాకధికబలధైర్యము లొదవుచున్నవి. ఇంక నాకెందును కొఱంత లేదు (ప్రకాశముగా) ఓ రోరి దుష్టులారా! పవిత్రతామానసభంగకారకులారా! ఓ బాలహంతకులారా! ఇప్పు డెందుపోయెదరు?

ఉ. దండిగ మత్పితాశివిబుధప్రకరంబుల మెచ్చ మిమ్ము నా
చండతరప్రథాగ్నిశిఖసత్ప్రథ మెల్లను నిండఁ ద్వద్భుజా
దండముల స్థిరంబు నతిదారుణవృత్తిఁ జరించుచుండి నే
ఖండనఁ జేసి సాధులకుఁ గల్గఁ జేయుదు సౌఖ్య మిత్తఱిన్.

రాజకు—ఓ మంత్రికుమారా! తొండముదిరి యూసరవెల్లియైన ట్లల భీరువు భీమబలుఁడైనవాఁడు.

మంత్రి—అంతమాత్రమునకె భయపడెద వేల?

చంద్రి—ఓ దుష్టులారా! మీకు భయమేల? మిమ్ములఁ జంపి భూమి నిష్కంటకముగఁ జేసెదను.

రాజ—మంత్రికుమారా! మన మొకవేళ యితనిని విడిచినను ఇతఁడుమాత్రము మనలఁ బ్రాణములతో విడువఁడు. భగవత్కృపాపూర్ణుఁడైన యీతని కేది దుస్సాధ్యము? కావున మన మోపినంతవఱ కితనితోఁ బోరవలయును.

మంత్రి—ఓ! నిస్సంశయముగ యుద్ధము జేసి వీనితని నోడ్చెదఁ జూతము.

చంద్ర—ఓ శాత్రగుణోపేతులారా! మీదురాలోచనములు నేఁటితోసరి. మిమ్ముల నాహుతికి బలి యిచ్చెదను.

రాజ—ఓరీ! యూరకున్నకొలఁది మీఱుచున్నావు.

గీ. మిక్కుటమవలె మాటిమాటికి మిడిసిపడకు
మిదిగొ నాహుతిపాల్ చేసి మదమణంతు
బయలపల్కుల కింత గర్వంబదేల ?
ఇల్లలికినంత బాడుగఁ యెట్టు లగును ?

చంద్ర—ఓ స్వప్రాణభంగహేతుభూతులారా! ఓక్రూరులారా!

చ. ఖలులై నన్ను వధించి మజ్జనని వీఁకఁ బట్టఁగా గోరు మీ
తలపుల్ నేఁడి దెపండె సాధుజనసంతాపంబు మీపట్ల ని
ష్ఫలమె! దుష్టచరిత్రులార! నిజవంశచ్ఛేదులారా గతా
సులరై యీశరకాంతఁ గూడి సుఖముల్ సొంపొందఁగాఁ బొందుఁడీ

మంత్రి—ఓరీ డింభకా! నీయాటోపమిక చాలింపుము.

క. పటపట పేలఁగ బోకుము
దిటముగ యుద్ధమున నిల్వ ధీరత మెఱయన్
బటుబాణానలమునఁ గా
ల్చుట సిద్ధము నిన్ను నిపుడె చూచుచునుండన్.

చంద్ర—ఓ నిజాన్వయకాననకుఠారులారా !

చ. విలయవలాహకోద్భవవిభీషణనిస్వనముల్ చెలంగఁగా
జలనుదుదగ్రతన్ ప్రిథల సత్పథమెల్లను గప్పరీతి భూ
తలమదృవన్ శరాగ్నిశిఖవర్గులఁ జేసెనఁ బోర నిల్వ మా
ఖలుఁడ! వృథాప్రలాపములఁ గర్వముఁ జెందుట వీరకృత్యమే?

రాజ—ఓరీ! నీవ నిన్ను మెచ్చుకొనుట యుక్తము కాదు.

గీ. బీరములు పల్కఁ బోలిన బిరుదు కాదు
చేయఁజాలినపనియెల్లఁ జేసి చూపు

టుచితమా గాని స్వార్థంపుటుక్తులేల?
నిలువుము కుట్ర! చేతితో నలిపివైతు.

చంద్ర - ఓవాచాటలారా!

మ. బాలురఁజంపుటో? యితరభామలఁ బట్టుటో? చోరకృత్యముల్
చాలఁగఁ జేయుటో? విబుధసంతతిదూరుటో? యంచు ధైర్యవా
చాలతఁ జూపఁగాని యది శౌర్యమె? భీకరశత్రుజాలమా
భీలముగా మెయిన్ బొదువ నీరత నిల్చినవాఁడె శూరుఁడౌ.

మంత్రి—నిజము నిజము కాని యుద్ధమున నీ కిసుమంతయు దెలియదు సుమా.

గీ. కందుకవుఁ గేళి కాదిది శిత బాణ
పాతములు మేను తూట్లు బడు నిజముగ
వాని రుచిఁ జూడకయె వృథా వదరుచుంటి
విదిగొ చూపింతుఁ దనిఁ జూడు మిపుడె వాని.

చంద్ర—ఓదుష్టులారా! ఇట్లైన మీ శిలీముఖంబుల రుచిఁ జూపంతురుగాని రండు (కత్తి ఝళిపించి)

క. ఖలులారా! మిమ్ముఁ బొరిగొని
యిలభారముఁ మాన్పుటకు నహీన ముదమునన్
జెలఁగుచు నిహేతియు నీ
కలనికిఁ బాల్పడుమటంచుఁ గ్రక్కున గదలెన్.

ఓమూర్ఖులారా! నేవిడచినను నాశస్త్రము మాత్రము మిమ్ముల విడచునది కాదు. ఓశస్త్రవీరతంతమా!

గీ. ఖడ్గమా దుష్టరక్తావగాహనమున
కోర్వలే దని రోజించు చుంటిగాని
వేడుకా దిదె చూడుము ఘోరమైన
బవమున వీరితలలను భువిని గూల్తు.

రాజ—ఓరీ! పలుపోక లేలపోయెదవురి యుద్ధమున నిలువుము.

చంద్ర—ఓరీ! సమర మొనర్చుటకు నృత్యశూన్యంబైన యీ నిర్మలతలంబున కరగుదము రమ్ము.

రాజ—అటులే రమ్ము.

మంత్రి—రాకుమారా! ఈతఁడు నన్ను జంపినపిమ్మటగాని మీరు యుద్ధ మొనర్చుట కావున నీవిట నిలచి మా యుద్ధనిపుణతను జక్కఁగఁ గనుచుందుము.

రాజ—జటులైన గానీఁడు.

చంద్ర & మంత్రి – (నిష్క్రమింతురు.)

రాజకీ—అబ్బబ్బా! యేమియీతనిప్రతాపము! సమరారంభమున నే మామంత్రిసూనుని – అయ్యో సంహరించినాఁడు. నా చెలికాఁడు పోయినపిమ్మట నేనేనా యీతుచ్ఛపుప్రాణముల కాశించి బ్రతుకువాఁడను. (నిష్క్రమించును.)

చంద్ర—(ప్రవేశించి) శివశివా! వీరిద్దరు మదీయఖడ్గమునకు బలియయినారు. అహా! జారత్వమునకుఁ బోవువారి పాట్లివియేకదా!

[తెరలో]

హా రాకుమారా! హా సుగుణైకనిధీ! ఆదుష్టులచే నెంత బాధఁ జెందుచుంటివో కదా!

చంద్రి—ఈ యార్తవము మాతల్లిదిగాఁ దోఁచుచున్నయది ఒకవేళ నన్నన్వేషించుచు నీవనములకు వచ్చెనని తలంచెదను. నేనామెను దెలిసికొని యామెయూరట మాన్పెదను.

(యొకచెట్టుచాటునకుఁ బోవును.)

రత్న—(ప్రవేశించి) హా! నవమోహనాకారా! ఎన్నిచోట్ల వెతకినను నీపొడగానరాకున్నది. నేనేమిచేయుదు నెందుబోదును.

గీ. క్రూరబుద్ధులు నిను బట్టి ఘోరమైన
యాతనికిని దోచుకొనిపోయి హత మొనర్ప
బూన కారణ మేలొకో పూర్ణచంద్ర
వదన! వారల కేమిచే టొదవె నకట!

(మఱియొక చెట్టుచాటునకుఁ బోవును)

చంద్రి (భూమిపైఁ జూచి) ఆమె మాయమ్మ పదచిహ్నము లగపడుచున్నవి ఆమె రోదనము వినవచ్చుటయే గాని వృక్షముల సందున నామె దర్శన మింకను లభింపకున్నది.

గీ. నన్ను రోయఁగ బూని నీ వెన్నరాని
బన్నముల వడుచుంటివే వనములందు
నన్నుఁ జెనఁగఁ గోరి వనంబులకును
దెచ్చినారని నీ కేను తెలిపి రాకొ!

హా! జననీ! మదర్థసకలకష్టభాజీ! (చెట్టుచాటునకుఁ బోవును.)

రత్న — అక్కటా! ఎంత వెదకినను కానరాకున్నవాఁడు అల్లదె యాచెట్టుపైని రెండు మృతకళేబరము లగపడుచున్నవి. వారి మరణమునకుఁ గారణ మగపడదు. ఒకవేళ వీరే మా రాజసుతుఁ జంప యత్నించినవారు కారుకద! వీరిదౌర్జన్యమునకు సహింపక యొకరో మహానుభావులు వీరిని సంహరించియుండనోపు. అతఁడు నాకంట బడు వఱకు నాహృదయము తామరపాకులోని నీటిబిందువువలె తత్తరించుచున్నది. ఓ ప్రాణదాతా!

ఆ. ఓ మహానుభావ! యో పుణ్యపూరుష!
శత్రుయుగము మాపి చంద్రకాంతుఁ
గాచి వాని నాదుకనులకుఁ జూప విం
కెట్లు సైతుఁ బ్రోవుమీ! కృపాళు.

హా! రాజకేసరికిశోరమా! నీయుల్లాసరూప మొకసారి నాకుఁ జూపి నాపరితాపమును దొలంగింపవా! (వేఱొకచోటునకుఁ బోవును.)

చంద్రి (ప్రవేశించి) హాతల్లీ ! నీకంఠరవము వినవచ్చుటయే కాని నీదర్శనము లభించుటలేదు. నాకొఱకై యెన్నికష్టములు పడుచుంటివో కదా !

ఉ. కంటికి రెప్పవోలె నను గాచుచునుండి సతంబు నేను రా
కుంటకుఁ గారణం బెఱిఁగి యోర్వఁగఁజాలక నన్ను రోయఁగా
నొంటిమెయిన్ భయాటవుల నోడక యేగు మదీయమాత మీ
కంటను బడ్డచోఁ జెపుడు కాననవృక్షములార కూర్మిచే.

అయ్యో ! ఈవృక్షములలో నొకటియు మాటలాడదయ్యె. అల్లదె యాచాయ నొకకోకిల కో, యనుచున్నది. ఓకోకిలా ! నీ వెవఁడ వని యా యడుగుచున్నావు? నేను చంద్రికాంతుఁడను.

క. పరభృతమా ! ఈవనములఁ
దిరిగెడు నామాతవార్త తెలిసినచో నన్
గరుణించి చెప్పి పోవుము
గురుకీర్తిని భూమిలోనఁ గోరకెదుసుమ్మీ.

ఇదియును మాటలాడదయ్యె

సీ. సతతంబు ననుఁబ్రోచు జనని మీకన్నులఁ
బడినఁ జెప్పుఁడు చక్రవాకములార
ప్రేమచేతను నన్నుఁ బెంచిన మాయమ్మఁ
గానరే యోసహకారలార
నిముసంబు ననుఁ బాయనేరని నామాతఁ
దిలకింపరే తిలకలతలార
వేళ కన్నముఁ బెట్టి లాలించు మాయమ్మఁ
జూడరే బర్హిణశుకములార
మజ్జనని నన్నుఁ గూర్పుఁడో మావులార
కరుణఁ జూడుఁడు వన్నశోకంబులార

జాగు సేయక పోవుడో జాములార
వగను సాధింపఁ దగునె యాయగములార.

హా మాతా! (అని మూర్ఛిల్లును.)

రత్న — హా! రాజకేసరికిశోరమా! హా ప్రాణనాయకా! నీ వెప్పుడో నవవయస్కుండవై నా మోహముఁ దీర్చెద వని పేరాశచే నున్న నా యాశాలతికను ద్రెంచివేయఁబూని నాకుఁ దర్శన మీయకుంటివా? ఆదుర్మార్గులనుండి రక్షింపఁబడుటయు నాకు గనంబడకుండుటయు సంతోషఖేదంబులు రెండును గలుగఁజేయుచున్నవి.

గీ. ఒక్కవైపు నీళ్ళు మఱొక్కవైపుఁ
బాలు కల్గిన చెక్కులు పరిఢవిల్ల
ముక్కుపచ్చలె యారని చక్కనయ్య
నిన్నుఁ బ్రోచిన సద్గుణనిధి యెవండో?

హా శారదచంద్రసమానవదన చంద్రకాంతా! నీకా రాకుమారులతో వైరమేల కలిగె. హా మాలదైవమా! నన్నిఁక గష్టసముద్రమునుండి తొలఁగింపవు కాఁబోలును.

సీ. చిన్నమోమున నవ్వు చెంగలించెడువానిఁ
బొడఁగానరే మీరు పొన్నలార
కురుచలై యాడుముంగురులు కల్గిన నాదు
పతినిఁ గానరే ద్విరేఫంబులార
ఆజానుబాహు నాయరవిందనేత్రుని
వీక్షించినారె యోషధులార
చక్కనౌ నడకచేఁ జరియించు నాభర్తఁ
గానరే యోకనకంబులార
నామనోహరుఁ గానరే వేములార
నాపతినిఁ జూప రారె కలాపులార

సదయులై నను(బోషించి రే బాబులార
చలముఁ బూనఁగ నేలొకో వెలఁగలార.

(నడచుచుండఁ జంద్రకాంతుఁడు కాళ్లకుఁ దాకఁగాఁ జూచి) ఆహా యేమిది : నామనోనిధి యేలొకో పడియున్నవాఁడు? రాజకుమారా (లేపి యెత్తుకొనును.)

చంద్రి—హా ప్రియా ! (కట్టిగఁ గౌఁగిలించుకొనును)

రత్న—(తనలో) ఆహా ! ఏమి నాభాగ్యము. (పైకి) రాజకుమారా ! ఆదుర్మార్గులనుండి నిన్ను రక్షించినవా రెవ్వరు ?

చంద్ర—నన్ను భగవంతుఁడే రక్షించినాఁడు

రత్న—వారితో నీకు వైరమునకు గారణమేమి ?

చంద్రి—నీవే —

రత్న—అక్కటా ! తెలిసినది. ఎంతటిదుర్మార్గులో కదా పతివ్రతామానభంగమునకే కాక బాలహత్యకుఁగూడ సిద్ధపడినారు గా ! తరువాత వారలను నీ వెట్లు సంహరింపఁ గలిగితివి.

చంద్ర—ఆదుష్టులు నన్నుఁ జంపెద మని చెప్పఁగా నేనంతో బ్రతిమాలితిని. వారు వినకున్నంతలో నేను భగవంతునిఁ బ్రార్థింపఁ బ్రసన్నుండై యీయస్త్రశస్త్రముల నొసంగి వీరిని సంహరింపుమని యశరీరవాగ్రూపముతోఁ జెప్ప నే నట్లొనర్చితిని.

రత్న—ఆహా ! ఏమి నాభాగ్యము ! నేనిప్పటికి గదా సనాథనైతిని ప్రతాపవంతా ! మన్మథకాంతా ! చంద్రకాంతా ! పరనారుల మానభంగము సేయువారిట్లు చావంబడుదురని లోకమిపుడు స్పష్టముగఁ దెలిసికొనఁగలదు.

గీ. వారలను నీవు చంపినవార్త తెలిసి
మాగ్రహమ్మున భూపతి యూకొనమున

గాపాటించుచునా దేహము యీయమ్మకే మనసుఁ
దగ దిచటఁ బాసి వేగ బోవఁగవలయును.

చంద్రి—(తనలో) రామాయణ కథంతయు విని రామునకు సీత యేమి కావలయు ననునటుల సర్వము వినియు నింతకు బేలతనమునే వహించుచున్నది. ఓభీరురాలా!

ఉ. పురిపాలకుం డనఁగ నెంత నిలింపవిరోధు లెల్లరున్
గోపవిఘూర్ణనేత్రు లయి కే గొబ్బున వచ్చినఁగాని నీకచే
భూపతు లెల్ల నొక్కుమ్మడిఁ జోరున కాయితు లైన హేతిచేఁ
బావన వారిప్రాణముల వారక నే త్రుటిలోన నమ్మరో!

రత్న—కాంతుఁడా! నీవంతటివాఁడవే యగుదువు. నాయదృష్టపుఁదినములు వచ్చినవిగాని నాపేరు మఱచితివిగా?

చంద్ర—అమ్మా! కాదు కాదు ప్రియా! యనుమాట జ్ఞప్తియున్నదికాని నన్ను కాంతుఁడా యని పిలిచెదవేల?

రత్న—నీవు నాకుఁ గాంతుఁడవు కనుక.

చంద్ర—కాదుకాదు! అటులు క్లుప్తముఁ జేసిన నర్థమిచ్చును కావున చంద్రికాంతుఁడా యని పిలువుము.

రత్న—ఆయర్థ మేదో చెప్పుము.

చంద్ర—అనగా భర్తకుఁగూడ నర్థమిచ్చును.

రత్న—కావుననే నేనటుల పిలుచుచుంటిని.

చంద్ర—ఎందువల్లను?

రత్న—భర్తవౌటచేతను.

చంద్ర—భర్తను!

రత్న—ఆ, అవును.

చంద్ర—(తనలో) ఏమిది! ఇది నాకుఁ దల్లి యగునని యెంచితినిగాని వేఱుగాఁ దలంపలేదు, నన్నుఁ బ్రియా యనిపిలుచుచున్నది యీ తల్లి

యుఁ బ్రియుఁడను కావున నటుల పిలిపించుకొనుచున్న దని యూహించితిని. ఆహా! ఈకులట నన్నుఁ జిన్నతనంబునుండియుఁ బెంచి నాకు వ్వన మంకురింపఁగనే నన్ను మోహించి పతిగాఁ జేసికొనుతలంపునఁ గాఁబోలును ఇటులఁ బిలిపించుకొనుచున్నది. ఓయువిశేకినీ! పాపిష్ఠురాలా! నీ వెంతకై నదగుదువు

గీ. చిన్నతనమునుండియు నన్నుఁ బెంచి
జవ్వనుఁడనైన ననుఁజూచి క్రొవ్వుపట్టి
సుతుఁడు వీఁడని యెంచక మతిచలింపఁ
గలయఁ జూచితే నను దుష్టకఠినహృదయ!

ఓసీ! ఛండాలురాల! నాచేతఁ బ్రియా యని పిలిపించుకొనుచున్న నీనాలుక వేయిచీలికలుగాఁ జేసెదఁ జూడుము.

రత్న—రాకుమారా! శాంతింపుము.

చంద్ర—ఓహో! దీనిని సతిగాఁ జేసికొనుటకుఁ గాఁబోలును నేను శాంతివహించుట.

ఉ. నందనుఁడైన దండ్రి యయిన న్నిజసోదరుఁడైనఁ గంటికిన్
సుందరు లట్లు కన్పడిన సొక్కుచునుందురు దుష్టకామినీ
బృందము లాత్మలో విరహవేదన కోరువలేక యక్కటా
నిందకు భీతిలేక కడునీతులఁ బల్కుచునుందు రెంతయున్.

ఓసీ జారిణీ! నీపట్ల నాకు శాంతమేల యొదవవలెను? అయినను కారణము చెప్పుము.

రత్న—ఆ! కారణమున్నదీపత్రికనుజూడుఁడు (పత్రికనిచ్చును)

చంద్ర—(చదివి చూచుకొని) ఓసీ! పాపీ! నే నీపత్రికనునమ్మి నీకుఁ బతినయ్యెద ననుకొంటివా? కాను కాను. నీవంటిమాయలమారు లీపత్రికను గల్పించు టెంతపని? ఓసీ!

గీ. నీవు సత్కులమునఁ బుట్టినావొ లేదొ
యిట్టిపలుకులు పలికెద వేమి పరువు
నాశరాసికి నిను బలి యిచ్చువాఁడ
నిదిగొ యుపహితవై యుండు మిపుడె నీవు

(అని కత్తి నెత్తి) ఓసీ పుత్రికునిఁ బతిగాఁ గోరిన నిన్నీకత్తికి బలియిచ్చువాఁడను. (సరకబోవును)

రత్న — రాజకుమారా! శాంతింపుము. శాంతింపుము. కారణమాయక త్వరపడెద వేల?

చంద్రి — నీవాడుదానవు కావా? కారణమున కేమి? యేదో యొకయల్లిక నల్లి సమర్థించెదవు. అదేదో చూచెదను వేగఁగారణము చెప్పుము.

రత్న - ఇది భగవంతుఁ డల్లినయల్లికగాని నేనల్లినది గాదు. ఈపత్రికయు నీశ్వరప్రేరితమే. నాదురదృష్టవశమున నిదిమిథ్యయని మీకుఁ దోచుచున్నది. కాని యీపత్రిక సత్యమైనది. నేను పామరజనంబురీతి పాపకార్యముల కొడిఁగట్టుదానను కాను. నామాట విశ్వసించి నన్నేలుకొనుము.

చంద్రి — ఛీ! పశువా! దూరముననుండుము నిన్నిప్పుడే వధించి లోకమునకు నీతిప్రదర్శనముఁ జేసెదను ఓజీవకోటులారా! చూచితిరి గదా! ఈకాముకురాలిని ఇట్టిమాయలమాటలవలలోఁ బడి ఘోరనరకములపాలు పడకుఁడు. ఇప్పుడే మీమీ జ్ఞానశక్తుల నుపయోగించు సమయము. ఎట్టినీతిబాహ్యమైన సంభాషణచేసినదో వింటిరి గదా? నిజముగఁ దల్లియనుకొంటినిగాని కులట యనుకొనలేదు. ఇట్టిది నాకు సతియఁట! దీనికి నేను భర్తనఁట! అహాహా! ఎట్టిదారుణము! ఎట్టిభయంకరము. ఈనుడులు మీకర్ణములగుండ లోనికిఁబ్రవేశించి మీహృదయ

ముల బగుల్చుటలేదా! మీమామకులను మంటబెట్టుటలేదా! మీ రేల యుపేక్షించుచున్నారు? కాదు! కాదు. నేనే దీనిని వధించి లోకమును నిర్దుష్టముగాఁ జేసెదను. (ఖడ్గము నెత్తి జుట్టు పట్టుకొనుచున్నాఁడు.)

రత్న — హా! శంకరా! భవదీయకృత్యమంతయు నన్నుఁ బొరిగొనుటకేనా? ఓ రాకుమారా! ఆ దుష్మంతుఁడా! నీవు నన్ను నన్నుక నన్నుఁ జంపఁ జూచుచున్నను నీయొక్క నీతిమార్గమునకు మిక్కిలి సంతోషించుచున్నదానను. పడఁతుక న్యాయముననో యన్యాయముననో పతులచేతఁ జచ్చుచున్నపుడు ధన్యలే యగుదురు. ఈతుచ్ఛములైన ప్రాణము లెప్పుడు పోయినను పోఁగలవుకాని యీపాపిష్టిరాలు పుత్రికనిసంసర్గముఁ గోరి నాతఁడలిగి చంపినాఁడను నపయశము నాకుఁ జుట్టుకొనకుండ నా సర్వేశ్వరుం డనుగ్రహించి నిజముఁ దెలిపినచో నా యట్టిపుణ్యవతి లేదని గర్వపడెదను. అదిగాక దూరదృష్టిలేక నిజమరయకుండ నా ప్రాణేశ్వరున కీ స్త్రీహత్యాదోషము వచ్చునని కుందుచున్నదాన. ఓ దీనదయాపర! దీనికంతకు నీవే కారణభూతుఁడవు. ఎట్టులైన నా పతికి నమ్మకముఁ బుట్టించి నన్నేలుకొనఁ బ్రార్థించుచున్నదాన.

చంద్రి (తనలో) అబ్బా! ఎట్టివి వేశవంతురాలుగా మాటలాడుచున్నదో! ఎట్టులైన నీ విషయమున స్త్రీలమాటల నమ్మరాదు. (పైకి) ఓసీ స్వైరవిహారిణీ! నీస్మరంగనీతులు నేనెఱుంగుదును. ఇఁక వృథా కల్పనలఁ జేయుక యిట్టిదుర్గుణము లెన్నఁ డుదయింపకుండ నొకసారి భగవంతునిఁ బ్రార్థించుకొనుము వేగ కానిమ్ము.

రత్న — శివశివా! ఇట్టిచరిత్ర మెక్కడను లేదు. నాకీవిధముగఁ జావు వ్రాసియున్నది కాఁబోలును. హా పరమేశ్వరా! హా జగద్రక్షకా! నీవు మామామగారు చంద్రమోదమహారాజునకు వరం బొసంగినందులకు ఫలము నన్నుఁ జంపుటకని తోఁచుచున్నది. ఈచరిత్రము నెఱుంగక నన్నుఁ జంపదలఁచిన నీపతివ్రతాదిని కాపాడి నన్ను రక్షింపుము.

[ఆకాశమున]

ఓ చంద్రికాంతుఁడా! శాంతింపుము! శాంతింపుము! ఇది శంకరమహిమయగుటచేఁ బసిబాలకుఁడవైన నీకీమెలనాగను బెండ్లి చేసినమాట యథార్థము ఈలేమ పార్వతీయంశమునఁ బుట్టిన మహామాత. నీవీశ్వరాంశోద్భవుఁడవు ఇద్దఱకుఁ గొండొక కారణమున భువి నవతరించుట గలిగినది. కావున నీవీమె నీయర్ధాంగిఁ జేపట్టి సుఖంబున నుండుము. సాహసింపకుము

చంద్రి — మహాత్మా! ధన్యోస్మి. ఆహాహా! ఏమి నా భాగ్యము. నేను మంగళమతినై పరమేశ్వరి నిష్కారణముగఁ జంపుకొందునే! (పైకి) ఓ ప్రాణేశ్వరీ! ఎఱుఁగక చేసిన నాతప్పు మన్నింపుము (అని మ్రొక్కఁబోవును)

రత్నా — (కోపించినదై మును ముందికిఁ బోఁబోవును.)

చంద్రి — ఓహో! నాప్రియకుఁ గోపము వచ్చినది కాఁబోలును! చెలీ నేను నీకు దాసుఁడను. ప్రసన్నవు కమ్ము?

రత్నా — ఓయీ! దూరమున నిలిచి మాటలాడుము.

చ. కులటను నేను పాపమొనగూర్చు నా యెడఁ జెల్మిఁ జేయనా
వలసెఁ దొలఁగు మోయి నరపాలకుమారక! నన్ను నీవు నీ
చెలియని చెప్పుకొన్నఁ గనుసిగ్గగుఁ గావున నన్నుఁ జంపి భూ
తలమును బక్కఁ జేయుఁదగుఁ దాల్పుము ఖడ్గము వేగ వీరుఁడా.

చంద్రి — ప్రేయసీ! ఇంతవఱకు నే నెఱింగి చేసినది కాదు నన్ను మన్నింపుము. అది కాక నేను నీకోపమునకుఁ దగనుసుమీ!

ఉ. కోపముచేతఁ గన్బొమలు కుంచితభావములొప్పఁ గాంచి, భూ
చాపుఁడు మారుఁడౌట నదె సందుగఁ గైకొని వాడిచూపుల
తూపులఁ గూర్చి నాతి నావు తూటులు ప్రోవగఁ జేయునందుచే
నోవఁగఁజాల కోపమున కోతరలాడి యనుగ్రహింపవే.

రత్న—ఓచంద్రకాంతా! నీయనుగ్రహమునకు నేనుదగినదానను కాను.

ఉ, మాయలమారికాంతను సుమా! చెడిపోయెను చింత రాకుమీ
వేయ ఖిలాంగనామణుల నెల్లఁ జూపి యసత్య మిద్ధరన్
బాయఁగఁజేయ వ్రాయి మగవారలుమాత్రమె యూడు వారిదౌ
యాయువుకూడఁ బోసికొని హాయిగనుండుఁడు సత్యవంతులై.

చంద్ర—ప్రాణేశ్వరీ! నాయపరాధము నీవే మన్నింపకున్న నింకెవరు మన్నింతురు?

చ. నిజ మెఱుగంగఁ గోంతరుణీ యటువాదముఁ జేసినాఁడ నీ
గజిబిజి యేల కాంచనము కర్షణచేఁ గదె వన్నె గాంచు నీ
భజనమె కాని నీపతికిఁ బ్రాణపదం బిఁక వేఱె యున్నదే
రజనికరాస్య! మించిన విరాళికి నోర్వఁగఁ జాలఁ బ్రోవవే

రత్న—ఔనౌను! మగవారలసంగతి నేనెరుంగపోలేదు

మ. తమకార్యమ్మగునంతకున్ సతులచిత్తంబుల్ కలంగింపఁగా
సదభిప్రాయము లైనపల్కుల నుపన్యాసంబు గావించి సం
భ్రమముల్ బుట్టఁగఁజేసి వారల సుహృద్భావంబుగన్నంత, ప్రే
మము లేశమ్మును దోఁప దట్టిపురుషమ్ముల్యందు విశ్వాసివే?

కావున మగవారల నమ్మరాదు నీమార్గమున నీవు పొమ్ము.

చంద్ర—చెలీ! నీవుకాక నామార్గమును లేదు.

సీ. సదనుగ్రహమునఁ బ్రసన్నవు కాగదే
రమణీలలామ యోరత్నమాల

రత్న—మైపూతకూర్మి నీపగిదిఁజూపినయంత
సాగునా సఖ్యంబు చంద్రకాంత!

చంద్ర—నీవె సత్యముగ నాజీవయాత్రవు ప్రాణ
నాయకీ యేలవే నళిననేత్రి!

రత్న—జారిణీకాంతల సఖ్యంబు దూష్యంబు
పనియేల నాచెల్మి ప్రాణనాథ!

చంద్ర—నీకృపావీక్షణపుకల్మి లేక యెటులు
జీవనము సేయువాఁడ రాజీవగంధి!

రత్న—ఓమనోహర! యతులమహోత్సవముగ
నేలుకొను మోయి వేగ నేలాలఁబాల.

(ఇద్దరుకై దండలు పట్టుకొనెదరు)

చంద్ర—ప్రేయసీ! పండ్రెండు రోజులప్రాయము నుండియుఁ బెంచి పెద్దవానిగాఁ జేసి తుదకు నీశ్వరవరప్రసాదిగాఁ జేసిన నీకు నే నేమి యీయఁగలను? అందులకు ప్రతిగా నొకముద్దు పెట్టుకొనెదను (అటులు చేయును.)

రత్న—ప్రాణేశ్వరా! నాకదియె పదివేలు. నావ్రతాంకురము నేటికిగదా— ఫలించినది!

చంద్రి—ప్రియురాలా! ఇఁక మన మీయరణ్యమున నుండనేల? మీతండ్రి తల్లిని జూచుటకు నామనం బుత్సహించుచున్నది పోవుదము.

రత్న—నాథా! అటులే పోవుదము.

(అంతటఁ జంద్రచూడుఁడు మారువేషముఁ బ్రవేశించును)

చంద్రచూ—ఈయరణ్యములో సైతము జనులకలకలము విన వచ్చుచున్నది. దొంగతనముఁ జేసినవానిఁ బ్రతియంశమును భయ కారణమేయయినటులు ఎక్కడ నేధ్వని వినబడినను సింహకేతుని భటులను భయము దోఁచుచున్నది.

చ. సమరమునందు శాత్రవుల సాయకలేశములెల్ల మేనిలో
నిడిమి ఖరేఖ ల్మనుచు నెంతయు బాధ యొనర్పఁ దానిచే
నమితవుఁ గష్టమొంది భయమైన గవాక్షమునుండిభూమికిఁ
ధుమికితిఁ బాటిపోవుటకుఁ దోవఁ జరింపఁగ నెల్లుదైవమా!

(ముందుచూచి) అహో! ఆకేళివనమ్మనే నడచుచున్నవారు వారియా పములు భయకారణములుగాఁ దోపకుండుటయేగాక అనురాగసూచకములుగాఁ బొడకట్టుచున్నవి.

చంద్రి—ప్రియసీ! నాకు మిక్కిలి దాహమగుచున్నది తృష దీర్చికొను మార్గము కానరాదు వేగరమ్ము. ముందేదయిన జలాశయము కనిపించవచ్చును.

రత్న—ప్రాణేశ్వరా! మీరాలసియున్నటులు నేనిదివరకే తెలిసికొంటి, నీయరణ్యంబున నుదక మెటులు దొరకునో కదా!

చంద్రి—మనోహరీ! ఆకేళినుండి పక్షులు గూయుచు వచ్చుచున్నవి. ఆప్రాంతమున సరోవరముండవలయును.

చంద్రచూడు — ఓహో! యీ మహావనారంభుఁ డెవఁడో నా హృదయమును జూరఁగొనుచున్నవాఁడు వీనిలక్షణము లుపలక్షింప నాభార్యలక్షణములు కొన్ని వీనియందుఁ గానవచ్చుచున్నవి. అక్కా! ఏమిది! నాకంతకంతకు! బ్రేమ మధికమగుచున్నది.

చంద్రి—(సమీపించి) అయ్యా! మీరెవ్వరో విరాగులవలెఁ గన్పించుచున్నారు. మీనారికేళపుఁజలకుండికలోని జలముఁ గొంచె మిచ్చి నాదాహశాంతిఁ జేయఁగలరా?

చంద్రచూ—ఆ! అటులే యిచ్చెదను (ఇచ్చును)

చంద్రకాం—(పుచ్చుకొని చాటునకేగి త్రాగి తిరిగియిచ్చును)

చంద్రచూ—(తనలో) అన్నా! నాపిల్లవాఁడు బ్రతికియుండిన నిప్పటికి యింతవాఁ డగునుకదా! నావంటినిర్భాగ్యున కట్టిపుత్రసంపద యెట్టులభించును! యీబాలునిపై నిష్కారణమేలయిట్టియవ్యాజ కరుణ పుట్టవలెను?

గీ. కారణములేక యితరులఁ గనినయంత
నే మది కఱఁగి నీరగు నే కటకట!

చంద్రకాంతునకుఁ గాక చంద్రికాంత
మణులు కఱఁగునే రవిబింబమహిమఁ గనిన.

ఓయి! నిన్నుఁ జూడఁగనే ముద్దగుచున్నది. ఒకసారి నా చెంతకు వచ్చెదవా?

చంద్రికాం—(సమీపించును)

చంద్రచూ—(కౌఁగిలించుకొని) ఆహా! ఏమి యీ పరిష్వంగ సౌఖ్యము!

చ. పలుచనిగంధలేపనము వారివిహార మొనర్చినట్టి యా
మలయపుదిన్నె తెమ్మెరలు మల్లెలు గొజ్జఁగినీటితుంపురుల్
సలలితచంద్రికాంతి ఘనసారముఁ జల్లనివంచు నెంతురీ
యిల నుతు కౌఁగిలింతలకు నెంతయుఁ జాలదటంచు నెంచెదన్.

అదియుఁగాక

గీ. బాలకుని స్పర్శచేతనె లీల నాదు
మేను పులకిత మయ్యె సౌఖ్యానఁ దగిలి
పట్టి చూచిన గంటక ఫలమురీతిఁ
గానుపించెడుఁ బరవశ మూనుచుంటి.

ఓయి! నీ వీవనంబునకు రాఁగతమేమి? ఆవచ్చు కాంత నీ కేమి కావలయును?

చంద్రికాం—అయ్యా! ఆమె నా ప్రేయసి విధివశంబున వనములం దిరుగుచున్నారము.

చంద్రచూ—వత్సా! ఆమె నీకంటె వయసున నధికురాలుగా గనుపట్టుచున్నదే.

చంద్రికాం—ఆ అదినిశ్చయమే. అందులకొక కారణముకలదు.

చంద్రచూ—(తనలో) అకటా! ఈమాటలు నన్నూరించుచున్నవి యితఁడు నాపుత్రుఁడును ఆమె నాకోడలు అనునాన నన్ను బా

ధించుచున్నది. హుం ఈవిర్యాఖ్యున కట్టిమహోత్సవము సంభవించునా? కాని కొన్నియంశములనుబట్టి యనుమానము కలుగుచున్నది. నాఁడు సింహకేతుఁడు నన్ను బంధీకృతునిఁ జేసినతరి రత్నమాల నీబాలునిఁ దోడ్కొని యసువుల కేగవని నన్నవలంభించినాఁడు. ఒక వేళ నాయదృష్టపురేఖ బయల్పడి వారింతవారు కాఁగూడదా! అల్లదే! యామెయు వచ్చుచున్నది.

రత్న—రాజపుత్రా! నీవాఁడోగిరరి కేల పోయితివి? రమ్ము రమ్ము!

చంద్రకాం—అయ్యా! నన్ను విడువుఁడు.

చంద్రచూ—(విడిచి) అక్కటా! ఈతనివియోగము నాకుమిగులఁ పరితాపకరమగుచున్నదే!

గీ. తమ్ముఁగొంచుఁ బోవదార మేఁగినగతి
బాలకుండు నన్ను వదలిపోవు
చును మదీయచిత్తమును గోసిచని సక్క-
టకట! ఈవియోగ మనుభవింప.

రత్న—ఓయీ చెలికాఁడా! జోగులనుసమ్మరాదు. అతనిచెంత కేలపోయితివి?

చంద్రకాం—వానికుండికజలమున దాహశాంతిఁ జేసికొంటిని. అతఁడును మిగుల గారవమున నేదేదియో సంభాషించుచుఁ దనలో నేదియో యనుకొనుచుఁ బరితపించుచున్నవాఁడు.

చంద్రచూ—అమ్మా! అతని దండింపకుము. నేనుమాయకాఁడనుకాను. నేనతనిని జూడఁగనె యధికానురాగముగలుగుటంజేసి కొంచెమాపి వేడుకపడుచుంటిని. నాయందించుక దయయుంచి మీయిరువురివృత్తాంతమును జెప్పఁగోరుచున్నాను.

రత్న — అయ్యా! మావనవాసక్లేశములకు మాకర్మమే కారణము. ఏమి చెప్పుదును.

చంద్రమా — అటుల చెప్పుట సరిగాదు మిమ్ములఁ జూడఁగనే నాకధికానురాగము కలిగినదాటచే మీవృత్తాంతముల నరయఁగోరితి.

రత్న — అయ్యా! ఏకారణమునకు లేక మాసంగతిని మీరేల కోరెదరు? ముందు మీయనుమానమును జెప్పుఁడు. పిమ్మట నేజెప్పెదను.

చంద్రమా — అమ్మా! మఱేమియు లేదు మున్ను సింహకేతుని పుత్రికయగు రత్నమాలఁ దనకుఁ బెండ్లిచేసిన బాలుని దోడ్కొని వనములకుఁ బోయెనని వినియుంటిని. కావున, వారే మీరను శంకచేత నడుగుచున్నాఁడను.

రత్న — అయ్యా! దాచనేల? మీవంటివారెఱుంగని దెద్దియును లేదు. మీరువచించిన నిర్భాగ్యురాలను నేనే.

చంద్రమా — (తనలో) ఓహృదయమా! త్వరపడకుము. ఇఁక నీకోరికసఫలమైనది (ప్రకాశముగ) అమ్మా! పన్నెండురోజుల ప్రాయము మునుండియు నీతనిం బెంచిపెద్దవానిగాఁ జేసిన నీసాధ్వీత్వమును నేనేమని పొగడుదును! అడవులలో నెన్నియిక్కట్టులఁ బడితివో కదా! అనుగ్రహించి యీతని నొకసారి కౌఁగలించుకొననిమ్ము. (కండ్ల నీరు పెట్టుకొనును.)

రత్న — అయ్యా! ఈతనిఁజూచి యింతవగచుటకేమికారణము?

చంద్రమా — అమ్మా! యీతని తండ్రి నాకు స్నేహితుఁడు. కావున వారియంశపు మొలకనుజూచి యానందపడుచున్నాను.

రత్న — వారిప్పుడు సుఖులై యున్నారా?

చంద్రమా — ఆ పేరునకుమాత్రము.

రత్న — ఏమి? అటులు పల్కుచున్నారు!

చంద్రచూ—నీ వరణ్యమునకుఁ బోయినవార్తవిని యత్తఁ తనయెడఁ జేసిన మోసమునకుఁ గినిసి మీతండ్రి వానిని చెఱయందు నుం చెను.

రత్న—అటకటా! ఇట్టి మాపవ వాఁకిఁ దటస్థించునని యే నెవరికిని దెలుపకుండ పశువులకు నిచ్చితిని. పాపము వారు సంతానము కనినందులకు ఫలము కారాగారనివాసము కాబోలును. విధివశము దాట నెవరికిరిము?

చంద్రకాం—ఏమి! సింహకేతుఁడు మాతండ్రిని చెఱయం దునిచెనా? విపత్సమయమున బుండఁగు చంద్రకాంతుఁడు వచ్చునని యెఱుంగఁడు కాబోలును. ప్రేయసీ! త్వరపడుము.

చంద్రచూ—నాయనా! నీ ధైర్యప్రతాపములు నాహృదయ మును జూఱఁగొనుచున్నవి (చేరఁదీసికొని) నాయనా! నీతండ్రి చెఱ నుండి విముక్తుఁడయ్యెను సుమా!

చంద్రకాం—ఏమి? వినుచబడెనా? ఇపు డిచ్చట నున్నవారో కదా!

చంద్రచూ—నాయనా! అట్టి జీవన్మృతుఁడను నేనే రయిరి తెఱుంగకుండఁగ నీమారువేషముతోఁ జరించుచున్నవాఁడను.

రత్న—అయ్యో! అటులైన నీపత్రిక నెవరువ్రాసిరో చెప్పఁడు.

చంద్రచూ—అమ్మా! నేనేవ్రాసి నాఁడీబాలకుని మెడయం దు కట్టితిని.

రత్న—రాజకుమారా! మీతండ్రిగారికి నమస్కరింపుము.

(ఇద్దరు నమస్కరింతురు.)

చంద్రచూ—(క్రమముగ) దీర్ఘాయుష్మతీభవ! దీర్ఘాయుష్మాన్ భవ (కుమారుని చేరఁదీసికొని) పుత్రగాత్ర పరిష్వంగసుఖము నేఁడు కదా! నీప్రాపువలనఁ గంటిని. ఓసాధ్వీమణీ!

గీ. కోలుపోయిననిధి నిచ్చి పాలనంబుఁ
జేసినట్టులు నీవు నాచిత్తమలరఁ
బుత్త్రిఁ దయచేసితివి నీదుపుణ్యచరిత
మును నుతింపఁగఁ దరమె శేషునకునైన.

రత్న—ఇది యంతయు మీపుణ్యవిశేషము.

చంద్రి—తండ్రిగారూ! మన మాసింహకేతుని జయించి మన రాజ్యమును మనము చేసుకొందము రండు, పోవుదము.

చంద్రచూ—వత్సా! వానిపరాక్రమమనతిక్రమ్యము. కావున, వానిఁ గెల్వఁ ద్వరపడవలను పడదు.

రత్న—ఆర్యా! మీపుత్త్రికకు భగవంతుఁడు సాక్షాత్కరించి వరం బొసంగినవాఁడు రిపులవలన నిసుమంతయు భయములేదు. రండు పోవుదము. ప్రథమమున సామోపాయము శ్రేష్ఠము.

చంద్రచూ—అన్నివిధములను నే నీకు ధన్యుఁడనే. రండు పోవుదము.

(నిష్క్రమింతురు.)

శ్రీ

చంద్రకాంత నాటకము.

అష్టమాంకము.

రంగము—సింహకేతుని సభాభవనము.

[సింహకేతుఁడును మంత్రియుఁ బ్రవేశింతురు.]

సింహ—అమాత్యశేఖరా! మన చెరసాలనుండి తప్పించుకొని పోయిన చంద్రచూడుని వార్త యిసుమంతయుఁ దెలియలేదుకదా!

మంత్రి—దేవా! మనము పంపిన చారులలోఁ గొందఱింకను రాలేదు వచ్చినవారు జాడ తెలియలేదని చెప్పినారు.

[సేవకుఁడు ప్రవేశించి]

సేవకు—దేవా! చంద్రచూడుం డొకనిని బురస్కరించుకొని సమరమునకు వచ్చినవాఁడు.

సింహ—ఓరీ! యుద్ధమునకే వచ్చెనా? తత్క్షణ మాదుష్టుఁ దోడ్కొనిరమ్ము.

సేవకు—చిత్తము (నిష్క్రమించును)

[అంతటఁ జంద్రచూడసింహకేతులు ప్రవేశింతురు.]

సింహ—ఓరోరీ! రాజకులకళంకా! ఓరి విగతలజ్జాప్రతాపకా! చెఱలోనుండి పలాయనుఁడవై సిగ్గులేక నాపేరోలగమునకు వచ్చుటకు నీకెట్లు మొగము సెల్లెనురా? ఇపుడెందుఁ బోయెదవు నిలువుము.

చంద్రచూ—ఓరీ! కాఱులఱవకుము. ఈతఁడు నాకుమారుఁడు, చంద్రకాంతుఁడు నీపుత్రికయు సుఖంబున నున్నయది. కావున వైరము నెఱపక మారాజ్యమును మాకిమ్ము.

సింహ—ఓసీ! వారిసుఖమునకు సంతసించినను నీవుచేసినమోసమునకు నిన్ను విడుచువాఁడను కాను.

చంద్రికా—ఏమీ! నేను హితుఁడను, మాతండ్రి యాహితుఁడునా! వివేకవంతుఁడవై మమ్ములఁ గారవించుకొనుఁడు. లేకయున్న నిఁక బంధుత్వమునకు దూరమె.

సింహ—ఓయీ! నీవకృతాస్త్రుఁడవు బాలుఁడవు. కావున నీవు దూరమున నుండుము.

చంద్రికా—అనలకణము చిన్నదైనను తీక్ష్ణమునకుఁ బెద్దది యొనుమీ!

సింహ—అట్లైన నాయనలకణ పరిభావము జూపుము.

చంద్రికా—ఓ! అందుల కేమి కొదువ!

చ. ప్రళయభవత్రినేత్రశిఖపర్విద్ధరాతల మెల్ల కాల్చిన
ట్టుల నిశితాశుగంబులఁ గడుంగడు సాంద్రము గాఁగ వేసి వ్యా
కుల మొనరింతు నీవురి నకుంఠితభీమపరాక్రమక్రియన్
బలిమియు బాలభావమును బాణముచుల్ గను మోరి దుర్మతీ.

సింహ—ఓరి దంభప్రలాపా! నీప్రతాపము నిన్నుఁ జూడగనే తెల్లమగుచున్నది.

ఉ. బాలురతోడ నాడుకొను బంతులు కావుర నస్త్రజాల మా
భీలముగా మెయిన్ బొదిని వెల్వడఁ జేయును రక్తధారలన్
బాలుర నీప్రతాపములఁ జయ్యనఁ బోవిడి కేలు మోడ్చుమీ
ఏల వృథాగ జచ్చెద విదే నినుఁ బ్రోచెదఁ గూర్మి బెంపునన్.

చంద్రికా—ఓరి దైత్యాన్వవాయభారభూతా!

ఉ. తారక లెల్ల నొక్కుమ్మగి ధర్మముఁ దప్పుచుఁ దుళ్లిపోయినన్
నీరధు లేడు నింకినను నీరజమిత్రుఁడు వేఁడిఁ బాసినన్

తాపసశ్రేష్ఠుఁడనైన ధైర్యము దూలుచుఁ జంద్రకాంతుఁ
తీరుగఁ గేల మోక్షునే? వధించును గాని విపత్సంతతికి
సింహా—ఓరీ!

గీ. పగలు బలియుండ నుచు మెచ్చవలయు నిచ్చఁ
గాని నీయంత మతులకుఁ బూనఁ దగదు
దాంభికుల పద్ధతులు గాని ధైర్యమతుల
మార్గములు కావు ప్రేలుటమాను మోరి.
చంద్రకాం—ఓరీ! నిశాటా అట్లు కాదు.

గీ. పొగడుకొనుటలు కాదుర మూర్ఖ లెపుడు
ధీరుల ప్రతాపగుణములు తెలియఁబడకఁ
దొడరి దుఃఖాంబునిధిఁ గూలఁ బడును రనుచు
దెలిపి బ్రతికింతు రరులను బలియు లెపుడు.

సింహా—అబ్బా! ఏమి నన్ను బ్రతికింపఁ దలంచితివిగా! నీపలుకులకుఁ గోపంబును నీప్రాయమునకుఁ గరుణయు వొడముచున్నది. నీతండ్రి చేసిన మోసమునకై సహింప నీవు తటస్థుండవై ప్రాణముల రక్షించుకొనుము.

చంద్రకా—ఓరీ! అది దుర్జనుఁడవగు నీపద్ధతిరా! స్వపరబలంబు నెఱింగి మా రాజ్యమును మాకిమ్ము. లేనిచో సమవర్తున కతిథి వయ్యెదవు.

సింహా—ఓహో! కరుణించినందులకా! ఇటు ప్రేలుచున్నాఁడవు.

గీ. అనల మాహార మగునని యతిముదమున
మంటలోఁ బడి మిడుతలు మ్రగ్గుకరణి
నల్పుఁడిగ నెంచినవు బోరియుంగఁ జూతు
నోరి! మీతండ్రి యేఁగుఁ గు నాయంతరంబు.

చంద్రచూ—ఓరీ! నీవధర్మయుద్ధమున నన్నుఁ బట్టుకొంటివి కాని ధర్మయుద్ధ మొనరించిన నీయంతర మప్పుడే యగపడును.

సింహ—ఓవకువా!

గీ. ఒకనికనులకుఁ జూపి మఱొక్కబాలు
నకును నాపుత్రికను పరిణయము సేయ
ధర్మమార్గమె నిన్ను యుద్ధమ్ములోన
పరిభవింప నధర్మమె పాపచిత్త.

చంద్రకాం—ఓరీనిశాటా! అది యంతయు సాంబునివరప్రభావమని యెఱుంగుము. అందువలన మాతండ్రిగారికి దోషంబులేదు.

సింహ—ఏమీ! నన్నిటుల మోసముఁ జేయుమని శంకరుండు మీకు వరమిచ్చెనుగా! అటులైన నాసాంబుఁడు హరపూరణమునకై మీయిరువురి కపాలములనుగూడఁ దెమ్మనినాతోఁ జెప్పియున్నాఁడు

చంద్రకాం—అటులైన గానిమ్ము.

ఉ. ముందుగ నీకపాలమును మోసముతోడను ద్రెంచి భర్గుఁడా
నందముఁ జెందఁ గంధరఘనంబుగ వ్రేలు కరోటికూలయం
దందము గాఁగ గ్రుచ్చెద రణావనిలో నియమంబు నిల్వమీ
కొందల మంది నీసుతులు గొల్లని యేడ్వఁగ నాథుఁ డీల్గఁ గన్

సింహ—ఓరిమూర్ఖా! ఏమని ప్రేలుచున్నాఁడవు?

శా. ఘోరంబైన మహాహవంపుచవి నీకుర్ జూపినంగాని యీ
బీరంబుల్ విడువంగఁబోవు శరసంఛేద్యంబు గావించి నీ
సారంబుర్ వెడలింతు ఖేచరులు చంచత్స్వాంతులై విచ్చియుం
పారర్ గోత్రము లెల్లనూగఁధర యల్లాడర్ భయావేశతర్.

చంద్రకాం—బాగుబాగు అటులఁ జేయకుంటివేని నీవు సింహకేతుఁడవు కావు. శ్వానకేతుఁడవు సుమీ!

ఉ. ప్రళయపయోధరంబును నభంబున జృంభము లౌచుజీవులన్
ఫెళఫెళ ఫెళ్ళుఫెళ్ళు మని భీషణావృత్తిన్ గర్జనధ్వనిన్
గళవళ మొందఁ జేసి యుదకంబుల ముంచెడిరీతి శింజినీ
గళితరవప్రయుక్తశితకాండపరంపరచేత ముంచెదన్.

సింహ — ఓరీ దంభప్రలాపా! నాసింహధ్వజమునకు నీవు మృగప్రాయుఁడవు సుమీ!

గీ. చాప మెత్తుటకైనను జాలవీవు
కాండసంధానవిధి యెట్లు కలుగు నీకు
బలుకువార లనేకులు గలరు భువిని
బలికి నంతయుఁ జేసెడువారు లేరు.

చంద్రికా — ఓరీ! లఘ్నుఁ! నీవలె వృథాబీరంబులు పలుకువాఁడను గాను. పలికినదెల్లఁ జేసితీరెదను చూడుము.

మ. దిశల న్నిండిన మంట లొప్పఁగ సుభ్రాంతిం జెంది సర్వామరుల్
కృశతన్ దాల్చియు నాగలోకనిలయుల్ లేమారు తీండింపవే
లశరంబుల్ జనియించినట్లు లయకాలంబో యనన్ దోఁచు బ్ర
హ్మశిరోనామకబాణకీలలను సంహారం బొనర్తున్ నినున్.

(సమంత్రకముగ నస్త్రమును బ్రయోగించును)

సింహ — ఆహా! ఏమి యీప్రభావము చూపులకుఁ జిన్నవాఁడైనను మహామంత్రములును అప్రతిహతాస్త్రములును ప్రయోగించుచున్నవాఁడే. ఆహా! తెలిసినది నాపుత్రిక కేవల మాదిశక్త్యవతారిక దా! ఆమె భర్తమాత్రము మానుషుఁడు కాకుండునా! ఓచంద్రకాంతా! నీవు జగదుత్పత్తిస్థితిలయకారణుండైన శివావతారుఁడ వని నే నిప్పటికిఁ దెలిసికొంటిని నీయస్త్రము నుపసంహరించి లోకమునను నన్ను నుద్ధరింపుము అల్లుఁడవైనను మహాత్ముఁడ వౌటచే నమస్కరించుచున్నాను. రక్షింపుము రక్షింపుము.

చంద్రికా—సింహకేతుమహారాజా! దేవునివలన నీవు రక్షింపఁబడినావు. లెమ్ము లెమ్ము (అస్త్రము నుపసంహరింపును)

చంద్రిచూ—అహా! యేమి నాయదృష్టము! కేవల పరమేశ్వరుఁడు నాకుఁ బుత్త్రికైనందులకు నే నానందసాగరమున నోలలాడుచున్నాను. బావగారూ! ఇంతకంటె మదృష్టవంతులమే!

సింహ—ఓయి మంత్రీ! వేగ మనపురోహితుని రావింపుము. నాయల్లునకు నుభయరాజ్యములకును బట్టాభిషేకము సేయుదము.

మంత్రి—అయ్యా! మీపుత్త్రిక రత్నమాలతో నాయన యిదే వచ్చుచున్నాఁడు.

[అంతట పురోహితుఁడును రత్నమాలయుఁ బ్రవేశింతురు]

రత్న—తండ్రీ! నమస్కారము.

సింహ—అమ్మా! సుమంగళీభవ! తల్లీ! యడవుల నన్నియిడుమలఁ బడినావా కటా!

రత్న—అవి దైవికములు వానికై వగవఁ బనిలేదు.

పురోహి—అయ్యా! యీసమయము జాగున కోర్చునది కాదు. చంద్రకాంతరత్నమాల లీభద్రాసనము నధిష్ఠింతురుగాక! (అంతటఁ వార లేవఁగా సింహాసనమునఁ గూర్చుందురు.)

సింహ—[కిరీటమును చంద్రకాంతుని శిరమున నుంచును.]

పురో

ఉ. స్వస్తి వసుంధరేశునకు శాతవిలోకనయుగ్మమాత్రవి
ధ్వస్తవిపక్షలోకునకు దాపకులావనుఁడైన వానికిన్
శస్తుఁ జంద్రకాంతునకు సాధ్వియనందగు రత్నమాలకున్
నిస్తులకాంతిపూర్ణులకు నిత్యము శంకరుఁ డిచ్చి యేలుతన్.

సింహకేతు చంద్రిచూ—(పుష్పములను ముత్యములను అభిషేకింతురు)

సింహ — ఆహా! నేనెంతధన్యుఁడను! ఈమహానందవశమున దేహమును మఱచుచున్నాఁడను. ఓచంద్రకాంతా యుభయరాజ్యములకు బట్టాభిషిక్తుఁడవైన నీకింక యేమి కావలయును?

చంద్రకా — మీయుదర కృపారసంబునను దనుపఁబడిన నాకెందును గొఱంత లేదు. అయిన నిట్లగుఁగాత!

భరతవాక్యము

శా. నానాసస్యవితానసంపదల నానందింత్రు గాతఀ జనుల్
భూనాథాగ్రణు లెల్లధర్మమున నీభూమిఀ సదా యేలుతఀ
వానల్పంటల కెల్లవర్షమగుతో ప్రవన్ జూవుగాతఀ మహా
నూనం బైవకవిత్వకల్పనఁ బ్రవీణుల్ గావుతఀ సత్కవుల్.

(అందఱును నిష్క్రమింతురు.)

గద్యము. ఇది శ్రీకాశ్యపగోత్రోద్భవ చక్రవధానివంశసుధాబ్ధి
సుధాకర నరసింహాభిధానతనూభవ నరసమాంబాగర్భ
శుక్తిముక్తాఫల శ్రీకొఱకంచి వేంకటసుబ్బరాయ
గురుకరుణాలబ్ధసాహిత్యవిబుధవిధేయ మాణిక్య
శర్మప్రణీతంబైనచంద్రకాంతనాటకంబునం
దష్టమాంకము సర్వము.

సంపూర్ణము.

జగ్గయ్యపేట వాస్తవ్యులును, సంగీతవిద్యావిశారదులును,
సంగీత గోపీచందు నాటక గ్రంథకర్తలునగు
మ॥ రా॥ శ్రీ పాపట్ల లక్ష్మీకాంతయ్య గారిచే రచింపఁబడి
శ్రీచింతామణినాటక సమాజకులచే నాడబడినవి.

1. [చంద్రచూడుడు పాట]

ఆశాంతరంగసహిత పారావారము । అఖిలఖేదవు
జ్ఞానుభవమున కాధారము । ఆశయెనుష్కపత్రము
నశమిం మానసమీరనము । అనుభవవేద్యుల కెరుకయౌ
అహా హా సంసారము॥
తనుసుఖదుఃఖములనెల్ల ననుభవింప । మూలకారణమై
సాధనమై । మెలగుమనుమిల్లా । గనుక నొకవిధమున చింతి ।
గలుగు నొకవిధమున సంతసి॥ మాశ॥

[2. మాయచంద్రకాంతుడు పాట]

ఓ బుద్ధివినుమునాబుద్ధి । ననుబెట్టకుజగతిరద్ది । అన్నిటికినీహితముద్ది॥ఓ।
శారత లేవియుగలుగకుండ । సద్గుణము లెల్లవిడువకుండ
త్వరితగతిజరింపకుండ । దయునగనూ । మది॥
ప్రియముగను । అనవరతము । వేరు దలుపగను
నిను నరయుగ నొకచోటను నిలుచు స్వభావము లేదు।
వనచరముగతిని తిరుగుచు ।
అస్మృతమానగ రాదు । కనుగొన నను కరుణనీదు।
మనమునవే రెదలపవలదు ధైర్యము వదలక నిలుపుము॥ఓబుద్ధీ॥

3. [రత్నమాలపాట]

ఆహా కడుసుందరరూపుడు। అత్యంతసంతోషమయ్యెపటముగన॥ ఆహా।
మోహనాకారుడు ముద్దులొల్కు మోమువాడు।

సాహసౌదార్యధైర్య శౌర్యగాంభీర్యాడితడు॥ ఆహా॥
వీనిమొగముశశిబింబముబోలు । వీనికనులు సరసిజములనేలు।
వీనిసొగసుమన్మథుడనజాలు । వీనిగలయునన్నిటగడుమేలు ॥ఆ॥

4. [సింహకేతుడుపాట.]

ఆహాయీమందిరంబుబాల । అందమై విలసిల్లెగా।
మహాసంతోషమౌగదా । నామానసంబుపొంగగ॥
అఖిలరత్నఖచిత కాంచనమయంబు । అత్యంతరమణీయశృం
గారప్రతిభాయుతంబు । శతముఖమందిరతిరస్కృతంబు।
ఆనందదాయకంబువేదిక । నరయగానిజంబుగా।
నానావిధపరిమళమిళితమందపవనాగతద్వారసంయుతంబు।
నళినచంపక జాజిమల్లికా । కురువిందాద్యనేకపుష్పయుతంబు।
చీనీ చీనాంబరాచ్ఛాదనాకరంబు । సుఖదంబుసుం
దరంబునయ్యె చూడచూడచూడగ ॥

5. [మాయచంద్రికాంతుడు—రత్నమాలపాట.]

మా॥చం—అతివవినుమా । ఐహికములనే నభిలషింపజుమా
రత్న—చతురమతినా । సపర్యలనుగొనసందియమేలనో।
యింగతివిముఖుడవై । జీయింపనా కారణమేలనో॥
మా॥చం॥—ఆముష్మికంబునిశ్చలంబు । అందుకామ్యకర్మంబు పరమ
దూష్యంబు।
ఐహికంబు సకలదుఃఖకరుల । కాలవాలంబు ఆకారణమున
నంటగనీయనునైహికములనెపుడు॥

6. [రత్నమాల.]

రత్న—ఇటులశేయగన్యాయమానన్న ॥ నిటుల॥
నీరజనయనా । నీకదితగునా॥ యిటుల॥

యెటులమొదటన్ బెండిలియాడితివి । యెటుల॥
యిపుడు నాతో వేదాంతమా । కటాక్షమునను
కలయగ రారా । కపటము సేయకురా । సుందరా॥ యిటుల॥

7. [రత్నమాల పాట]

అయొమారా । అయొమారా । నీసాహసమేలర అబలలపై నిది మేరా॥
పలుమారు నీకు వందనములురా । పోరాటమేల పోపోరా।
అబలాలలా మనసు కొరగ । సుకుమార । సుకుమార । సుకుమార ।
మార॥ నీసా॥

8. [రత్నమాలపాట]

కంటిరె నా ప్రాణకాంతుని మీరెటుగంటిరె నా మనోహరు నెచటైనన్।
కంటగించిన తన్ను సంటకరిపు డొంటిజేసి జనెనో ప్రియులార!
మీరలు॥ యోవగదకుద్యములారా యోకీవకళికలారా।
యోభవనరాజములారా చెల్పుడు మీరలు॥ కం॥
యెగు భుజములవాడు యెన్నోహరోయల్ గలవాడు।
నూగుమీసములవాడు మొగము చందురుడతడు।
నగుమోముగలవాడు ॥ నామనోహరుడతడు।
నన్నీడనాడినాడు । న్యాయమెన్న కనేడు॥

9. [చంద్రకాంతుని రత్నమాలపాట.]

చం—— లేడిగూడి యాడువాడగాను । గజముగూడియా
డుటకు మనసాను । దానితోడి తెచ్చి నాకునియ్యదగును।
రత్న——నీయాడుజాడగ । నదియొంతో లేదుగ । ఆహాయేమి
నేడ—నీవేడ—ఆటలాడుకొనుటలేల—కోడిగంబు సేతు రే
వ్వారైన గాంచగన్॥
చం——తెచ్చియియ్యవా?

రత్న — మచ్చటవునగా!

చం — ఊ - ఊ - ఊ

రత్న — రా - రా - రా

చం — రానుపో - రానుపో - రానుపో - ప్రియా

రత్న — యేమగేడ ! నీవేడ ! యెరుగవటరా?

చం — తెచ్చియివ్వవా?

రత్న — పిచ్చిబట్టెనా?

చం — ఊ ఊ ఊ

రత్న — గారారా॥ లేడికూడి॥

10 [చంద్రకాంతుడు రత్నమాలతో పాట.]

తెలియవె నాశక్తిన్ । అనుదినము ॥ యౌవనమునన్ । దిరుగగనవె॥ తెలియ॥

అలుగునా మదినిగలుగునా । మెలగనా । అఖిల దుష్ట మృగముల చెంతను॥ తెలియ॥

సింహశరభశార్దూలసాళ్వభల్లూక వ్యాఘ్రచయ దుష్ట మృగములను సంహరింపనా । యవ్వాటిని సరకుజేతునా । నిముసముననె॥ తె॥

11. [రాజకుమారుడు చంద్రకాంతుని పాట.]

రాకు — పదపదత్వరితగతినినడువుము యీ । ప్రక్కనుగను మొకటన్ అదుగొనచ్చటను వటభూజముగలదందుభూతగణముల్ పిశాచములఖలనిశాచరులున్ । యుండెదరు॥ పదపద॥

చం — ఓసదయులార నన్నేటికీస్మశానవాటికిన్ సరుగునగొనివచ్చితిరి నేనదిగనుగొనగన్ । నాహృదయము కదుతడబడుచున్నదిటనుండతగదు బాలుండను కృపగను । కొండొకచోటికి యరుగుదమికరండు॥

రాకు — నరేకానిముందెన్నడు నీవదిచక్కగజూచియెరుంగవుబిరబిర॥వ

12. [చంద్రకాంతునిపాట]

అన్నలారా । మనసీయుడమీరనుగ్రహముగనుడీ । నమః॥
నన్నుజంపినమీకేమిఫలము । నాదుసకలజనబాంధవ్యులార॥ అన్న॥
నన్నుబాసినంతమునమాయను । యెంతయార్తినిజెందునో॥ అ॥
ఏను మీయెడలతప్పేమిజేసితి యెరుకచెప్పుడో । యన్నలార।
నాయన్నలార । ఓధన్యులార । ప్రాణముల్గొనగ । పాపముగా
దా । దయగవగాదా । బాలుడగాదా । కపయుపవాదా ।
గలుగుగాదా॥ ఓఅన్నలార॥

13. [చంద్రకాంతునిపాట]

చం —యీశరము చేతఖలుని నాశనము చేశితూ । పోశనముగావింతు
నాశరముదనువస॥

రాజ—దోసిలొగ్గి ప్రోవుచున్న బాసిజనము బాలకా
చం—పారిపోకుడింక నాపరాక్రమంబుగాంచుడీ
రాజ—పానుబోతుగుణములిప్పుడె బయలుపడును చూడరా
చం—వదరకువదరకుమింక భూపాలకాన్వయకళంక
రాజ—యికబెదరిపోకురాకుంకా । ఛీకుంకా చీకుంకా॥ నా॥

14. [చంద్రకాంతునిపాట.]

అకటా నాజననీ । దర్శనమగుటకెంతో । కష్టమయ్యెడు॥ అకటా॥
సకలనృపులము చెంతనరసితిని। చాయయెగన్పడదాయెనెట్టులో॥ అ।
యేదుష్టమృగములవలబడెనో । యేకష్టములు తనకుఘటిల్లెనో।
యేదురాత్ములామెను గనుగొనిరో
యేమిసేతు నాకెద్దియుదోచదు॥ అకటా॥
శాంతతధర్మమార్గానుసరణధిత్రిసమేతా సకలసద్గుణోపేత
నిరంతరమామకాభీష్టప్రదాత । మాత । యెంతవెదకిన
గన్పింపవుతల్లి । యేమిసేతునాకల్పవల్లి॥ అ॥

15. [చంద్రకాంత రత్నమాల పాట.]

చం—కోపమేలజెందెదేప్రియా । నీకుమారునిపైని॥ కోపమేల॥
దాపుజేరనీకనన్నునిట్టుల_రావుబెట్టదగునె_బాలునిపైని॥కో॥
రత్న—నాకుమారుడవే-కుచేష్టలునీ-కుచెల్లవు-నిన్నునమ్మ-ననుదాకకు
యిటురాకురాకు రాకుమారసైపను॥
చం-సందియమువలదింకనీదగు డెందమునకుమియించుమాప్రియ-వంద
సంబుజేతునింక నీవేది_వచింప-నటువలెజరింతు నిజముగ॥ కో॥

16. [చంద్రకాంత రత్నమాలపాట.]

చం-నా నేరమ్ముల్ మన్నించిదయగనుమాప్రియా।కోపామొందక।నా నేర।
కరుణగనవె-మనవి-వినవె । కోపామొందక। నా నేర।
రత్న—దగ్గరరాకుమా-తప్పుబల్కబోకుమా । ఎగ్గుసిగ్గులేనివారితోడ
బల్కబోకుమా॥ నా॥
చం—యీదీనునింకశ్రమలుబెట్టకే మనోహరి॥
రత్న—నిన్నెవరుశ్రమలుబడుమటంచు నీకు జెప్పిరి॥
చం—దయజూడుము మదవతి॥
రత్న—దూరంబుననుండుమ నృపతీ॥
చం—ఓబాలా యేలీలా । నేతాళజాలానెలలనా॥
రత్న—భూపాలాయీలీలా మాటలాడమేలా॥
చం—యిట్టికినుకబూననేమిసేతు నబలా
రత్న—వట్టిమాటలేలక్రోవబట్టిపొమ్మునబల॥ నేర॥

చంద్రకాంత నాటకమునందలి పాటలు.

ఇవి

యస్. గున్నేశ్వరరావు బ్రదర్సువారి

శ్రీ చింతామణీనాటకసమాజమునందలి యాక్టరగు

అల్లక చంద్రశేఖరకవిచే,

రచియింపఁబడినవి

[నాటకప్రారంభమున పాడు ప్రార్థనపాట]

కమాచిరాగం, ఏకతాళం.

ప॥ శ్రీకర-శుభకర-శశిధర-శేఖర-శంకర- త్రిపుర-హరా

అ॥ సకలచరా । చరప్రకరా । సౌఖ్యకరా । దురితహరా ।

అంగజభంగ।మునిజనసంఘ।ఘనభవభంగ।వృషభతురంగ॥ శ్రీకర॥

హే. మ. హే. శా.

ఫణిభూషా । హితభాషా । మునివేషా । శ్రితపోషా ।

అనయము మామనమున నిన్నెనమ్మితిమో దేవా

మాన్యస్వభావ । మమ్ములభావ । మలరగబ్రోవ । సమయుమిదేవ॥

పావనచరణా । అసురసంహరణా । పార్వతిరమణా । త్రిజగద్భరణా ।

ప్రణుతోస్మి ప్రణుతోస్మి ప్రణుతోస్మి॥ శ్రీకర॥

2. [చంద్రచూడుని పాట]

హిం॥కన్నడ, త్రిశ్రజాతి.

ప॥ సదివా మకరాద్యమునగా । జతులెల్లను నిజధర్మనియతులై

మన్నవారలే॥ సదివా॥

అ॥ ఒకరికొకరికిని ద్వేషముల్లేకను । ఐకమత్యముతో నుండిరే
సకలపౌరులు సవ్యముగా మన । సుంకములను నిరాటంకముగా
టంకసాలకుఁ బంపుచుండిరే॥ సచ్చి॥

3. [దూర్వాసుడు ప్రవేశమున పాడెడిపాట]

మోహనరాగం, త్రిశ్రజాతి.

ప॥ జయమీనాంక । హరశశాంక । ధ్వజటాంక ।

అ॥ జయజయజయమృత్యుంజయ॥ జయ॥
జటాభుజంగ । ధరశుభాంగ । జయగంగా । ధవళాంగా॥
జయఅంగజభంగా । జయఅర్ధాంగా ।
జయదయాంతరంగా । సర్వదనుజగర్వవిభంగా॥ జయ॥

4. [చంద్రచూడుడు కైలాసపర్వతమున తపము చేయుచు పాడెడిపాట]

మాయామాళవగౌళరాగం, ఏకతాళం

ప॥ హేదయామయాప్రమేయ । దేవదేవదైవరాయ ।
శ్రీజనశివా । సుజనరక్షా॥ హే॥

అ॥ అకలంకాత్మప్రభావ । సకలజీవసంభావ ।
అఖిలలోక । సృష్టికారణ॥ హే॥
సురనరకిన్నరఖేచర । వరకరుణాకరసన్న ।
నమ్మియుంటి । నన్ను బ్రోవరా॥ హే॥

5. [కపటచంద్రకాంతుడు ప్రవేశమున పాడెడిపాట.]

బాగాళతోడిరాగం, రూపకతాళం

ప॥ వారిధి నేసటుల-మదీయజనకుని-యాజ్ఞనిర్వహింతు॥ వా॥
యేవిధమున-హృదయమున-ధైర్యమవలంబింతు॥ వారిధీ॥

అ॥ భువి నెట్టి వారైన। పూబోండ్ల చెంతను। బుద్ధి చలింపక। నుండ దుర్ఘటము గు
ఓహో నేరీవ - మోహనిశీక్షణ - కృక్ బాణ రాసికి - పాల్పడకుండగ।
ఆహా మునిపతి ఆదరించవే నన్ను .. .. ।హావిధీ॥

6. [కపటచంద్రికాంతుడు మనస్సంబోధనపాట]

దేవగాంధారిరాగం, ఏకతాళం.

ప॥ ఓమనసా। నామనవిని వినుమా। యీనాయమహానిగమమా
సేమరాస్యద గాచుకొనుమా॥ ఓమనసా॥
అ॥ యిమ్మహీని మహామహానులుగని తామునపత్రిబున్నైని
జలధి దుర్వ వలెను చెలగి। జగతినిగనబడకు నాప్రియా। మనసా॥
స॥ సమస్త కార్యవిద్యాహాతభరణా।
హృత్పద్మవిహార చకోర సమా। ధైర్య మా
ఈ మోసకే. బూరక. కార్యము. నెరవేర్పు। నా మోసకే.
కృతజ్ఞతజూపుమా॥ ఓమనసా॥

7. [రత్నమాల 24 పేజీ మొదటపాడెడిపాట.]

హిందుస్తానీతోడి, రూపకతాళం.

ప॥ సఫలీకృతమయ్యెనైన। కృపనునామది సంకల్పము
అ॥ అపరిమితప్రమోద-భరిత-నైతి-సిపుడు-గదా-ఫనస్యక॥ సఫలి॥
తపము సల్పితినిగదా సతి। తము యీజితమదనునికొరకు
విఫలము గాకుండ నేజేయు। వ్రతము లెగాపాడె నేను॥ సఫలి॥

8 [కపటచంద్రికాంతుడు 26 పేజీ 3వ పంక్తి సందర్భమున పాడుపాట]

దేవగాంధారిరాగం, ఏకతాళం.

ప॥ ప్రజ్ఞానకాంతి। సుజ్ఞానస్వాంత। అజ్ఞాన అ అ అ అ అ
పరిపరిధమఖిలషింప నేల। నో బాల। కులశీల

వ్యాకృతపరిశోధాజన । వర్ణవణ మొందగనేల॥ పరిజ్ఞా

అ॥ బ్రహ్మాండమండలమందు పర । బ్రహ్మసృష్టియందు॥

బ్రహ్మజ్ఞానమందు । బ్రహ్మానందమొందు॥ పరిజ్ఞా॥

9 [27 వ పేజీ 6 వ పంక్తి సందర్భమున రత్నమాల కపటచంద్రి కాంతుల డైలాగ్ పాట]

మోహనరాగం, ఏకతాళం.

క॥చం—అహాహానారీ। అంఘుసీయనుఖముగోరి। విరాళిజెందతగునా।అ।

రత్న—మోహనాంగనా। మోహాబ్ధినా।ముంచియిట్టిపల్కు వచింపనా

న్యాయమనన్నిట్లు। జేయగమీాకిది। శ్రేయమునుమనికిది।భావ్యమానా

క. చం—అహాహానారీ! అంఘుసీయసుఖముంగోరి!విరాళిసె దతగునా॥

మగువయెఱుగవా । మాయజగమని । యిది

మాయజగమని । యిది

మిగులపాపకూపముసుమ్మా॥ అహాహానారీ॥

10 [28 వ పేజీ 3 వపంక్తినందర్భమున కపటచంద్రికాంతు ను రత్నమాల డైలాగ్ పాట.]

కమాచి రాగం ఏకతాళం.

కపటచంద్రి—కలికరోను నేకలిసెదనని నీకలలో నైనమతెలవుతలచకటు

పోపోపో చాల్ పోపోపో చాల్ పోపోపో

రత్నమాల — చెలియనువిలపింపన్యాయమా! నీచెలియను

కపటచంద్రి—కలియకగోరట భావ్యమా । నకలియక

రత్నమాల—కలియిక భావ్యమె

కపటచంద్రి—విలపింపన్యాయమె ।

కలికరోవినుకా కలియుటనున్న ॥ ఓకలిక ॥

[బాలకునితో సరణ్యమున రత్నమాల ప్రవేశమున పాడెడిపాట]

ఫీల్వారాగం ఏకతాళం.

॥ సర్వభూతదయా పీతనుజనమాతా॥ హేసర్వ॥

అ॥ పార్వతీ । భగవతీ । శుభమతీ । హానినెగతీ ॥

అంబికా కాత్యాయని । ఆబదారాయణీ ।

కాళీభక్తాళీహృత్కంజకేళిపతీ॥ హేసర్వ॥

చ॥ { ప్రే అపవర్గమార్గప్రదాయనీ
సకలాఘురహితహిమవంతదుహితా

యిమ్మహినీమహిమలెగనసద్భుతమోక్షప్రవికొమ్మా

మన్నులనన। యమ్మునునీ। సమ్మోదమునబ్రోవుమమ్మా॥ హేసర్వ॥

12 [చెరసాలలో చంద్రచూడుడు ప్రవేశమున పాడెడిపాట]

హిం। బెహాగ్ రాగం ఖండగతి.

హేస్వభూ । అప్రమేయకా । జగద్వ్యాపకా । దీనరక్షకా ॥

నీస్వరూపమేయీక్షితి । నీకనులేసూర్యచంద్రులు ।

నీస్వభావమె సర్వలోకములు॥ ... ... హేస్వభూ॥

యుర్వియంతటనిండియుండి । సర్వజీవకోటులచే

నిర్వికారనాటకములు నాడించెడి సూత్రధారి॥ హేస్వ॥

[46 పేజీ 4వ పంక్తిసందర్భమున చిన్నచంద్రకాంతుడు పాడెడిపాట]

కమాచిరాగం ఏకతాళం.

ఘోరవిపినక్రూరమృగసంహారముకొరకు

మృగసంహారముకొరకు

॥ శారికశుకపికకోకిలస్వరములకొరకు

శుకస్వరములకొరకు ఘోర॥

క్రూరచోరసంఘంబుల గూల్చుటకొరకు

క్రూరుల గూల్చుటకొరకు ॥

పరిణతముగ బరిఢవిల్లు ఫలములకొరకు

ప్రియా ఫలములకొరకు ॥ఘోర॥

14 [49 పేజీ 8 పంక్తిసందర్భమున రత్నమాల చంద్రకాంతుల

డైలాగ్ పాట.]

బెహాగ్ రాగం ఏకతాళం.

రత్న — లేడిపోసనిచ్చెద నీవాడుటకు ॥ లేడి॥

చం — లేడితోడనా! నేనాడుకొనను పోప్రియా

తోడితే। గజముపిటకు। ఆడుకొనెద దానిగూడి॥ లేడితోడ॥

రత్న — బుసకొడవగునీవేళ । కనుపడునగుగజము యేడ ।

వినుప్రియ్రాగిపరీశవు । నుడిపల్కగబోడియూనె॥

చం — ఊ ఊ ఊ

రత్న — రా రా రా

చం — రానుపో । రానుపో । రానుపోప్రియా ॥ లేడి॥

15 [50 పేజీ 7 వ పంక్తిసందర్భమున చంద్రకాంతుని పాట.]

చక్రవాకం రాగం ఏకతాళం.

ప॥ సునిశితశరయుత ధనువిటు తెమ్మా

వనమున కరిగెదనమ్మా ।

అ॥ వనమునకరిగినే క్రూరమృగంబుల ।

గనుగొనిదునిమెదనమ్మా॥ సుని॥

ఘనమృగబాధకు నోర్వనిమునులకు

మనములరించెదనమ్మా ।

మనముప్పొంగగ ఘనగజమునుగొని

క్షణమునవచ్చెదనమ్మా॥ సుని॥

16 [51 పేజీ 1 వ పంక్తిసందర్భమున చంద్రికాంత రత్నమాలపాట]

బేహాగ్ రాగం త్రిశ్రజాతి

చంద్రి — ప్రియా అప్రియమున ననుగన న్యాయమా॥ ఆ
ప్రియమున ననుగన న్యాయమా॥ ప్రి॥
రత్న — భయాహీనుండవై । నాయాజ్ఞ పొందక
ప్రవర్తించుచుంటివి పోపొమ్మిక
చంద్రి — దయాహీనవై నను । బాసిచనంగను
నీకు మహ్యాగయమై యుండభావ్యమా॥ ప్రియా॥

17 [56_10వ పంక్తిసందర్భమున రాజకుమారుడు పాడెడిపాట.]

బేహాగ్ రాగం ఏకతాళం.

ప॥ వారెవహ్వా సోయానారీ । వర్ణనీయమాయాకారీ ।
వర్ణనీయమాయాకారీ॥ వా॥
అ. పవర్ణ చంద్రుని గేరువదనము ను
సువర్ణకల్వలమీరునయనములు
సువర్ణద్యుతిగేరుమేన్వన్నె॥ వారె॥

18 [రాజకుమార మంత్రికుమారులు చంద్రికాంతునితో అరణ్యప్రవే
శమున పాడెడి డైలాగుపాట.]

మం॥కు॥ — నడునడువుము కడువడిగను యీ వనచోద్యములను
గనగన్॥ నడు॥
బుడిబుడినడకలు నడకలిడకయిక నడునడువుము
కడువడిగను యీవనచోద్యములను గనగన్॥
రా॥కు॥ — యటవట వృక్షము చుట్టుగగట్టున యధిష్ఠించిన నిశాచరుల
ను యాభూతములను యీ ప్రేతస్థలముగనుమా॥ నడు॥

చంద్ర—సుహృజ్జనులార నాప్రియమిత్రులార
బహుభయంకరమగు యీపేరితభూమికినన్నేల గొనివచ్చితిరి
నాహృదయము గడగడవడకదొడగె యిక నాయెడ కృపతో
నొండొకస్థలమున కరుగుదమి రండూ॥

19 [చందికాంతునిపాట]

హిం॥ ముఖారిరాగం ఏకతాళం.

ప॥ శస్త్రహృదయులార । సదయుడ ననుగనుడీ
అ॥ హస్తమందునమీరు । శస్త్రముల్ బూని నా
మస్తకము ఖండింపదగునా
భూస్థలినీకరణి ఘోరకార్యము ధైర్యమునన్ జేయు
మర్త్యుడుగలడే । నాప్రియ॥ శస్త్ర॥
హితులారరా । సుతులారనన్ । హతమార్పన్ హితమానా।
క్షత్రియసుతులకు॥

20 [చందకాంతునిపాట.]

హిందూస్తాని తోడిరాగం ఏకతాళం.

ప॥ కటకటా నాయెడమీరి । కఠినత్వంబు
బూనకతగునా । కఠినాత్వంబు బూనగతగునా
అ॥ కటికివారికైనను । కరుణొకయించుక గలదనియందురు
కటాక్షింపుడీనన్ । ఖండన జేయక॥ కటకటా॥

21 [చంద్రకాంతునిపాట.]

ముఖారిరాగం త్రిశ్రజాతి.

ప॥ ఓ అన్నలార । నావిన్నపము।ఆకర్ణించిదయనుగనుడీ॥ ఓఅన్న
అ॥ హా అమ్మనాకయిమొంతో । మదినిచింతబొంది జరించును

యీయరణ్యమున నన్ను । కృపతో వీడుడీ
నాతల్లి చెంతకు జనెదనో॥ అన్న॥

22. [చంద్రకాంతుని పాట.]

హిం॥ బేహాగ్ రాగం, ఏకతాళం.

ప॥ హేప్రభూ స్వయంభూ । ఈప్రపంచ ప్రకటప్రతిభ
అప్రమేయా । దయామయా శంభూ
అ॥ స్వప్రకాశయీశా సర్వేశా పార్వతీశా॥ హేప్రభూ॥
అప్రమత్తచిత్తులును । అఘకార్యప్రధానులును
యీ ప్రేతప్రదేశమున । ఇపుడునన్ను చంపబూని
బ్రోవరా-గావరా-భూవరా-దేవరా॥ హేప్రభూ॥

23. [చంద్రకాంతుని పాట, దేవగాంధారి రాగం, ఏకతాళం.]

ప॥ భవానీ । భక్తపోషిణి । ముక్తిదాయనీ । శక్తిరూపిణి॥ భవానీ॥
అ॥ శర్వాణి । కళ్యాణి । రుద్రాణి॥ భవానీ॥
తల్లీ-కృపావల్లీ-చల్లని-దయచల్లి-తరిమమ్ము బ్రోవుము॥ భవానీ॥
శుభగాత్రి-శుభచరిత్రి-సుముని స్తోత్రి॥ భవానీ॥
శరణు-శరణు-కరుణాభరణి-శాంభవి-మమ్మిపుడు బ్రోవుము॥ భ॥

[చంద్రకాంతుడు రత్నమాల డైలాగ్ పాట.]

బహాగ్ రాగం, ఏకతాళం.

చంద్ర—జాలిని తరుణి శిరోమణి । ధారుణీ స్వైరవిహారిణి నీ
శిరము యీ-శరముచే-నరికెదన్-యిదే॥ జాలి॥
రత్న—దురితపడకయుంచుకొనీ । హృదయమునను శాంతమూను
కరుణతో-యీ పత్రికన్-మన చరితముల్-గలవు గాంచుమా
చంద్ర—కులటయిట్టి । పలుకుబట్టి । చెలిమిబట్టు । దుసనితలచి
ఇట్టి-పట్టి-ప్రాతలుట్టించిన-నమ్ము దునెదుష్ట॥ జాలి॥

[అందరు కలసి పాడు హారతిపాట.]

బెంగాల్‌తోడి, ఏకతాళం.

ప॥ హారతిగొను । మాతా । నాగుణోపేత॥ జయహారతి॥

అ॥ అఖిలజగజ్జనని । రతిహితమతి । పార్వతి పశుపతి । సతిగిరివర సుతేసి । శివే జయజయ॥ హారతి

అఘుధ్వంసినిని । న్నవనవితముని మ్మరిసమ్మిన యీచింతామణి శ్రీ । సామాజికులను । కరుణముగ బ్రోచివు । దేవి। జయ॥ హారతి